ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-9-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 238 పేజీలు: 16 వెల: 8.00

ఆవుల మెదడులో న్యూరో ఇంప్లాంట్ల అమరిక

5లో

దక్షిణ అమెరికా పర్యటనకు రాహుల్ గాంధీ




# తెలుగుజాతిని నం.1 చేస్తా


## డబుల్ ఇంజిన్ సర్కార్‌వల్లే 15 నెలల్లో ఇంత ప్రగతి

### 4న ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేలు

### వచ్చే జూన్‌కు 6.15లక్షల ఇళ్లు అందుబాటులోకి

### స్త్రీశక్తి పథకం నాకు చాలా సంతృప్తి నిచ్చింది..

### సూపర్‌సిక్స్, మేనిఫెస్టో అమలుపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఊపిరి ఉన్నంత కాలం పేదల కోసమే పని చేస్తానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. పేదల కోసమే అనునిత్యం ఆలోచన చేస్తున్నాను. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేయడం, తెలుగు జాతిని నెంబర్1 రాష్ట్రంగా చేయడానికి తాను పనిచేస్తున్నా అని అన్నారు. అలాగే అందరూ పని చేయాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది కాబట్టే 15నెలల కాలంలో ఇన్ని కార్యక్రమాలను చేయగలిగామన్నారు. ప్రధాని మోడీ, పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందని తమదో టీం అన్నారు. ఈ టీంలో ఏ ఒక్కరు తప్పు చేసినా, విఘాతం కలిగించేలా వ్యవహరించినా రాష్ట్రానికి చాలా నష్టం జరుగుతుందన్నారు. శనివారం అసెంబ్లీలో సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీల అమలుపై చర్చ జరిగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ ప్రసంగించారు. ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అడ్డంకి కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించనున్నట్టు సభలో సీఎం ప్రకటించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కలిసి కట్టుగా పని చేయాలని ప్రజా ప్రతినిధులకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లాయి. అభివృద్ధిసంక్షేమంసుపరిపాలన ద్వారా రాష్ట్ర పునర్ నిర్మాణం చేస్తామని చెప్పాం. నాడు చెప్పాం.. నేడు చేసి చూపుతున్నాం. కలిసి ఉన్నాం కాబట్టే ఇవన్నీ చేయగలుగుతున్నాం. దీన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. అక్టోబర్ 4వ తేదీనఆటో డ్రైవర్ల సేవల్లో పథకాన్ని ప్రారంభిస్తున్నాం. ఈ పథకం కింద సొంత వాహనం కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15వేల చొప్పున అందిస్తాం. ఈ పథకానికి అర్హులుగా 2,90, 234మంది డ్రైవర్లు ఉన్నారు. ఏదైనా కారణాలతో లబ్దిదారుల జాబితాలో అర్హులైన వారి పేరు లేకపోతే. వారి సమస్యలను పరిష్కరించి వారినీ లబ్దిదారుల జాబితాలో చేరుస్తాం. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో స్కీంను వర్తింప చేస్తాం. ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి యేటా రూ.435 కోట్ల ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వం రూ.12 వేలు మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందించేందుకు నిర్ణయించింది అని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రతినెలా ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు ఎంతో ఆలోచించి పేదల సేవలో అని పేరు పెట్టాం. ప్రతి నెలా ఫించన్లు అందించే కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా సంతృప్తినిస్తోంది. ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ఫించన్లు ఇస్తున్నాం. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో ఇవ్వనన్ని ఫించన్లను మన రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫించన్లను ఇవ్వకుండా వృద్ధులను ఇబ్బంది పెట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో ఫించన్ల పంపిణీ

>>2



2లో

## అసెంబ్లీ నిరవధిక వాయిదా



# ర్యాలీలో ఘోరం

### నటుడు విజయ్ కరూర్ రోడ్‌షోలో తొక్కిసలాట

### 10మంది చిన్నారులు సహా 38 మంది మృతి

### మరణించిన వారిలో 17 మంది మహిళలు

### హీరో విజయ్‌పై కేసు నమోదుచేసినపోలీసులు

### మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ప్రకటించిన సిఎం స్టాలిన్

### గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున సాయం

**కరూర్, సెప్టెంబరు 27:** తమిళనాడులో ప్రముఖ నటుడు, టివికె వ్యవస్థాపకుడు విజయ్ హోరెత్తిస్తున్న తన పర్యటనల్లో అపశృతి చోటుచేసుకుంది. శనివారం కరూర్ రోడ్‌షోలో కనీసం 38 మంది చనిపోగా వారిలో 10మంది చిన్నారులు కూడా ఉన్నారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. సుమారు 30వేలమందికిపైగా వచ్చిన ఈ రోడ్‌షోకు విజయ్ ఆరుగంటలు ఆలశ్యంగా అక్కడికి చేరుకోవడంతో అభిమానులు, పార్టీకేడర్‌లో ఒక్కసారిగా హుషారుపెరిగింది. దీనికితోడు విజయ్ ప్రసంగానికి చప్పట్లు కొడుతూ కేరింతలు కొడుతున్న అభిమానులను కట్టడిచేయడం పోలీసులకు కూడా సాధ్యంకాలేదు. ఒక్కసారిగా జరిగిన తొక్కిసలాటలో ఊపిరాడక స్పృహతప్పి చనిపోయిన వారు 34 మందికిపైగా ఉన్నారు. మరో 46మందికిపైగా తీవ్రగాయాల పాలయితే వారిని కరూర్‌లోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో

>>2

## న్యాయ విద్య, పరిశోధనకు

# అంతర్జాతీయ విశ్వవిద్యాలయం



### కౌన్సిల్‌లో మంత్రి లోకేష్

### ప్రైవేటు వర్సిటీల ఏర్పాటు, సవరణ బిల్లును మండలిలో ప్రవేశపెట్టిన మంత్రి

### ఆయా బిల్లులకు కౌన్సిల్ ఆమోదం

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనమండలిలో న్యాయ విద్య, పరిశోధనకు భారత అంతర్జాతీయ విశ్వవిద్యాలయం బిల్లు(ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్ ద బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎట్ ద ఆంధ్రప్రదేశ్ బిల్2025), ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లుతో పాటు ఏపీ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు2025ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టారు. ఆయా బిల్లులకు మండలి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1986లో నేషనల్ లా స్కూల్‌ను బెంగళూరులో ఏర్పాటుచేయడం జరిగింది. ఇదొక మోడల్ లా యూనివర్సిటీ. దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇలాంటి సంస్థలను అన్ని రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలని 1993లో జరిగిన ప్రధాన న్యాయమూర్తుల కాన్ఫరెన్స్‌లో తీర్మానించారు. ఇందుకు బీసీఐ ఒక ట్రస్ట్‌ను ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగా ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌ను గోవాలో ఏర్పాటుచేశారు. ఈ బోర్డులో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు ఉన్నారు. రాష్ట్రానికి ఏదైనా చేయాలనే సంకల్పంతో గవర్నర్ గారు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే ఈ యూనివర్సిటీని సాధించుకోవడం జరిగింది. అమరావతిలో అంతర్జాతీయ స్థాయి న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. యూనివర్సిటీతో పాటు ఆర్బిట్రేషన్ సెంటర్, మీడియేషన్ అండ్ కన్సల్టేషన్ సెంటర్ ఫర్ కంటిన్యూయింగ్ లీగల్ ఎడ్యుకేషన్, జ్యుడీషియల్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. ఇందుకోసం ప్రత్యేకంగా కూటమి ప్రభుత్వం అమరావతిలో 55 ఎకరాలను కేటాయించింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను

>>2

## స్వదేశీ 4జితో కనెక్టివిటీ విప్లవం

### బిఎస్‌ఎన్‌ఎల్ నెట్‌వర్క్ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** స్వదేశీ 4జీ నెట్వర్క్‌తో దేశంలో కనెక్టివిటీ విప్లవం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశీయంగా తయారు చేసుకున్న సాంకేతికతతో దేశంలోని మారుమూల ప్రాంతాలన్నీ అనుసంధానం కావటం ప్రగతికి సూచిక అని సీఎం స్పష్టం చేశారు. శనివారం విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో బీఎస్‌ఎన్‌ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం ప్రపంచ అంతా నాలెడ్జ్ ఎకానమీ దశలో ఉందని.. దీనిని మనదేశ యువత అందిపుచ్చుకోవాలని అప్పుడే సంపద సృష్టి జరుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీలో మొబైల్ ఫోన్ ద్వారా 735 పౌరసేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. 4జీ లాంటి సేవల ద్వారానే ఇది సాధ్యమైందని సీఎం వివరించారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తయారైన సెల్‌ఫోన్లు ప్రపంచ

>>2


## సౌందరరెడ్డి అరెస్ట్‌పై

# దర్యాప్తు చేయండి

### సిబిఐకి హైకోర్టు ఆదేశం, విచారణ అక్టోబరు 13కు వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** వాలంటీర్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన కుంచాల సౌందరరెడ్డి(సవేంద్రరెడ్డి) అరెస్ట్ విషయంలో పోలీసులు చట్టవిరుద్ధ చర్యలు కప్పిపుచ్చుకునేందుకు ఆయన్ని గంజాయి కేసులోకి లాగినట్లు హైకోర్టు ప్రాథమికంగా అభిప్రాయపడింది. వారెంట్ లేకుండా అరెస్ట్ చేశారని, సుప్రీం కోర్టు వివిధ తీర్పుల్లో ఇచ్చిన మార్గదర్శకాలను పాటించలేదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. ఏపీహెచ్‌సీ లా బులిటిన్ ఈ విషయాన్ని వెల్లడించింది. సీబీఐ ఏపీ విభాగాధిపతి(విశాఖ)ని సుమోటోగా వ్యాజ్యంలో ప్రతివాదిగా చేర్చింది. దర్యాప్తు చేసి ప్రాథమిక నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను అక్టోబరు 13కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందనరావు, జస్టిస్ టీసీడీ శేఖర్‌ల ధర్మాసనం ఈ మేరకు కీలక ఉత్తర్వులిచ్చింది. ఈ నెల 22వ తేదీన తన భర్తను పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ సౌందరరెడ్డి భార్య లక్ష్మీప్రసన్న 23న హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్‌ను దాకలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 24న జరిగిన విచారణలో ప్రత్తిపాడు ఎస్‌హెచ్‌వో హైకోర్టుకు హాజరై సౌందరరెడ్డిని గంజాయి రవాణా కేసులో తాము అరెస్ట్ చేశామన్నారు. అరెస్ట్ సమయంలో పోలీసు యూనిఫాం ఎందుకు ధరించలేదని ధర్మాసనం అడిగిన ప్రశ్నకు నిందితుడు అప్రమత్తమై తప్పించుకుపోయే ప్రమాదం ఉందని బదులిచ్చారు. ధర్మాసనం జోక్యం చేసుకుంటూ 'సౌందరరెడ్డిని 22న రాత్రి 7.30 నుంచి 8.45 మధ్య అరెస్ట్ చేశామని మీరు చెబుతున్నారు. అదే రోజు తన భర్తను అపహరించారని సాయంత్రం 7 గంటలకు సౌందరరెడ్డి భార్య తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తరపు న్యాయవాది చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఠాణా సీసీ టీవీ ఫుటేజ్‌ను తమ ముందు ఉంచాలని తాడేపల్లిపోలీసులను ఆదేశించాం. మరోవైపు సెల్‌ఫోన్ లొకేషన్ వివరాలను సమర్పించాలని కోరామని పేర్కొంది. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన ధర్మాసనం..కోర్టు ముందున్న ఆధారాలను పరిశీలిస్తే పోలీసుల చట్ట విరుద్ధ చర్యలను కప్పిపుచ్చుకోడానికి సౌందరరెడ్డిని ఎన్‌డీపీఎస్ (గంజాయి) కేసులోకి లాగారని ప్రాథమికంగా స్పష్టమవుతోంది. అరెస్ట్ సమయంలో పోలీసులు యూనిఫాంలో ఉండాలని డీకే బసు కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రస్తుత కేసు విషయంలో

>>2




| మొత్తం చెల్లించవలసిన ప్రీమియం | వడ్డీలో రాయితీ % | రాయితీలో గరిష్ఠ పరిమితి* |
|---|---|---|
| ₹1,00,000 వరకు | 30% | ₹3000 |
| 1,00,001 నుండి 3,00,000 వరకు | 30% | ₹4000 |
| 3,00,001 కన్నా ఎక్కువ | 30% | ₹5000 |

*షరతులు, నిబంధనలు వర్తిస్తాయి
ప్రీమియం బకాయి పడిన తేదీ నుండి 5 సంవత్సరాలలోగా పాలసీ మళ్లీ రివైవ్ చేయవచ్చును.
దయచేసి, మీకు దగ్గరలో ఉన్న ఎల్ఐసి బ్రాంచి లేదా ఏజెంట్‌ని సంప్రదించండి, మాతో అనుసంధానమై ఉండండి. మీ పాలసీలో మీ మొబైల్ నంబరు, ఈమెయిల్, ఎన్ఈఎఫ్‌టి మరియు పాన్ నంబరు అప్‌డేట్ చెయ్యండి.
డౌన్ లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital
సందర్శించండి:licindia.in
కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827
IRDAI Regn No.: 512
వివరాలకై, మీ ఏజెంటుని/ దగ్గరలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా మీ నగరం పేరుని 56767474కి SMS చెయ్యండి.
మమ్మల్ని ఇక్కడ అనుసరించండి LIC India Forever
మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి
నకిలీ ఫోన్ కాల్స్ మరియు కల్పితమైన/మోసంతో కూడిన ఆఫర్ల గురించి జాగ్రత్తగా ఉండండి. ఐఆర్‌డిఏఐ, ఇన్సూరెన్స్ పాలసీల అమ్మకం, బోనస్ ప్రకటనలు లేదా ప్రీమియంల పెట్టుబడి వంటి కార్యకలాపాలలో ప్రమేయం కల్పించుకోదు. అటువంటి కాల్స్ పొందున్న ప్రజలు పోలీసులకి ఫిర్యాదు చెయ్యాలని అభ్యర్థిస్తున్నాము. రిస్క్ ఫ్యాక్టర్లు, షరతులు మరియు నిబంధనల గురించిన మరిన్ని వివరాలకై, ఒక అమ్మకాన్ని ముగించే ముందు దయచేసి సేల్స్ బ్రోచర్‌ను జాగ్రత్తగా చదవండి.
LIC లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC / MI / 2025-26 / 15 / Tel

# తెలుగుజాతిని నం.1 చేస్తా

>> కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. సచివాలయాల ఉద్యోగులు పోటీ పడి తొలిరోజునే 97 శాతం ఫించన్ల పంపిణీని పూర్తి చేస్తున్నారు. నెలకు రూ.2745 కోట్లను ఫించన్లకు ఖర్చు చేస్తున్నాం. మొత్తంగా 63.50 లక్షల మందికి ఫించన్లను పంపిణీ చేస్తున్నాం. ఫించన్లు అందుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలే ఉన్నారు. ఫించన్లు ఇవ్వడమే కాకుండా.. పంపిణీ ఎలా జరుగుతుందన్న అంశం మీద లబ్దిదారుల నుంచి అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నాం. ఏడాదికి రూ.32,143 కోట్లు పెన్షన్ల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఏపీ తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు, కేరళ రూ.7295 కోట్లు పెన్షన్లు కింద ఖర్చు పెడుతున్నాయి. అంటే పెన్షన్ల కోసం ఏపీ ఖర్చు పెట్టే దాంట్లో పావు వంతు ఖర్చు పెడుతున్నాయి." అని సీఎం వివరించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు మహిళలు 8.86 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. స్త్రీ శక్తి వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగింది. ఉచిత బస్సు స్కీంకు ఏడాదికి రూ.2963 కోట్లను ప్రభుత్వం ఖర్చు పెడుతోంది.. అయినా ఫర్వాలేదు.. ఆనందంగా ఖర్చు పెడతాం. స్త్రీ శక్తి పథకం నాకు చాలా సంతృప్తినిచ్చిన పథకం. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు స్త్రీ శక్తి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 97 శాతం మందికి స్త్రీ శక్తి పథకం గురించి తెలుసు. 85 శాతం మంది స్త్రీ శక్తి పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు.స్త్రీ శక్తి పథకం అమలుతో సోషల్ గేదరింగ్ పెరిగింది. మహిళలకు ఉచిత ప్రయాణాల వల్ల డబ్బు కూడా ఆదా అయింది. ఆడబిడ్డల ఆర్థిక ఎదుగుదలకు స్త్రీ శక్తి పథకం తోడ్పడింది" అని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేశాం. ఈ పథకానికి రూ. 10,090.74 కోట్లను ఖర్చు పెట్టాం.ఎంత మంది పిల్లలు ఉంటే.. అంత మంది పిల్లలకు తల్లికి వందనం అమలు చేశాం. ఇప్పటికీ తల్లికి వందనం పథకం ఎరికైనా అందకుంటే వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 2,79,720 మందికి రూ.363.64 కోట్లు అందచేస్తున్నాం. మొత్తంగా తల్లికి వందనం లబ్దిదారులు 66,57,508 మంది విద్యార్థులు ఉన్నారు. దీపం2.0 పథకం అమలు చేశాం. నా తల్లి వంటింట్లో పడే కష్టాలను చూసి... మరే మహిళా ఆ కష్టాలు పడకూడదని ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం పెట్టాం. ఇప్పుడు దీపం2.0 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.66 కోట్ల ఉచిత సిలిండర్లు మహిళలకు అందచేశాం.. దీని నిమిత్తం రూ.1718 కోట్లను ప్రభుత్వం భరిస్తోంది" అని చంద్రబాబు అన్నారు.

డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను బలోపేతం చేశాం. డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున డబ్బులను పొదుపు చేస్తున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని తిరిగి పూర్తి స్థాయిలో చెల్లించేస్తున్నారు. డ్వాక్రా మహిళల్లో కేవలం 1 శాతం మాత్రమే ఎన్పీఏలుగా ఉన్నారంటే మహిళా శక్తి ఏంటో అర్థం చేసుకోండి. చాలా పరిశ్రమలు, చాలా మంది అప్పులు తీసుకుని ఎన్పీఏలుగా మారుతున్నారు. కానీ డ్వాక్రా సంఘాలు మాత్రం తీసుకున్న అప్పులను నిఖార్సుగా తిరిగి చెల్లిస్తున్నారు. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలి. ప్రతి ఎమ్మెల్యే 1000 మంది మహిళలను గుర్తించి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి" అని సీఎం సూచించారు, ఇప్పటి వరకు 14 సార్లు తిరుమల వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించాను. ఎవ్వరికీ దక్కని అదృష్టం నాకు దక్కింది. పెద్ద ఎత్తున క్లైమోర్ మైన్లు పెట్టి నన్ను హతమార్చాలని చూశారు. వేంకటేశ్వర స్వామి ప్రాణభిక్ష పెట్టాడు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పించే విధానానికి శ్రీకారం చుట్టాం. ఈ తరహా పాలసీ మరే ఇతర రాష్ట్రంలోనూ లేదు. 1.63 కోట్ల మంది పేదలకు రూ. 25 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు అందించేలా పాలసీ రూపొందించాం. మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏడాదికి వేట విరామ సమయంలో రూ.20 వేలు అందిస్తున్నాం. మత్స్యకారులకు ఇబ్బందిగా మారిన జీవో నెంబర్ 217 రద్దు చేశాం. పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తున్నాం. బీసీలకు సబ్సిడీ మీద, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తాం" అని సీఎం స్పష్టం చేశారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇప్పటి వరకు 3 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. వచ్చే ఏడాది జూన్ నాటికి 6.15 లక్షల ఇళ్లను అందుబాటులోకి తెస్తాం. 2029 నాటికి ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఇవే కాకుండా.. మేనిఫెస్టో హామీలను చాలా వరకు అమలు చేశాం. చెత్తపన్నును రద్దు చేశాం.. రైల్వే జోన్ ఏర్పాటయ్యేలా చూశాం.. విశాఖకు పెద్ద ఎత్తున కంపెనీలు తెచ్చాం. అంగన్వాడీలకు గ్రాట్యుటీ పెంచాం" అని ముఖ్యమంత్రి తెలిపారు.

"గత ప్రభుత్వంలో రాష్ట్రంలోని చాలా దేవాలయాల్లో అపవిత్ర కార్యక్రమాలకు పాల్పడ్డారు. రామతీర్థంలో రాముని తలను తీసేశారు. అంతర్వేదిలో రథాన్ని తగులపెట్టారు. దుర్గమ్మ గుళ్లో వెండి సింహాలను దొంగిలించారు. ఇదేంటని ప్రశ్నిస్తే... విగ్రహాలే కదా వేరే విగ్రహాలు పెట్టుకోండని ఎద్దేవా చేసినట్టు మాట్లాడారు. టీటీడీలో కూడా చాలా అపచారాలు చేశారు. ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నాం.ఉచిత ఇసుక పాలసీలో ఇప్పటికీ కొన్ని అంశాలు నా దృష్టికి వస్తున్నాయి. ఉచిత ఇసుకలు అక్రమాలు చోటు చేసుకోకుండా స్థానికంగా ఉండే ఎమ్మెల్యేలే చూసుకోవాలి. గత ప్రభుత్వం ఇసుకలో పెద్ద స్కాం జరిగింది. దేశంలో బెస్ట్ ఎక్సైజ్ పాలసీని తెచ్చాం. వ్యవసాయానికి ఉచితంగా తొమ్మిది గంటలవిద్యుత్ అందిస్తున్నాం. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఇంకా పెండింగులో ఉన్న ఉద్యోగుల సమస్యలను త్వరలో తీరుస్తాం. చెప్పిన మాటకు కట్టుబడి అన్నీ చేస్తున్నాం. పీ4లో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చాం.మొత్తంగా 99,822మంది మార్గదర్శులు 9,68,513 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి పీ4 వేదిక. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన దిశగా అందరూ పని చేయాలని సీఎం కోరారు.



శనివారం విజయవాడ ఎగ్జిబిషన్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

## అమరావతికి బ్రాండ్ సిఎం చంద్రబాబు: బాలకృష్ణ

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతికి బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నటుడు, తెలుగుదేశం పార్టీ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు అనుభవంతో ఏపీ దేశ పటంలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని నొక్కిచెప్పారు. ఏపీలో ఆర్థిక సమస్యలు చాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు.ఒక ఈవెంట్ నిర్వహణ సంస్థ నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్2025లో భాగంగా శనివారం గొల్లపూడిలో ఎగ్జిబిషన్‌ను బాలకృష్ణ జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగించారు. కూటమి ప్రభుత్వంలో పర్యాటక రంగాని విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆశీస్సులు, కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. 46 రోజులపాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. 11రోజుల పాటు కనక దుర్గమ్మను వివిధ రూపాల్లో అలంకరిస్తారని వివరించారు. కళకు చావు లేదని.. కళలను నేటి తరానికి చాటి చెప్పాలని ఉద్ఘాటించారు. కూచిపూడి, తోలు బొమ్మలు కృష్ణా జిల్లాలో ప్రాచుర్యం పొందాయని వ్యాఖ్యానించారు. సినిమాలకు రాజధాని విజయవాడ అని నొక్కిచెప్పారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతోమంది తోడ్పడ్డారని తెలిపారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. అమరావతిలో నిర్మించే హాస్పిటల్‌ను త్వరలోనే పూర్తి చేస్తామని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని),మైలవరం ఎంఎల్‌ఏ వసంత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.ఇక గతఅయిదు రోజులుగా విజయవాడ ఉత్సవ్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, రైడింగ్స్,ఈవెంట్లు జరుగుతున్నాయి.పలువురు ప్రముఖులు ఉత్సవాల్లో పాల్గొంటున్నారు.

## అంతర్జాతీయ విశ్వవిద్యాలయం

>> పాటిస్తాం. ఏపీ విద్యార్థులకు 25శాతం సీట్లు రిజర్వ్ చేశాం. మరోవైపు కూటమి ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు బెంచ్ ను ఏర్పాటుచేస్తామని గతంలో హామీ ఇచ్చాం. ఆ ప్రక్రియ కూడా ప్రారంభించాం, పూర్తిచేస్తాం. అక్కడ కూడా ఆర్బిట్రేషన్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లును మంత్రి లోకేష్ మండలిలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీలో ప్రైవేటు యూనివర్సిటీల కోసం 11.02.2016లో ప్రత్యేక చట్టం చేశారు. అందులో ప్రధానంగా గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ కేటగిరీలు చేశారు. ఈ చట్టం కింద 14 ప్రైవేటు యూనివర్సిటీలు రాష్ట్రానికి వచ్చాయి.

ఈ యాక్ట్‌కు 2023లో సవరణ చేశారు. ఆ సవరణలో టాప్ 100 గ్లోబల్ యూనివర్సిటీలతో జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీ ఉంటేనే అనుమతించాలని నిబంధన పెట్టారు. యూజీసీ 2022 రెగ్యులేషన్ లో జాయింట్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఎలిజిబిలిటీ క్రైటీరియా ఇచ్చారు. న్యాక్ 3.0 కంటే ఎక్కువ ఉండాలి, లేకపోతే కనీసం మూడు గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ లు ఉండాలి, ఎన్ఐఆర్ ఎఫ్ ర్యాంకింగ్స్ లో టాప్100లో ఉండాలి అంటూ అనేక నిబంధనలు పెట్టారు. దీనివల్ల గ్రీన్ ఫీల్డ్ యూనివర్సిటీలు న్యాక్ కు అర్హత సాధించాలంటే కనీసం నాలుగేళ్ల నుంచి ఆరేళ్లు పడుతుంది. మనం చేసిన చట్టం ఏకంగా యూజీసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. దీనివల్ల విదేశీ యూనివర్సిటీలు దేశానికి రావాలన్నా,రాష్ట్రంలో యూనివర్సిటీలు ప్రారంభించాలన్నా ఇబ్బందిగాఉంది. దీంతో జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీని తొలగించి ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ సవరణ బిల్లును తీసుకువచ్చామన్నారు.సవరణ బిల్లు2025ను కూడా మంత్రి శాసనమండలిలో ప్రవేశపెట్టారు. కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఆయా బిల్లులను శాసనమండలి ఆమోదించింది.

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభా సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడుతెలిపారు. ఎనిమిది రోజులపాటు జరిగాయి అసెంబ్లీ సమావేశాలు. 23 బిల్లులు సభలో ప్రవేశపెట్టామని అన్ని బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయని పేర్కొన్నారు. మూడు బిల్లులు ఉపసంహరణ చేశామని వెల్లడించారు. అసెంబ్లీలో ఆరు అంశాలపై లఘుచర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో శాసనసభ నిరవదిక వాయిదా వేశామని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. ఏపీ శాసనమండలి ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు బిల్లు2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకరణ) చట్టం2025, ఏపీ వర్సిటీల సవరణ బిల్లు2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కుష్టు వ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయ భూమి ( వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు) చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు2025, టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను (సవరణ) బిల్లు2025కు శాసనమండలి ఆమోదం లభించింది. అనంతరం ఛైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు.

## స్వదేశీ 4జితో కనెక్టివిటీ విప్లవం




బీఎస్ఎన్ఎల్ రజతోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

>> దేశాలు వాడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని 14.30 లక్షల పైచిలుకు డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారని వివరించారు. స్మార్ట్ ఫోన్ కారణంగా ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాలు పెరిగాయని స్పష్టం చేశారు. 2030 నాటికి 6జి కూడా అందుబాటులోకి వచ్చేస్తుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీలు ఇప్పుడు రియాలిటీలోకి వచ్చేశాయని.. 2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ రకరకాల యాప్స్ ద్వారా 90 శాతం విదేశీ కంపెనీలకు డబ్బు చెల్లిస్తున్నామని, ఈ పరిస్థితి మారాలని సీఎం పిలుపునిచ్చారు. పేటెంట్స్ కూడా గరిష్టంగా నమోదు కావాలని అన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని భారతీయులు, తెలుగువాళ్లు నెంబర్1గా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు.అలాగే బీఎస్ఎన్ఎల్ నుంచి మరిన్ని కొత్త ఆవిష్కరణలు రావాలని.. వినియోగదారులకు మరింత మెరుగ్గా ఆ సంస్థ సేవలు అందించాలని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలోని 97,500 ప్రాంతాల్లో 4జీ స్వదేశీ నెట్వర్క్‌ను బీఎస్ఎన్ఎల్ అందించనుంది. ఏపీలోని 10 మారుమూల గ్రామాలు సహా దేశవ్యాప్తంగా 108 గ్రామాల్లో 4జీ సేవలను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. దేశానికి సరైన నేతగా ప్రధాని మోదీ సరైన స్థానంలో ఉన్నారని అన్నారు. అందుకే స్వదేశీ 4జీ నెట్వర్క్ లాంటి విప్లవాత్మక మార్పులు దేశంలో చోటు చేసుకుంటున్నాయని సీఎం అన్నారు. ఒడిశాలోని జార్సుగూడ నుంచి ప్రధాని మోదీ బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్ వర్క్ ను ప్రారంభించిన సందర్భంగా విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, సీడాట్ సీఈవో ఉపాధ్యాయ్, బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ వివేక్ బంజాల్ పాల్గొన్నారు.

## మండలిలో అధికార,ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం

### తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వఉద్యోగం కోసం బిల్లు

### అభ్యంతరం వ్యక్తం చేసిన వైఎస్సార్సీ, బిల్లును రిజర్వ్‌లో పెట్టిన ఛైర్మన్

**సచివాలయం,సెప్టెంబరు27,ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టిడిపి కార్యకర్త తోట చంద్రయ్య హత్యకు గురైన సమయంలో తాము అధికారంలోనికి వస్తే ప్రభుత్వ ఉదో్యగం ఇస్తామని చంద్రయ్య కుటుంబానికి టిడిపి అధినేత హామీ ఇచ్చారు.ఈ మేర అధికారంలోనికి రావడంతో ఉదో్యగం ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు.ఇందులో భాగంగా చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చేందుకు చట్టసవరణ చేసే బిల్లుపై శనివారం శాసనమండలిల ప్రవేశపెట్టారు.మండలిలో శనివారం రాజకీయ ప్రేరేపిత గొడవల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ప్రతిపాదనపై మండలిలో చర్చ జరిగింది.దీన్ని పల్నాడులో రాజకీయ ప్రేరేపిత గొడవల్లో మృతి చెందిన చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదన వైసీపీ తిరస్కరించింది.చంద్రయ్య కుమార్డు తోట వీరాంజనేయులును జూనియర్ అసిస్టెంట్‌గా నియమించేందుకు చట్ట సవరణ కు అంగీకరించలేదు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ శాశ్వత ఉదో్యగం ఇచ్చే ప్రతిపాదనలపై చట్టసవరణ పై తీవ్ర అభ్యంతరం తెలిపింది.చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చే అంశంపై అధికార,ప్రతిపక్షాల వాద ప్రతివాదనలు జరిగాయి.రాజకీయ ప్రేరేపిత గొడవల్లో మృతి చెందిన కుటుంబానికి శాశ్వత ఉద్యోగం ఇవ్వడం సరికాదని బొత్స పేర్కొన్నారు.

ఇలాంటి చర్యలవల్ల రాజకీయ గొడవలు తగ్గడం కాదని ప్రోత్సహించి నట్లవుతుందని తెలిపారు. భావితరాలకు ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో తెలుసుకొని చట్ట సవరణ చేయాలని సూచించారు. రాజకీయ హత్య అయితే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.మంత్రి పయ్యావుల మాట్లాడుతూ ఫ్యాక్షన్‌ను అంతమొందించడంలో భాగంగా బాధితులకు న్యాయం చేసేందుకే చట్ట సవరణ చేస్తున్నట్లు తెలిపారు.విపక్షనేత బొత్స మాట్లాడుతూ ఇలా ఉదో్యగాలిస్తే ఫ్యాక్షన్ అంతమొందించడం కాదు..ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించినట్లు అవుతుందని పేర్కొన్నారు.ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ బిల్లును సమావేశం చివర్లో తీసుకుంటామని తెలిపారు.చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం కోసం చట్ట సవరణ చేసే ప్రతిపాదనను వైసీపీ తిరస్కరించింది.దీంతో చట్ట సవరణ చేయకుండానే శాసనమండలిని ఛైర్మన్ మోషేన్ రాజు నిరవధిక వాయిదా వేశారు.



వరద ప్రభావానికి గురైన రైలుమార్గం పటిష్టపరుస్తున్న అధికారులు

## సీమ రైల్వేడివిజన్‌లో రైలు పట్టాలను తాకిన వరద

### అప్రమత్తమైన రైల్వే యంత్రాంగం, పరిమిత వేగంతో తిరుగుతున్న రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 27, ప్రభాత వార్త:** కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలు,వరద ప్రభావం రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్ కు తాకింది. సమాచారం అందుకున్న డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్ సంబంధిత ఉన్నతాధికార యంత్రాంగంతో పరిస్థితిని సమీక్షి ంచి ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేశారు. స్పిక్ ప్రత్యేక రైలులో సంఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. ప్రస్తుతం దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ లో వరద నీరు రైలు మార్గాన్ని తాకిన విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు అప్రమత్తమై రైలు మార్గం పటిష్టత పనులను చేపట్టారు. కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు వరదనీరు శనివారం గుంతకల్లు రైల్వే డివిజన్ లోని చెన్నైముంబై ప్రధాన రైలుమార్గంలో గుంతకల్లు వాడి సెక్షన్,నాల్వార్ సోంపూర్ హళ్లీథానగుండీ స్టేషన్ ల మధ్య వరదనీరు భారీగాచేరి రైలుమార్గానికి చెందిన ఒవైపును కోసి వేయడం సమాచారం తెలుసుకున్న డి ఆర్ ఎం సి ఎస్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్, సీనియర్ డి ఇ ఎన్ కోఆర్డినేషన్ జి బి ఎస్ శ్రీనివాస్ ల అధ్వర్యంలో రైల్వేమార్గం పర్యవేక్షక విభాగం, రైల్వే వంతెనల విభాగం అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని రైలుమార్గం పటిష్టత పనులను చేపట్టారు. రైల్వేకి సంబంధించిన ప్రత్యేక యాంత్రాలతోపాటు,జెసిబి, హిటాచి, వంటి భారీ యంత్రాల సహాయంతో,కంకర, మట్టిపనులతో రైలుమార్గాన్ని పటిష్టత, సామార్థ్యపనులను చేపట్టారు. వరద నీరు ప్రవాహానికి రైలు మార్గం దెబ్బతినకుండా ప్రత్యేక ప్యాట్రో లింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఎలాంటి పరిస్థితులనైన ఎదుర్కోనేందుకు ముందస్తుగా ప్రత్యేకంగా కాంట్రాక్టు కార్మికులను, ఇసుక బస్తాలను, స్లీపర్లను, రైలు కమ్మీలను సిద్ధంగా ఉంచాలని డి ఆర్ ఎం,అదనపు డి ఆర్ ఎంలు ఆదేశించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం, రైళ్లరాకపోకలకు అంతరాయం ఉత్పన్నంకాకుండా సంబంధిత అధికారులు సదరు ఘటన ప్రాంతాలలో పరిమిత వేగంతో రైళ్ళు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## ర్యాలీలో ఘోరం

>>16 మంది మహిళలు కూడా ఉన్నట్లు తమిళనాడు ఆరోగ్యమంత్రి మా సుబ్రహ్మణియన్ చెప్పారు. వైద్యులు, ఫోరెన్సిక్ నిపుణులు ఇతర ఆసుపత్రులనుంచి కరూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ పరిస్థితిపై వెంటనే స్పందించారు. ఆరోగ్యమంత్రిని వెంటనే కరూర్ వెళ్లాలని ఆదేశించారు. బాధితుల తరలింపులో సహాయకార్యక్రమాల్లో స్థానిక ప్రజలు ఆరోగ్యసిబ్బందికి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తిచేసారు. బాధితులకు అన్నివిధాలా సాయం అందిస్తామని ప్రకటించారు. సుబ్రహ్మణియన్‌తోపాటు వి సెంథిల్‌బాలాజీని కూడా కరూర్‌కువెళ్లాలని ఆదేశించారు. కరూర్ కలెక్టర్‌ను ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాల విద్యమంత్రి అన్బిల్ మహేష్ పోయ్యమోజికూడా కరూర్‌కువెళ్లమని స్టాలిన్ ఆదేశించడంతో వెంటనే ఆయన కూడా అక్కడకు చేరుకున్నారు. వెంటనే అక్కడ తక్షణ చర్యలు తీసుకుని పరిస్థితిని అదుపులోకి తేవాలని సీఎం అదనపు డిజిపికి సూచించారు. ప్రధాని నరేంద్రమోడీ, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిలు ఈ ప్రమాదం దిగ్భ్రాంతికి గురిచేసిందని సంతాప సందేశాలు ఇచ్చారు. చికిత్స పొందుతున్న బాధితులు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. వాస్తవానికి టివికె విజయ్ కరూర్‌కు మధ్యాహ్నమే రావాల్సి ఉంది. అయితే సుమారు ఆరుగంటలు ఆలశ్యంగా రాత్రి ఏడు గంటలకు వచ్చారు. విజయ్ చేరుకునేసరికే రోడ్‌షో కావడంతో 30 వేలమందికిపైగా వచ్చారు. తొక్కిసలాటజరిగి ఈ ఘోరం సంభవించింది. ఈసంఘటన జరిగిన వెంటనే విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపివేసారు. ఈసంఘటనకు సంబంధించి విజయ్ బాధ్యులని తేల్చి కరూర్ పోలీసులు కేసునమోదుచేసారు. అలాగే కరూర్ ర్యాలీకి అనుమతి తీసుకున్న టివికె నేతలను కూడా అరెస్టులుచేసారు. పోలీసులు చేసిన పదేపదే హెచ్చరికలను కూడా నిర్వాహకులు పెడచెవినపెట్టారని పోలీసులు చెపుతున్నారు. బాధితులు, మృతులను తరలించేందుకు రెండు అంబులెన్సులు అక్కడికి వచ్చాయి. మరిన్ని వాహనాలు సంఘటన ప్రాంతానికి చేరుకోవడమే అత్యంత కష్టం అయింది. అభిమానులు ఆసాంతం విజయ్ ఉన్న వాహనాన్ని చేరుకోడానికి పెద్ద ఎత్తున తోపులాటకు దిగడంతోనే ఈఘోర విపత్తు సంభవించిందని ప్రాథమిక అంచనా. మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు.

### ప్రధానిమోడీ సంతాపం

తమిళనాడులోని కరూర్‌లో సంభవించిన తొక్కిసలాట మృతులసంఘటనపై ప్రధానిమోడీ తీవ్ర విచారం వ్యక్తంచేసారు. జరిగినసంఘటన అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని ఆయన తమిళనాడు ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు.

### మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలపరిహారం

కాగా ఈ తొక్కిసలాటలో మృతుల్లో ఒక్కొక్కరి కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని సీఎం స్టాలిన్ ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థికసాయం అందిస్తామని, క్షతగాత్రులకు కార్పొరేట్‌స్థాయి వైద్యచికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం స్టాలిన్ తెలిపారు.

## ప్రధాని మోడీ వచ్చే 16న కర్నూలు రాక



**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడి అక్టోబర్ 16వ తేదీన ఎపిలో పర్యటించనున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధానమంత్రి పర్యటిం చనున్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోనున్నారు. కర్నూలులో మోడితో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోడి, సిఎం చంద్ర బాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోడి పర్యటన వివరాలను మంత్రి లోకేష్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద వెల్లడించారు.

## దర్యాప్తు చేయండి

>> ప్రత్తిపాడు ఎస్‌హెచ్‌వో ప్రకారం సౌందరరెడ్డిని అరెస్ట్ చేసేటప్పుడు పోలీసులు యూనిఫాంలో లేదు.అరెస్ట్ విషయంలో ఈ కోర్టు సహజంగా లోతుల్లోకి వెళ్ళదు. తన భర్తను అపహరించారని సౌందరరెడ్డి భార్య తాడేపల్లి పోలీసులకు 22న సాయంత్రం 7 గంటలకు ఫిర్యాదు చేశారు. మరోవైపు అదే రోజు సాయంత్రం 7.45-8.30 మధ్య సౌందరరెడ్డిని వేరే ఠాణా పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు రిమాండ్ రిపోర్టు ప్రకారం ఈ నెల 22న రాత్రి 8.30కి అరెస్ట్ చేశామని, మధ్యవర్తుల నివేదికను సాయంత్రం 7.30-8.45కి మధ్య సిద్ధం చేశామని పేర్కొన్నారు. మీడియేటర్ల రిపోర్టు 7.30నుంచి తయారు చేసు_ంటే 8.30 గంటలకు అరెస్ట్ చేయడం ఏంటి? ఈ విషయంలో స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో నిర్బంధానికి గురైన వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కల్గకుండా మేం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత కేసుల అరెస్ట్ చేసిన పోలీసు అధికారుల సదుద్దేశ్యంపై సందేహం ఇఉన్నందున జోక్యం చేసుకుంటు న్నాం. ఈ కేసులోని అంశాలు,దర్యాప్తు చేయాల్సిన వ్యక్తుల్లో రాష్ట్రపోలీసు అధికారులు ఉన్నందున, కేసులో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ వ్యాజ్యంలో సీబీఐని ప్రతివాదిగా చేర్చుతున్నాం.

విచారణ జరిపి ప్రాథమిక నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తున్నాం. సీబీఐ ప్రాథమిక నివేదిక ఇచ్చేంత వరకు సౌందరరెడ్డిని గుంటూరు ఆరో అదనపు జూనియర్ సివిల్ కోర్టు ముందు హాజరుపర్చే ప్రక్రియను వాయిదా వేస్తున్నాం. సౌందరరెడ్డి సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ డేటా తాడేపల్లి ఠాణా సీసీటీవీ ఫుటేజ్,రిమాండ్ రిపోర్టు,ఫిర్యాదును సీల్డ్ కవర్లో సీబీఐకి అప్పగించాలని రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను ఆదేశిస్తున్నాం'అని పేర్కొంది.

## వారం - వర్జ్యం

28-09-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
షష్ఠి మ.2.25
జ్యేష్ఠ రా.3.54
వర్జ్యం : సా.5.21-7.07
దు.సా.4.20-5.08
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**మిథునం:** బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాహ, ఉద్యోగయత్నాలు సాగిస్తారు.

**కర్కాటకం :** వివాదాలకు దూరంగా ఉండండి. ఉద్యోగులకు స్థాన చలనం.

**సింహం:**దూర ప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుకొంటారు. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల :** పనులలో ఆటంకాలు ఎదురైనా అభివృద్ధికూడా అంతర్లీనంగా ఉంటుంది.

**వృశ్చికం:** సాంకేతిక, పరిశోధన విషయాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

**ధనుస్సు:** పారిశ్రామిక, రాజకీయ రంగాలలోని వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

**కుంభం:**గృహ సంబంధమైన విషయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన మీ వారిలో రానివ్వకుండా జాగ్రత్త అవసరం.

**మీనం :** ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు సహనాన్ని, ఓర్పును వహించడం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి

### అభిమానులకు డిసిఎం పవన్ సూచన

విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి :వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ సీఎం,సినీ నటుడు పవన్ కళ్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు శ్రేణులకు ఈ మేరకు దిశా నిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు.

హైదరాబాద్ సహా తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎజీబీఎస్‌తో పాటు పరిసరాలు నీట మునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం లోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు.

ప్రభుత్వ సూచనలు,వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు.

## తిరుపతి ఐఐటిని ప్రపంచస్థాయి క్యాంపస్‌గా తీర్చి దిద్దుదాం!

### రూ.2313కోట్లతో రెండవ పేజ్ భవనాలు

### వర్చువల్ విధానం ద్వారా ప్రధాని శంకుస్థాపన



రెండవ దశ పనులకు భూమి పూజ, జ్యోతి ప్రజ్వాలన చేస్తున్న కలెక్టర్, ఎంపి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** తిరుపతి పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న ఐఐటిని ప్రపంచ స్థాయి క్యాంపస్‌గా తీర్చి దిద్దాలని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. శనివారం న్యూఢిల్లి నుంచి వర్చువల్ విధానం ద్వారా ప్రదాని రూ.2313కోట్ల రెండవ దశ భవనాలకు ఆయన శంకుస్థాపన చేసారు.పది సంవత్సరాల క్రితం తిరుపతి జిల్లాలో ఐఐటిని మంజూరు చేసారు. రెండవ దశ భవనాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసారు. పదేళ్ళ ప్రస్తానంలో ఎన్నో విజయాలు సాధించిన తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిధులుగా తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ మద్దెల గురుమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ హాజరయ్యారు.వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమాలకు సంబంధించి డైరెక్టర్ ప్రొపెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తిరుపతి ఐఐటి అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు మంజూరు చేసిందని వివరించారు. రెండవదశ పనులకు రూ.2,313కోట్లు మంజూరు చేయగా ఇందులో భవన నిర్మాణాల కోసం రూ.1,243 కోట్లు కేటాయించామన్నారు. రూ.517కోట్లు పరికరాలు,ఫర్నిచర్ కోసం టెండర్లు పిలిచామన్నారు.ఈ సందర్భంగా ప్లానింగ్ మరియు ఇన్‌ఫ్రాక్చర్ డైరెక్టర్ డీన్ ప్రొఫేసర్ ఎ.మురళీకృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాబోయే నిర్మాణానికి సంబంధించి వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్‌మద్దెల గురుమూర్తి మాట్లాడుతూ ఇదో అందమైన లోకంగా మారగలదన్నారు. భారత దేశంలోని ఐఐటిలో తిరుపతి మొదటి స్థానంలో నిలవటానికి కృషి చేస్తామన్నారు. తిరుపతి జిల్లాకు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలో ఇదో ఎపెద్ద విద్యాసంస్థయే కాకుండా పేరు ప్రతిష్టలకు నిలయంగా తీర్చి దిద్దాలని పిలుపు నిచ్చారు. అటు వంటి క్యాంపస్‌ను తీర్చి దిద్దటంలో డైరెక్టర్ సత్యనారాయణ చొరవను అభినందించారు.సెమి కండక్టర్లు,శక్తి నిల్వ వంటి రంగాలలో జరుగుతున్న ముఖ్యమైన పరిశోధనా కార్యాకపాలను తీర్చి దిద్దటంలో ఐఐటి చొరవను ఎంపి ప్రశంసించారు.ప్రాంతీయ పర్యవరణ వ్యవస్థకు మద్దతు ఇచ్చే పరిష్కారాలను అందించటానికి సవాళ్ళను ఎదుర్కొవాల్సి ఉందని ఎంపి అభిప్రాయపడ్డారు.అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. వర్చువల్ విధానంలో తిరుపతిఐఐటిలో ంరెండవ దశ నిర్మాణ పనులకు వర్చువల్ విధానంలో ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేసిన సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఓ వైపు పారిశ్రామికంగా అభివృద్ది చెందుతుందన్నారు.ఈ నేపద్యంలో ఐఐటి ఓ వరం అన్నారు. పేస్ టూ పనులతో తిరుపతి ఐఐటి రూపు రేఖలు మారిపోతాయన్నారు.విద్యార్థులు,అధ్యాపకులు, విద్యావేత్తలు పరిశోధనలతో మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రపంచ స్థాయి క్యాంపస్‌గా తీర్చిదిద్దటంలో డైరెక్టర్ సత్యన-రాయణ చొరవ కృషి ప్రశంసనీయం అన్నారు. ఈ అభివృద్ది సమాజానికి ఎపెద్ద ముందడుగు అన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఇన్‌చార్జి చీఫ్ ఇంజనీర్ బి.ఎస్‌రెడ్డి పాల్గొన్నారు.

## కళాకారులతో నృత్యం చేసిన టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కొండపై జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో అధికార దర్పం చూపకుండా స్వామిసేవకుడిగా ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ భక్తులతో, కళాకారులతో మమేకమై తానూ స్వామిసేవకుడినేనని వాయిద్యనృత్య సేవ చేశారు.

## నేడు ఏడుకొండలస్వామి గరుడసేవ - శనివారమే నిండిన కొండ

### - రెండు లక్షల మంది భక్తులకు గ్యాలరీల్లో సౌకర్యం



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరీశుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైనది గరుడవాహనసేవ. ఐదవరోజు రాత్రికి (నేడు)జరిగే అత్యంత కమనీయమైన ,ప్రాధాన్యత వున్న గరుడవాహనసేవకు టిటిడి అదనపు ఏర్పాట్లు చేసింది. నేటి సాయంత్రం 6.30 గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ఈ వాహనసేవ విశిష్టతను దృష్టిలో వుంచుకుని రెండులక్షలమంది భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. దసరా సెలవులు కూడా రావడంతో శనివారం ఉదయానికి తిరుమలభక్తజనసంద్రంగా మారిపోయింది. పెరటాసి మాసం రెండవశనివారం కావడం,ఆదివారం గరుడసేవకోసం తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు, కర్నాటక నుండి భారీగా భక్తులు తరలివస్తున్నారు. నేటి రాత్రి ఏర్పాట్లుపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఎస్పీ లంకెల సుబ్బరాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సారి బ్రహ్మోత్సవాలకు అదనంగా ఈశాన్యంవైపు 8 వేలమంది భక్తులు కూర్చునేలా గ్యాలరీ అందు బాటులోకి వచ్చిందని, దక్షిణ వైపు రెండు వేల మంది భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. గరుడ సేవలో మొత్తం 2.30లక్షల మంది గ్యాలరీ ల్లో కూర్చుని స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. నాలుగు మాఢ వీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందు బాటులో వున్నాయి. తిరుమలలో మొత్తం 38ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేశారు. ఉదయం 11గంటల నుండే భక్తులను అనుమతించి, 14 రకాల అన్నప్రసాదాలు, ఆహారపదార్థాలు నిరంత రాయంగా శ్రీవారిసేవకులతో అందించేలా అన్నీ సిద్ధమయ్యాయి. నిరంతరాయంగా భక్తులకు సాంబార న్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు తదితర అన్నప్రసాదాలు, తాగునీరు, నాలుగులక్షల మజ్జిగ ప్యాకెట్లు, కాఫీ, పాలు అందిస్తారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు ,పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది సమన్వయంతో సేవలందించేలా సూచనలు చేశారు. 8లక్షలు లడ్డూలునిల్వచేసి భక్తులకు నేడు విక్రయించనున్నారు .తిరుమలలో నాలుగు వేలవాహనాలు మించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవాలని ఈఓ సింఘాల్, ఎస్పీ సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు.


## ఆలయ సిబ్బందికి వేమిరెడ్డి బ్రహ్మోత్సవ బహుమానం



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల ఆలయంలోని పోటు సిబ్బంది, వాహనం మోతదారులు,మేళంసిబ్బంది, కల్యాణకట్ట క్షురకులకు బోర్డు సభ్యురాలు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి వస్త్రబహుకరించారు. వైభవోత్సవమండపంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఈ వస్త్రాలను పంపిణీ చేశారు.గత 8సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల్లో స్వామివారిఆశీస్సులతో విజయ వంతంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఆలయ పేష్కార్ రామకృష్ణ, పోటు పేష్కార్ మునిరత్నం ఉన్నారు.

## పెరిగిన పెరటాసి రద్దీ

### - స్వామివారి దర్శనానికి 30 గంటలు



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసిమాసం రెండవశనివారం, దసరాసెలవులతో బాటు బ్రహ్మోత్సవాల్లో నేటి సాయంత్రం గరుడసేవజరగనుండటంతో 36 గంటలు ముందుగానే తిరుమలకు భారీగా భక్తులు చేరుకుంటున్నారు. దేవదేవుని దర్శనానికి తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. సామాన్య భక్తులు తిరుమలలో స్వామివారి దర్శనానికి 30గంటలుపాటు నిరీక్షించాల్సిన అవసరం వస్తోంది.గరుడసేవ దృష్ట్యా సర్వదర్శనం తప్ప మిగిలిన అన్ని దర్శనాలను రద్దుచేశారు. తిరుమలకు చేరుకున్న భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడనేది భక్తులు ఆవేదన. శనివారం ఉదయం నుండే వైకుంఠం కాంప్లెక్స్‌లలోకి ప్రవేశించే భక్తుల సంఖ్య అంతకంతకూ పెరిగింది. సాధారణంగా తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన మాసం కావడంతో కాలినడకన కూడా ఎక్కువగా వస్తున్నారు. శనివారం సాయంత్రానికి సర్వదర్శనం కోసం భక్తులు బారులుతీరారు. వైకుంఠం-2లో కంపార్టుమెంట్లన్నీ నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు వెలుపల బారులుతీరారు.

## అమృత్ 2.0 పనులు 2027 నాటికి పూర్తి

### - మంత్రి నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** అమృత్ 2.0లో భాగంగా తణుకు,నిడదవోలు, పాలకొల్లు,నర్సాపురం,భీమవరం,ఆకివీడు ప్రాంతాలకు రూ.420 కోట్లతో త్రాగునీరు అందించే పనులను 2027 నాటికి పూర్తి చేస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. శాసనసభలో శుక్రవారం ప్రశ్నోత్తరాల్లో మంత్రి మాట్లాడారు. తణుకులో రూ.118.11 కోట్లతో చేపడుతున్న పనుల్లో 65 కి.మీ డిస్ట్రిబ్యూటరీ పైపులైన్లు,4,900 ఇళ్ళకు తాగునీటి కనెక్షన్లు ఇస్తామన్నారు. ఫ్రీబిడ్‌కు సంబంధించి గుత్తేదారులు అడిగిన అంశాలను కేబినెట్‌లో పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. గుంటూరులో తనికెళ్ళపాడు నుంచి గోరంట్ల వరకు రూ.33.53 కోట్లతో అమృత్-1లో మంజూరైన పనులు 90 శాతం పూర్తయ్యాక గుత్తేదారు ఆపేశారని తెలిపారు.

## సవీంద్ర కేసు సిబిఐకి అప్పగించటాన్ని స్వాగతిస్తున్నా : జగన్

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** సవీంద్ర కేసును సీబీఐకి అప్పగించటంపై వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు ఇచ్చిన సుమోటో ఆదేశాలను తాను స్వాగతిస్తున్నానంటూ శనివారం ట్వీట్ చేశారు. సత్యమేవ జయతే హ్యాష్ ట్యాగ్‌తో ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. హైకోర్టు నిర్ణయం రాష్ట్రంలో నెలకొన్న ఆందోళనకరమైన పరిస్థితికి నిదర్శనమన్న వైఎస్ జగన్.. చంద్రబాబు ప్రభుత్వంలో పోలీసులు హైకోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోవటం లేదన్నారు. ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్నారని ఆరోపించారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సెక్షన్ 111ని దుర్వినియోగం చేయటం నిత్యకలత్యంగా మారిందన్నారు. సరైన విచారణ, ప్రజల హక్కుల పరిరక్షణ అవసరాన్ని కోర్టు ఆదేశాలు తేటతెల్లం చేశాయని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

### వైద్య శిబిరాల ద్వారా ముందస్తుగానే పరీక్షలు

### - ప్రతి ఒక్కరికి కేన్సర్ పరీక్షలు నిర్వహణ : ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు



స్వస్థ నారీ స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ఆరోగ్య చిత్తూరు జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించాయని ఈ మేరకు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు ప్రతి ఒక్క మహిళ హాజరై ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని అందుకు అనుగుణంగా చికిత్స పొంది ఆరోగ్య సమాజం ఆవిష్కరణకు నడుం బిగించాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. చిత్తూరు మురకంబట్టు జివిజి కళ్యాణ మండపంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో శనివారం స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించిన వైద్య శిబిరంను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రారంభించారు. అలాగే అక్కడే నిర్వహించిన గర్భవతుల శ్రీమంతం కార్యక్రమంలో ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మహిళ వెన్నుముక లాంటిదని, మహిళ ఆరోగ్యంగా వుంటేనే తన కుటుంబం ఆరోగ్యంగా వుంటుందని, మహిళ ఆరోగ్యంగా వుంటే తన కుటుంబం బాగుం టుం దన్నారు. ప్రతి మహిళకు తన ఆరోగ్యం పట్ల అవగాహన వుండాలన్నారు. ప్రధాని నరేంద్రమోడి స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంకు శ్రీకారం చుట్టి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి ప్రతి మహిళకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకున్నారన్నారు. వైద్య శిబిరాలకు ఆరోగ్యం సరిగా లేనపుడే వచ్చి పరీక్షలు చేసుకుంటారని, అలా కాకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించినపుడు ముందస్తుగానే పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు, పూర్వీకులు జొన్న, రాగి సంగటి తింటూ ఆరోగ్యంగా వుండేవారని, ప్రస్తుతం మన ఆహార అలవాట్లు మారాయని, అలాగే కష్టపడటం తగ్గడంతో రోగాలు పెరిగిపోతున్నాయన్నారు. మేయర్ అముద మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు.

చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాల్లో ప్రత్యేక స్పెషలిస్టు డాక్టర్లతో దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందిస్తారన్నారు.

# తిరుమల సమాచారం

## కల్పవృక్షంపై వైకుంఠవాసుడు



**తిరుమల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదించే కల్పవృక్షాన్ని వాహనంగా చేసుకుని కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజు శనివారం ఉదయం ఊరేగాడు. రాజమన్నార్ అలంకారంలో మలయప్పస్వామి శ్రీదేవి భూదేవులతో కలసి ఉదయం కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించారు. వాహన మండపం వద్ద జీయరుస్వాముల వేదమంత్రోచ్చరణల నడుమ ,అర్చకులు కర్పూరహారతులిచ్చిన అనంతరం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరాడు. స్వామివారి వాహనంముందు భక్తులు గోవిందా...తిరుమలవాసా గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కలుగుతుంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా ,భక్తజన బృందాలు చెక్కభజనలు,జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తించారు.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి,దివాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నరేశ్, శాంతారాం, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## సర్వభూపాలునిపై శ్రీహరి



**తిరుమల,సెప్టెంబర్ 27 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండలవేంకటేశ్వరుని సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శనివారంరాత్రి శ్రీ కృష్ణ పరమాత్ముడిగా ఉభయదేవేరులతో కలసి సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి భక్తులను కటాక్షించాడు. చేతిలో వెన్నముద్దలతో నవనీతకృష్ణుడి అలంకారంలో మలయప్ప సాయంత్రం సర్వభూపాల వాహనంలో ఆలయ మాఢవీధుల్లో ఊరేగారు. రాజులకురాజు సర్వభూపాలుడు, ఆయనే అన్నింటా ఉత్తమోత్తముడు. భక్తులు గోవిందనామస్మరణలతో ఆలయమాఢవీధులు పులకించాయి. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు ,టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం పాల్గొన్నారు.

## గరుడసేవకు చెన్నై గొడుగులు

### - ఏడుకొండలస్వామికి తొమ్మిది గొడుగులు అందజేత



**తిరుమల,సెప్టెంబర్ 27 ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో నేటి(ఆదివారం)రాత్రికి జరిగే గరుడవాహనసేవకు అలంకరించేందుకు గొడుగులు చేరాయి. శనివారం ఉదయం తొమ్మిది గొడుగులను చెన్నైకి చెందిన హిందూ ధర్మార్థ సమితి నిర్వాహకులు టిటిడి ఆలయ అధికారులకు అందజేశారు. ప్రతి ఏటా సాంప్రదాయాన్ని పాటిస్తూ తమిళనాడు చెన్నై నుండి గరుడసేవకు గొడుగులు అందించడం జరుగుతుంది. చెన్నై హిందూ ధర్మార్థసమితి ట్రస్టీ ఆర్ఆర్ గోపాల్‌జీ ,సమితి వ్యవస్థాపకుడు వేదాంతం, భక్తబృందంతో కలసి కాలినడకన శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం తిరుమలలోని పెద్దజీయర్‌మఠం వద్దకు చేరుకున్న చెన్నై గొడుగులకు టిటిడి అధికారులు మంగళవాయిద్యాల నడుమ ,పూజలుచేసి స్వీకరించారు. బేడిఆంజనేయస్వామి ఆలయంవద్దనుంచి ఈ గొడుగులను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్‌కు అందజేశారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో ప్రదర్శనగా తీసుకువచ్చి ఆలయంలోనికి చేర్చారు. నేటి రాత్రి జరిగే గరుడసేవలో ఈ గొడుగులు అలంకరిస్తారు. కాగా చెన్నై గొడుగులను శుక్రవారం సాయంత్రం తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయానికి 2గొడుగులు సమర్పించారు. గత 18 సంవత్సరాలుగా వెంకన్నపై భక్తివిశ్వాసాలతో ఈ గొడుగులు సమర్పిస్తున్నామని గోపాల్‌జీ తెలిపారు.

## తిరుమలేశుని చెంతకు గోదాదేవి మాలలు



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాత వార్తప్రతినిధి:** తమిళనాడు విల్లిపుత్తూరు గోదాదేవి ఆలయం నుండి తీసుకువచ్చిన పవిత్రమైన పూలమాలలను తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆలయ అధికారులు అందజేశారు. శ్రీవారికి గోదాదేవి (ఆండాళ్)ప్రియభక్తురాలు. తమిళనాడు విల్లిపుత్తూరు ఆలయంలోని గోదాదేవి స్వయంగా ధరించిన పూలమాలలను వేంకటేశ్వరస్వామి గరుడసేవలో అలంకరించడం ఆనవాయితీ. మంగళవాయిద్యాల నడుమ ఆద్యంతం భక్తిశ్రద్ధలతో విల్లిపుత్తూరు ఆలయం నుండి వచ్చిన పూలమాలలు,చిలుకలను బుట్టలో పెట్టుకుని శనివారం మధ్యాహ్నం తిరుమలకు చేరారు. తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ సెల్లదొరై, విల్లిపుత్తూరు ఆలయ ఛైర్మన్ రవిచంద్రన్ ,ఆలయ ఈఓ ముత్తురాజ,ఆలయ స్థానాచార్యులు రమేష్‌స్వామి,సుదర్శన్ తిరుమలలో ఊరేగంపుగా బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేర్చారు. ఇక్కడ పూలమాలలకు పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం,పేష్కార్ రామకృష్ణ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుండి ఊరేగింపుగా మాఢవీధుల మీదుగా ఆలయంలోనికి చేర్చారు. నేటి రాత్రికి జరిగే గరుడవాహనసేవలో విల్లిపుత్తూరు గోదాదేవి పూలమాలలు అలంకరిస్తారు. పెరటాసి మాసంలో గోదాదేవి ధరించిన పూలమాలలను గరుడసేవలో వినియోగించడం సంప్రదాయం.

## ఉత్సవమూర్తులకు కుంకుమపువ్వు మాలలు, కిరీటాలు

## వేదమంత్రాలతో 'స్నపనతిరుమంజనం'



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజు శనివారం మధ్యాహ్నం 1గంట నుంచి 3గంటల వరకు వేదమంత్రాలతో, శాస్త్రోక్తంగా తొలిస్నపన తిరుమంజనం నిర్వహించారు. ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి విశేష పవిత్ర జలాలతో నీరు,చందనం, కొబ్బరి జలం, పాలు, పెరుగు, తేనె, సుగంద ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ధూప దీపకర్పూర హారతులిచ్చారు. ఈ మండపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. బాదం,పిస్తా,యాలకుల మాలలు అలంకరించారు. పెద్దజీయ్యంగార్లు, చిన్నజీయ్యంగార్లు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాంతారాం, నరేశ్, జానకిదేవి, అర్చకులు పాల్గొన్నారు.

# పర్యాటకానికి పూర్వ వైభవం

● పారిశ్రామిక హోదా కల్పించాం ● టూరిజంతోనే దేశాభివృద్ధి ● సీఎం చంద్రబాబు స్పష్టీకరణ



జ్యోతి ప్రజ్వలనతో పర్యాటక దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగమే దేశాల ఆర్థిక వ్యవస్థను శాసిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీటీడీసీ ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించిన చంద్రబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ టూరిజం ద్వారా ట్రాన్స్ఫర్మేషన్ తీసుకురావాలన్న లక్ష్యంతో టూరిజం డే నిర్వహించుకుంటున్నామన్నారు. గతంలో పర్యాటకం అంటే దేవాలయాలకు వెళ్ళి రావడమేనన్నారు. 2.6 ట్రిలియన్ డాలర్ల ఆదాయం పర్యాటకంపై ఆయా దేశాలకు వస్తోంది. వాటితో పోలిస్తే భారత్‌లో పర్యాటక రంగానికి మంచి అవకాశాలు ఉన్నాయి. కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు పారిశ్రామిక హోదా కల్పించామన్నారు. పర్యాటకం ద్వారా పెద్ద ఎత్తున ఆదాయాన్ని, ఉపాధిని, ఉద్యోగాలను సాధించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఒక్క ఇజమే నిలిచి ఉంటుంది. అది టూరిజం మాత్రమేనన్నారు. పర్యాటకం కోసం భారతీయులు ఇతర దేశాలకు వెళుతున్నారు. కానీ మనకు ఉన్నన్ని పర్యాటక ప్రదేశాలు ఇంక ఎక్కడా లేవు సరికొత్త విధానాలతో ఏపీ పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు.

### 15 నెలల్లోనే రూ.10,644 కోట్ల పెట్టుబడులు

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల కాలంలోనే రూ.10,644 కోట్ల పర్యాటక పెట్టుబడులు సాధించామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అఖండ గోదావరి, గండికోట పర్యాటక ప్రాజెక్టులు, సూర్యలంక బీచ్ అభివృద్ధి, అన్నవరం, అహోబిలం, సింహాచలం దేవాలయాల అభివృద్ధి, బొర్రా గుహలు, నాగార్జున సాగర్ అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజి మాట్లాడుతూ విశాఖపట్నం, అరకువ్యాలీ, రాజమహేంద్రవరం, తిరుపతి, అమరావతి, గండికోట, శ్రీశైలం ఈ ఏడు ప్రాంతాలను టూరిజం పాలసీలో భాగంగా టూరిజం హబ్‌లుగా అభివృద్ధి చేయనున్నామన్నారు. ఈ రంగంలో 105 ఎంఓయులను ఇప్పటికే చేసుకున్నామని, దీని ద్వారా రూ.10వేల కోట్లకుపైగా పెట్టుబడులు రానున్నాయన్నారు. పీపీపీ పద్ధతిలో రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి బాటలు వేస్తున్నామని వివరించారు.

టూరిజం శాఖ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ మాట్లాడుతూ ఇండస్ట్రీ హోదా టూరిజంకు ఇవ్వడం వల్ల ఈ రంగం మరింత వృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రపంచ, జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా వివిధ కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. ముందుగా టూరిజం కార్వాన్ వాహనాల శ్రేణిని సీఎం చంద్రబాబు నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అలాగే కేరళ రాష్ట్రంలోని హౌస్ బోట్ ఆపరేటర్స్‌తో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. స్వదేశీ దర్శన్ 2.0 స్కీం ఫౌండేషన్ స్టోన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం పాలసీ ఆపరేషన్ గైడ్ లైన్స్ ను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. బాపట్ల గోల్డెన్ శాండ్ బీచ్‌ను సీఎం చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. ఏపీ టూరిజం హోం స్టే పోర్టల్‌ను కూడా విడుదల చేశారు. అనంతరం అరకు పాడేరు, అస్సెల్ మెట్ట విశాఖపట్నం, కోనసీమలోని మలికిపురంలలోని హోం స్టే యజమానులతో వర్చువల్‌గా మాట్లాడారు. చివరగా రాష్ట్ర పర్యాటక ఎక్స్‌లెన్స్ అవార్డులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.వి. స్వామి, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఛైర్ పర్సన్ పొడపాటి తేజస్వని, ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్, స్టేక్ హోల్డర్లు, అధికారులు, అవార్డు గ్రహీతలు, నగరవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డిఏలైనా ఇవ్వాలి

**విజయవాడ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దసరా కానుక ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు కోరారు. దసరా పండుగ సందర్భంగా దసరా కానుకగా కనీసం రెండు డిఏ లైనా ప్రకటిస్తే ఉద్యోగుల్లో అసంతృప్తి కొంతవరకైనా తగ్గుతుందని అన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ గత ప్రభుత్వంలో రివర్స్ పిఆర్సి, ఉద్యోగులకు రావలసిన వేల కోట్లు బకాయిలు గురించి గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మద్దతి ఇచ్చి కూటమి ప్రభుత్వం రావడానికి ఉద్యోగులు కృషి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులు ఐఆర్ ప్రకటిస్తారని ఎంతో ఆశపడ్డారని గుర్తు చేశారు.కానీ ఇప్పటివరకు ఐఆర్, సంగతి పక్కన పెడితే కనీసం నాలుగు పెండింగ్ డిఏలు ఉన్న ఇప్పటివరకు సుమారు 20 క్యాబినెట్ సమావేశాలు జరిగితే ప్రతి కేబినెట్‌లో ఉద్యోగులకు సంబంధించి డిఏలు, ఐఆర్, పిఆర్సి కమిషన్, పెండింగ్ బకాయిలు గురించి చర్చిస్తారని ఉద్యోగులు ఎంతగానో ఎదురు చూశారు కానీ ఇప్పటివరకు ఉద్యోగులకు సంబంధించి కనీసం చర్చించకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని తెలియజేశారు. కనీసం దసరా పండుగ సందర్భంగానైనా ఉద్యోగులకు కనీసం రెండు డీఏలు చెల్లించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, పవన్ కల్యాణ్, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు విజ్ఞప్తి చేశారు.

## కృష్ణా మిల్క్ యూనియన్‌లో అక్రమాలపై విచారణ

# బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

● అసెంబ్లీలో మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి ● శైవ ఆలయాల్లో అర్చకుల జీతాలు పెంచాలి ● గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** కృష్ణా మిల్క్ యూనియన్‌లో అక్రమాలపై విచారణ జరుపుతున్నామని నివేదిక వచ్చిన తరువాత బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు శాసనసభలో ప్రకటించారు. శనివారం సభలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ లేవనెత్తిన సమస్యకు స్పందించిన మంత్రి కూటమి ప్రభుత్వం తప్పులు చేసిన వారిని వదిలే ప్రసక్తేలేదు, తప్పు చేసిన వారికి శిక్షతప్పదని స్పష్టం చేసారు. అంతకు ముందు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ శాసనసభలో మాట్లాడుతూ కృష్ణామిల్క్ యూనియన్‌లో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని, గత అసెంబ్లీ సమావేశాల్లో తాను సభ దృష్టికి తీసుకురావటంతోపాటు, అందుకు సంబందించిన ఆధారాలను సైతం సమర్పించినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. 2019 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ఒక్కరోజు ముందు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి తదనంతరం తనకు రాజకీయాలు సంబంధంలేదని, తనది పాల పార్టీ అంటు ప్రకటించుకున్న ఛైర్మన్ కృష్ణా మిల్క్ యూనియన్‌లో వైసిపి కార్యకర్తలకు పెద్దసంఖ్యలో ఉద్యోగాలు ఇవ్వటంతోపాటు, పాల బూత్‌లు సైతం వైసిపి వారికే ఇచ్చారని ఆరోపించారు. పాల పార్టీ అంటూ వైసిపికి పెద్దపీట వేసిన సదరు ఛైర్మన్ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తాను టిడిపి అంటూ ప్రచారం చేసుకోవటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసారు. 2024 సంవత్సరంలో పాలక మండలిలో ముగ్గురు సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా నామినేటెడ్ పద్ధతిలో తనకు అనుకూలంగా ఉన్నవారిని నియమించుకోవటం దారుణమన్నారు. బాపులపాడు మండలం వీరవల్లిలో పాల ఉత్పత్తుల కర్మాగారం నిర్మాణంలోనూ, భూముల కొనుగోలులోనూ ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇదిలా ఉండగా పురావస్తుశాఖ ఆధ్వర్యంలో ఉన్న ప్రముఖ శైవక్షేత్రాలైన ద్రాక్షారామం, భీమేశ్వరాలయం, గుడిమెల్లం తదితర శైవ ఆలయాల్లో ప్రతిరోజూ పంచామృతాభిషేకాలు జరిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులు చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారని వారి జీతాలు పెంచి ఆదుకోవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# కొల్లేరు ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**


కొల్లేరు ప్రాంత సమస్యలపై మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి సమీక్ష సమావేశం

**విజయవాడ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కొల్లేరు ప్రజల సమస్యలను మానవీయ కోణంతో పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రజల సమస్యలపై ఏలూరు జిల్లాకు చెందిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఏలూరు జిల్లా ఎమ్మెల్యేలు, అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో శనివారం రాష్ట్ర సచివాలయంలోని ఇంచార్జ్ మంత్రి ఛాంబర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. జిల్లాకు చెందిన మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు తమ సమస్యలు తెలియజేస్తూ కొల్లేరు అభయారణ్యం ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల త్రాగు నీరు, రహదారులు, తదితర ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు నిబంధనల పేరుతో అడ్డుపడుతున్నారని, జిల్లా సమీక్షా సమావేశాలకు కూడా హాజరు కాకుండా కొల్లేరు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలోని ప్రజలపై మానవీయ కోణంతో పరిశీలించాలని సుప్రీం కోర్ట్ ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ దృష్టికి తీసుకువెళ్లి కోరడం జరిగిందన్నారు. జిల్లాలో కొల్లేరు, అటవీ భూముల సరిహద్దులకు సంబంధించిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని, అటవీ, ఇరిగేషన్, రెవిన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మంత్రి పార్థసారధి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో అటవీ భూములకు సంబంధించి సరిహద్దుల సమస్య ఉందని, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారుల జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేసి సరిహద్దులు నిర్ణయించాలన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ భూములకు సంబంధించి రైతులకు పట్టాలు జారీ చేయాలనీ, వారి భూములలో సాగుచేసుకునేందుకు, బోర్ వెల్స్ వేసుకునేందుకు అటవీ శాఖ అధికారులు అనుమతి మంజూరు చేయాలన్నారు. కొల్లేరు, నూజివీడు నియోజకవర్గంలో అటవీ సమస్య లపై తీసుకుంటున్న చర్యలను అటవీ శాఖాధికారులు సంబంధిత ప్రజలప్రతినిధు లకు తెలియజేయాలన్నారు. కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరులోని లంక గ్రామాలలోని ప్రజలు త్రాగునీటి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మొండికోడు రోడ్డు మరమ్మత్తులకు అనుమతి మంజూరు చేయాలనీ కోరారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలోని 64 నోటిఫైడ్ డ్రైన్ల మరమ్మత్తులకు త్వరితగతిన మంజూరు చేయాలనీ, డ్రైన్లను ప్రతీ ఏటా దేసిల్టింగ్ చేయించాలన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరులో ప్రస్తుతం ఉన్న నగరవనంకు ప్రత్యామ్నాయంగా వేరే విశాల ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిందిగా అటవీ శాఖ వారిని కోరడం జరిగిందని, ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ విషయంలో నిర్వాసితులకు అటవీ శాఖ అధికారులకు మధ్య వచ్చిన సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ వెదురు మొక్కల పెంపకానికి మొక్కలను పంపిణీ చేయవలసిందిగా కోరారు. మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ ప్రజాప్రతినిధులు తెలియజేసిన సమస్యలపై త్వరలోనే ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని, సదరు సమావేశానికి సమస్యలపై పరిష్కార చర్యలతో కూడిన పూర్తిస్థాయి నివేదికలతో అటవీ, ఇరిగేషన్, రెవిన్యూ ఉన్నత స్థాయి, జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని ఆదేశించారు.

# శ్రీలలితా త్రిపుర సుందరి దేవిగా దుర్గమ్మ


వర్ణమయ పుష్పాలంకరణతో దుర్గమ్మవారి ఆలయం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దుర్గమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవిగా భక్తులను శనివారం అనుగ్రహించారు. రాత్రి పది గంటల వరకు దుర్గమ్మవారిని ఒక లక్ష పదివేల మంది భక్తులు దర్శించుకున్నారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. 18,358 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. శనివారం సాయంత్రం 5 గంటల వరకు రు.37లక్షల 17,37 ల ఆదాయం వచ్చిందన్నారు. కలెక్టర్ లక్ష్మీషా, విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు, కమీషనర్ రామచంద్రమోహన్ ఏర్పాట్లు ఎప్పటికపుడు పరిశీలించారు. దుర్గమ్మవారికి శ్రీ ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల దేవస్థానం నుండి, విశాఖపట్నం శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానాల నుండి పట్టువస్త్రాలు అందించారు. శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం ఇఓ కె శోభారాణి, ద్వారకా తిరుమల స్వామివార్ల దేవస్థానం ఇఓ ఎన్‌విఎస్ఎన్ మూర్తి శనివారం పట్టువస్త్రాలు ఊరేగింపుగా తీసుకురాగా ఇఓ వికె శీనా నాయక్ మేళతాళాలు మంగళవాయిద్యాలతో వేదమంత్ర పఠనాలతో స్వాగతం పలికి దుర్గమ్మవారి సన్నిధికి తీసుకెళ్ళారు. అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం వారికి వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, ప్రసాదాలు, మెమొంటో, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### వైభవంగా నగరోత్సవం

సాయంసంధ్యాకాలంలో శ్రీ గంగాభవాని సమేత మల్లేశ్వర స్వామివార్ల నగరోత్సవం వైభవంగా జరిగింది. నగర వీధుల్లో విహరిస్తూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను కటాక్షించారు. దుర్గమ్మవారి ఆలయంలో శనివారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆధ్యాత్మిక ఆనందంలో భక్తులను ఓలలాడించాయి.

### దుర్గమ్మవారి సేవలో విఐపిలు

దుర్గమ్మవారిని ఎమ్మెల్యేలు బాష్యం ప్రవీణ్, నందమూరి బాలకృష్ణ, కూన రవికుమార్, బత్తుల రామకృష్ణ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, విశాఖ మెట్రో రీజియన్ డెవలెప్‌మెంట్ అథారిటి ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం, సింగర్ సునీత తదితర ప్రముఖులు దర్శించుకున్నారు.

శనివారం కృష్ణానదిలో పెరిగిన వరద నీటని కలెక్టర్ లక్ష్మీషా పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులు జల్లు స్నానాలు మాత్రమే చేయాలని చెప్పారు. వరద వల్ల ఇబ్బంది లేకుండా రెండంచెల బ్యారికెడ్లు ఏర్పాటు చేయించారు. దసరాకు వచ్చే భక్తులను జల్లు స్నానాలు మాత్రమే చేయడానికి అనుమతించాలని అధికారులను ఆదేశించారు.

### వైభవంగా అర్చక సభ

శనివారం దుర్గమ్మవారి ఆలయంలో అర్చకసభ వైభవంగా నిర్వహించారు. ఏపి, తెలంగాణలకు చెందిన ప్రధాన దేవాలయాల అర్చకుల వేదమంత్ర పఠనాలతో దుర్గమ్మవారి ఆలయ ప్రాంగణం మార్మోగింది. సుమారు వంద మంది అర్చకులు వేదమంత్ర పఠనాలు గావించారు. యాదగిరిగుట్ట, శ్రీశైలం, భద్రాచలం తదితర ప్రముఖ దేవస్థానాలకు చెందిన అర్చకులు పండితులు పాల్గొన్నారు.


శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం నుండి పట్టువస్త్రాలు తెస్తున్న ఇఓ


బాలకృష్ణకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం


ద్వారకా తిరుమల ఇఓ, పట్టువస్త్రాలు దుర్గమ్మ ఆలయ ఇఓకు అందిస్తున్న దృశ్యం

# ట్రాక్టర్ బోల్తా ఇద్దరు మృతి



**బాపట్ల జిల్లా తిమ్మాయిపాలెం ఎస్.సి. కాలనీలో విషాద ఛాయలు**

**అద్దంకి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** బ్రతుకుతెరువు కోసం కూలి పనికి బయలుదేరిన మహిళలు, పనిలోకి వెళ్ళకముందే జరిగిన ప్రమాదంలో ఇరువురు మహిళలు, అక్కడిక్కడే మృతి చెందగా మరొకరికి గాయాలు అయ్యాయి. అందిన వివరాలు ప్రకారం బాపట్ల జిల్లా అద్దంకి మండలం తిమ్మాయిపాలెం గ్రామం ఎస్‌సి కాలనీకి చెందిన వేము నరసమ్మ (60), కొప్పోలు స్వరూప రాణి (47)తోపాటు మరికొందరు వ్యవసాయ పనుల నిమిత్తం ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం పోలవరం గ్రామ పోలాలలో పనులకై ఉదయం బయలు దేరారు. తిమ్మాయిపాలెం సమీపంలో ఒక ట్రాక్టర్ ఇటుకబట్టీలో లోడ్ చేయించుకొని, తిమ్మాయిపాలెం వైపు నుండి ముండ్లమూరు వైపు దర్శి రోడ్డులో వెళుతున్నది. అదే సమయంలో పొలం పనులకై వెళుతున్న వేము నరసమ్మ, స్వరూపరాణిలను ట్రాక్టర్ డ్రైవర్ తిమ్మాయిపాలెంలో ఇటుకల లోడుపై ఎక్కించుకుని వెళ్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో నరసమ్మ, స్వరూపరాణి అక్కడికక్కడే మృతి చెందారు. ఇంటిముందు ఇంకుడుగుంట తవ్వకుండగా ట్రాక్టర్ దూసుకొస్తున్న పరిస్థితిని గమనించిన టి.శ్రీనివాసరావు గుంటలో కూర్చోవడంతో ప్రాణాపాయస్థితి తప్పి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే శ్రీనివాసరావును ఒంగోలు వైద్యశాలకు తరలించారు. అయితే మృతులు, నరసమ్మకు 5ఏళ్ళమే భర్త అనారోగ్యంతో మృతిచెందాడు. ఈమెకు ముగ్గురు సంతానం, మరొక మృతురాలు స్వరూపరాణికి భర్త ముగ్గురు పిల్లలు వున్నారు. ఈ సంఘటనతో గ్రామంతోపాటు ఎస్‌సి కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అద్దంకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మూసీ ఉగ్రరూపం... పాతబస్తీ మునక

**నార్సింగి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగర ప్రజలను శుక్రవారం రాత్రి మూసీ నది భయపెట్టింది. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరద నీరు జంట జలాశయాలలోకి చేరింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట, హిమాయత్ జలాశయాల గేట్లు ఒకేసారి ఎత్తడంతో పెద్ద ఎత్తున వరద నీరు మూసీలోకి వచ్చింది. శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు 11 ఎత్తి 21 వేల క్యూసెక్కుల నీటిని, గండిపేట జలాశయం గేట్లు 15 ఎత్తి 12 వేల క్యూసెక్కుల నీటిని ఒకేసారి 33.వేల క్యూసెక్కుల నీటిని మూసీ నదిలోకి వదిలిపెట్టారు. దీంతో మూసీనది మహోగ్రరూపం దాల్చింది. అడ్డు వచ్చిన బ్రిడ్జిలన్నింటిని ముంచెత్తుతూ, పరివాహకంలో వెలిసిన ఇళ్లు, దేవాలయాలు, దోభీఘాట్‌లు, స్మశాన వాటికలన్నింటిని తనలో కలిపేసుకుంది. అంతకంతకూ వరద నీరు పెరుగుతుండడంతో పరివాహక ప్రాంతాల్లోని ఇళ్లల్లో ఉండే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీశారు. రాత్రంగా నిద్రపోకుండా జాగారం చేశారు. శనివారం వరుణ దేవుడు కరుణించడంతో జంట జలాశయాలలోకి వరద నీరు రావడం తగ్గిపోయింది. దీంతో అధికారులు క్రమంగా గేట్లను మూసివేస్తూ వచ్చారు. మూసీలోకి వచ్చే వరద నీరు 33 వేల క్యూసెక్కుల నుంచి శనివారం సాయంత్రానికి కేవలం 14 వేల క్యూసెక్కులకు పడిపోయింది. అంటే 19,వేల క్యూసెక్కుల నీరు తగ్గిపోయింది. దీంతో మూసీ పరివాహక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# సమన్వయంతో బందోబస్తు నిర్వహించాలి


**- విజయవాడ నగర పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు**



**విజయవాడ క్రైం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ బందోబస్తు నిర్వహించాలని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో కీలకమైన మూలా నక్షత్రం రోజున అమ్మవారిని దర్శించుకోడానికి ముందురోజు రాత్రి నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అమ్మవారి దర్శనం అయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి, అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు దేవాలయానికి వస్తున్న దృష్ట్యా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన పటిష్ట బందోబస్తు ఏర్పాట్ల గురించి పోలీసులతో కూలంకుషంగా చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో సీపీ మాట్లాడుతూ చివరి ఐదు రోజుల్లో స్థానిక భక్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం నిమిత్తం వస్తారని, ఈ క్రమంలో ఏర్పాటు చేసిన హోల్డింగ్ ఏరియాల గురించి, అక్కడ భక్తుల కోసం ఏర్పాటు చేసే అవసరాలైన నీరు, పాలు, ఆహారం తదితరాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూడాలని ఆదేశించారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ భక్తులతో మర్యాదగా వ్యవహరిస్తూ సంయమనం పాటిస్తూ విధులు నిర్వహించేలా అధికారులు కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రొటీన్ బందోబస్తులా కాకుండా కొంత మనస్సు పెట్టి భక్తిశ్రద్ధలతో విధులు నిర్వహిస్తే భక్తుల మన్ననలతో పాటు అమ్మవారి ఆశీస్సులు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, దేవాలయ ఇఓ సేనానాయక్, ఎస్‌పిలు కెజివి సరిత, కె.శ్రీనివాసరావు, ఆనందరెడ్డి, ఎస్‌విడి ప్రసాద్, ఏడిసిపిలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

28-9Pg5.qxd:28-9Pg5.qxd 1/1/02 5:47 AM Page 1





పాల ఉత్పత్తి పెంచేందుకు రష్యా కొత్త టెక్నాలజీ

# ఆవుల మెదడులో న్యూరో ఇంప్లాంట్ల అమరిక

**మాస్కో, సెప్టెంబరు 27:** పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచే లక్ష్యంతో రష్యాకు చెందిన 'నీరీ' అనే సంస్థ సరికొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టింది. ఆవుల మెదడులో నేరుగా న్యూరో ఇంప్లాంట్లను (బ్రెయిన్ చిప్స్) అమర్చి, వాటి ద్వారా పాల దిగుబడిని నియంత్రించేందుకు ప్రయోగాలు ప్రారంభించింది. రష్యాలోని స్వెర్డ్‌లోవ్స్క్ ప్రాంతంలో ఇప్పటికే ఐదు ఆవులపై ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ప్రక్రియలో, ఆవు తల వెనుక భాగంలో ఒక స్టిమ్యులేటర్‌ను అమర్చి, దాని నుంచి వచ్చే ఎలక్ట్రోడ్లను మెదడులోని కీలక భాగాలకు అనుసంధానిస్తారు. ఈ చిప్స్ ద్వారా విద్యుత్ సంకేతాలను పంపి ఆవుల ఆకలి, ఒత్తిడి, పునరుత్పత్తి వ్యవస్థలను నియంత్రించవచ్చని నీరీ సంస్థ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉదాహరణకు, ఒక ఆవుకు ఆకలి మందగిస్తే, ఈ సిస్టమ్ ద్వారా మెదడును ఉత్తేజపరిచి తిరిగి ఆకలి పెరిగేలా చేయవచ్చు. శస్త్రచికిత్స సమయంలో ఆవులు స్పృహలోనే ఉన్నాయని, ప్రక్రియ తర్వాత ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా తిరిగి తమ పనుల్లో నిమగ్నమయ్యాయని తెలిందింది.వేదించింది. పాడి పరిశ్రమలో ఉత్పత్తిని పెంచడానికి ఉన్న మార్గాలన్నీ ఇప్పటికే వాడుకలో ఉన్నాయని, తమ న్యూరోఇంప్లాంట్ టెక్నాలజీ ఈ రంగంలో ఒక విప్లవాత్మక మార్పు తీసుకువస్తుందని నీరీ ఇన్వెస్టర్ అలెక్సీ మరిజా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ టెక్నాలజీతో తమకు మార్కెట్లో బలమైన పోటీనిచ్చే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ చిప్స్‌ను మెరుగుపరిచే పనిలో ఉన్నామని, త్వరలోనే వీటిని వాణిజ్యపరంగా మార్కెట్లోకి విడుదల చేస్తామని కంపెనీ తెలిపింది. అయితే, నీరీ సంస్థ ప్రయోగాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్టెప్పీ అగ్రికల్చరల్ హోల్డింగ్ జనరల్ డైరెక్టర్ ఆంద్రీ నెడుజ్కో ఈ టెక్నాలజీని విమర్శించారు. ఈ ఇంప్లాంట్ల వల్ల జంతువుల ఆరోగ్యానికి అనవసరమైన ముప్పు వాటిల్లుతుందని, పైగా వీటి ధర చాలా ఎక్కువగా ఉండటం వల్ల లాభదాయకం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఈ విమర్శలను నీరీ సంస్థ తోసిపుచ్చింది. తమ ఉత్పత్తుల ధరలను గణనీయంగా తగ్గించే మార్గాలను ఇప్పటికే గుర్తించామని, ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ ఆపరేటింగ్ రూమ్‌లలో ఇంప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని వివరించింది.



# పార్లమెంట్ స్టాండింగ్ కమిటీల పదవీ కాలం పొడిగింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పార్లమెంట్ స్టాండింగ్ కమిటీల పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం రెండేళ్లకు పొడిగించనుంది. బిల్లులు, విధాన విషయాలను మరింత క్షుణ్ణంగా, లోతుగా పరిశీలించేలా అధ్యయనం చేసేందుకు ప్రస్తుతమున్న ఏడాది పదవీకాలాన్ని రెండు సంవత్సరాలుకు పెంచాలని మోడీ ప్రభుత్వం పరిశీలిస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. ఆయా కమిటీల పదవీ కాలం ఈ నెలలో ముగుస్తున్నందున ఈ అంశాన్ని ప్రాధాన్యత ఏర్పడింది. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తన పార్టీతో విభేదాల నేపథ్యంలో మోడీ సర్కార్ చర్య రాజకీయంగా ప్రాధాన్యత సంతరించు కుంది. గత ఏడాది సెప్టెంబర్ 26న విదేశీ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ చైర్మన్ థరూర్ నియమితులైన విషయం తెలిసిందే. ప్రభుత్వ వర్గాల సమాచారం, చైర్మన్‌గా శశిథరూర్‌ను కొనసాగించడంతోపాటు, పదవీ కాలాన్ని రెండేళ్లకు పెంచనున్నారు. ప్రస్తుతం 24 స్టాండింగ్ కమిటీలున్నాయి. ఒక్కొక్క కమిటీలో 31 మంది సభ్యులు, వీరిలో లోక్‌సభ నుండి 21 మంది, రాజ్యసభ నుండి 10 మంది ఉన్నారు. ప్రతి కమిటీ ఒక నిర్దిష్ట మంత్రిత్వ శాఖ లేదా విభాగం కార్యకలాపాలు, బడ్జెట్‌లు, విధానాలను పర్యవేక్షిస్తుంది. ఈ కమిటీలను లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ నామినేట్ చేస్తారు. అయితే రాజకీయ పార్టీల నుండి వచ్చిన నామినేషన్ల ఆధారంగా సభ్యులను ఎంపిక చేస్తారు. ప్రతి సంవత్సరం స్టాండింగ్ కమిటీలను పునర్నిర్మిస్తారు. ప్యానెల్స్‌లో కొత్త సభ్యుల ప్రవేశం తరచుగా కొనసాగింపుకు అంతరాయంకలిగిస్తుంది. ఇటువంటి సవాళ్ల దృష్ట్యా బిల్లులు,నివేదికలు,సమస్యల లోతైన పరిశీలనకు వీలుగా కమిటీ పదవీకాలాన్ని పొడి గించాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# మాది అంతా హైబ్రిడ్ పాలన.. ఆర్మీ, పౌర పాలన చెరిసగం

## రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు

**కరాచి, సెప్టెంబరు 27:** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం, మానవ హక్కుల విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్, తమ దేశంలోని పాలనా వ్యవస్థను గట్టిగా సమర్థించుకుంది. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా మాట్లాడుతూ తమ దేశంలో సైన్యం, పౌర ప్రభుత్వం కలిసి పనిచేసే 'హైబ్రిడ్ మోడల్' పాలనను సమర్థించారు. అంతేకాకుండా అమెరికా పాలనా వ్యవస్థను 'డీప్ స్టేట్' అంటూ విమర్శించారు. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, ఆర్మీచీఫ్ ఆసిమ్‌మునీర్‌లో అమె రికాలో పర్యటించిన సందర్భంలో రక్షణ మంత్రి వ్యాఖ్యలుప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 'పాకిస్థాన్‌లో సైన్యం, పౌర నాయకులు అధికా రాన్ని పంచుకుంటారు. కానీ అసలైన అధికారం సైన్యం చేతిలోనే ఉంటుంది కదా? రక్షణ మంత్రిగా మీరు ఆర్మీ చీఫ్‌కు జవాబుదారీగా ఉంటారు. మీ కంటే ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ శక్తిమంతుడు కాదా?' అని మీడియా ప్రతినిధి మెహదీ హాసన్ సూటిగా ప్రశ్నించారు. ఈ వాదనను ఖ్వాజా ఆసిఫ్ తోసిపుచ్చారు. 'అలా ఏమీ లేదు. నేను రాజకీయ నేపథ్యం నుంచి వచ్చిన వాడిని' అని ఆయన బదులిచ్చారు. అమెరికాలో రక్షణ మంత్రి అక్కడి సైనిక జనరల్స్‌ను తొలగించే అధికారం కలిగి ఉంటారని, కానీ పాకిస్థాన్‌లో ఆ పరిస్థితి లేదని జర్నలిస్ట్ గుర్తు చేయగా అసిఫ్ ఘాటుగా స్పందించారు. "అమెరికాలో భిన్నమైన వ్యవస్థ ఉంది. దానిని 'డీప్ స్టేట్' అంటారు' అని ఆయన అన్నారు. పాకిస్థాన్‌లో అధికారం ఎవరి చేతిలో ఉందని పదేపదే ప్రశ్నించగా తమది 'హైబ్రిడ్' వ్యవస్థ అని అసిఫ్ సమాధానమిచ్చారు. దేశంలో నిర్ణయాలన్నీ ఏకాభిప్రాయంతోనే తీసుకుంటామని, ఒకరి మాటే చెల్లుబాటు కాదని ఆయన వివరించారు. దేశ ఆర్థిక, పాలనాపరమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఈ హైబ్రిడ్ విధానం ఒక ఆచరణాత్మక అవసరమని ఆయన గతంలోనూ అభిప్రాయపడ్డారు. దేశంలో సైన్యం ప్రభావం ఎక్కువగా కనిపించడానికి గత సైనిక పాలకులే కారణమని ఆయన పేర్కొన్నారు.

# ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టానికి ఎంట్రన్స్ విరుద్ధం



## సుప్రీం కోర్టును ఆశ్రయించిన 11 యేళ్ల బాలుడు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షల విధానాన్ని సవాలు చేస్తూ, ఓ 11 ఏళ్ల బాలుడు ఏకంగా సుప్రీంకోర్టు తలుపు తట్టాడు. ఢిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీఎం శ్రీ పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంట్రన్స్ టెస్ట్‌లు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ జన్మేశ్ సాగర్ అనే విద్యార్థి సర్వోన్నత న్యాయ స్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. వివరాల్లోకి వెళితే, ఢిల్లీ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం శ్రీ పాఠశాలల్లో 6, 7, 8 తరగతుల్లో ప్రవేశాలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ పరీక్షలు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం2009 స్ఫూర్తికి విరుద్ధమని జన్మేశ్ తన పిటిషన్‌లో స్పష్టం చేశాడు. తాను 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నానని, జులై 23న ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ మేరకు సెప్టెంబర్ 13న పరీక్ష కూడా రాశానని తెలిపాడు. అయితే, ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు ఎలాంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించరాదని విద్యాహక్కు చట్టం స్పష్టంగా చెబుతోందని పిటిషన్‌లో గుర్తుచేశాడు. ఈ ప్రవేశ పరీక్షల విధానం వల్ల పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేసి, పరీక్షలకు బదులుగా లాటరీ పద్ధతిలో ప్రవేశాలు కల్పించాలని కోరాడు. మరోవైపు, జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి 2020) ప్రకారం ఈ సీఎం శ్రీ పాఠశాలలను ప్రత్యేక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు దిల్లీ ప్రభుత్వం చెబుతోంది. అయినప్పటికీ, విద్యాహక్కు చట్టంలోని ప్రాథమిక నిబంధనలను ఈ పాఠశాలలు కూడా పాటించాల్సిందేనని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తున్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు త్వరలో విచారణ చేపట్టే అవకాశం ఉంది.

## గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేస్తున్నారా?

# ఈ పొరబాటు చేయొద్దు

**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** విదేశాల నుంచి వచ్చిన వారు అమెరికాలో శాశ్వత నివాసం పొందేందుకు గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటుంటారు. ఆ సమయంలో చేసే ఒక చిన్న పొరబాటు దరఖాస్తు తిరస్కరణకు దారి తీయొచ్చని అగ్రరాజ్య వలస సేవల విభాగం తాజాగా హెచ్చరిక చేసింది. అమెరికాలో శాశ్వత నివాసానికి ఉద్దేశించిన గ్రీన్‌కార్డు కోసం ఐ-485 దరఖాస్తును పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే అందులోని పార్ట్-9లో అడిగిన ప్రశ్నలకు చాలా మంది సమాధానాలు ఇవ్వడం లేదని వలసల విభాగం వెల్లడించింది. దాని వల్ల దరఖాస్తు తిరస్కరణకు గురికావచ్చని లేదా ఆ ప్రక్రియ ఆలస్యం కావొచ్చని హెచ్చరించింది. ఇమిగ్రేషన్ చట్టాల ప్రకారం అమెరికా యేటా 2,26,000 ఫ్యామిలీ ప్రిఫరెన్స్, 1,40,000 ఉపాధి ఆధారిత గ్రీన్‌కార్డులను జారీచేసేందుకు వీలుంటుంది. గ్రీన్‌కార్డు పొందే ప్రక్రియలో ఐ-485 దరఖాస్తుకు ఆమోదం లభించడం అత్యంత కీలకమైనదిగా భావిస్తారు. ఒక కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది. అలాగే చట్టపరంగా అమెరికాకు వచ్చామని నిరూపించే పత్రాలు, జనన ధ్రువీకరణ పత్రం, వైద్య పరీక్షల రికార్డులు సమర్పించాల్సి ఉంటుంది.



**అక్టోబరు 20 నుంచి గ్రీన్‌కార్డు టెస్టింగ్‌లో మార్పులు:** ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసలకు సంబంధించిన విధానాల్లో మార్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో గ్రీన్ కార్డులు పొందాలనుకునేవారిని పరీక్షించే ప్రక్రియలో మార్పులు ఉంటాయని, అక్టోబరు 20నుంచి అవి అమలులోకి వస్తాయని అమెరికా ప్రభుత్వం తాజాగా నోటిఫై చేసింది. కొన్ని అదనపు అంశాలను పరిగణనలోకి తీసుకోనుంది. 'అమెరికా విలువలను పూర్తిగా స్వీకరించేవారికి మాత్రమే గ్రీన్‌కార్డును కేటాయించాలన్నదే మా విధానం. దానిని నిర్ధారించేందుకే ఈ మార్పులు' అని యుఎస్‌సిఐఎస్ ప్రతినిధి వెల్లడించారు. యుఎస్ చరిత్ర, ప్రభుత్వం గురించి దరఖాస్తుదారుడి అవగాహనను పరీక్షిస్తారు. సరైన నైతిక ప్రవర్తన కలిగి ఉన్నారా? అని టెస్ట్ చేయనున్నారు. మొత్తం 20 ప్రశ్నల్లో 12 ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

## మరణించిన వ్యక్తుల ఖాతాల సెటిల్‌మెంట్

# 15రోజుల్లోపు చేయాల్సిందే..

## వాణిజ్యబ్యాంకులకు ఆర్బీఐ ఆదేశాలు



**ముంబయి, సెప్టెంబరు 27:** మరణించిన వారి ఖాతాలను 15 రోజుల్లోనే సెటిల్‌చేయాలని ఆర్‌బిఐ కొత్త ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుతం దేశంలోని వాణిజ్యబ్యాంకుల్లోను, ప్రైవేటు బ్యాంకుల్లోను మరణించిన వ్యక్తుల పేరిట ఉన్న ఖాతాల్లో సొమ్మును వారి వారసులుగా సూచించినవారికి లేదా సంరక్షకులకు తగిన ఆధారపత్రాలుచూపించి బదలాయించడం వస్తోంది. ఇపుడు అదే లావాదేవీని 15 రోజుల్లోపు పూర్తిచేయాలని సూచించింది. 15 లక్షలవరకూ ఉన్న డిపాజిట్లను వారి నామినీలకు సులువైన పద్ధతిలో బదలాయించాలి. సహకార బ్యాంకులకు అయితే ఈపరిమితిని రూ.5 లక్షలకు మాత్రమేనిర్ణయించింది. డిపాజిట్లు, సేవింగ్స్ ఖాతాలు, డిపాజిట్ లాకర్లు, సేఫ్ కస్టడీలో ఉన్న ఆభరణాలను నిర్దిష్టమైన మార్గదర్శకాలను అనుసరించి జాప్యం నివారిస్తూ బదిలీ చేయాలని సూచించింది. ఏకీకృత డాక్యుమెంటేషన్‌ను ఈసారి సూచించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంముగింపునుంచే ఈ సూత్రాలు అమలుకావాలనిసూచించింది. నామినీ లేకుండా ఉన్న డిపాజిట్లు సర్వైవర్‌షిప్ క్లాజ్ లేదా విల్లు, వంటివి కోర్టు ఆర్డర్లు లేని పక్షంలో బ్యాంకులు ఈక్లెయిమ్‌లను డెత్ సర్టిఫికేట్; క్లెయిమ్ వ్యక్తి అధీకృత గుర్తింపు తోపాటు ఇండెమ్నిటి బాండ్, ఇతర వారసులుంటే నిరభ్యంతర ధృవీకరణ పత్రాలు అందచేయాల్సి ఉంటుంది. వారసత్వ సర్టిఫికేట్ లేదా స్వతంత్ర వ్యక్తి డిక్లరేషన్ ఉండాలని సూచించింది. బ్యాంకులు థర్డ్‌పార్టీ స్యూరిటీ బాండ్లను ఎట్టిపరిస్థితుల్లోను అనుమతించకూడదని సూచించింది. అన్ని డిపాజిట్లు అందుకున్న తర్వాత వాణిజ్య బ్యాంకులు,సహకార ప్రైవేటు బ్యాంకులు మొత్తం 15రోజుల్లోపు సెటిల్‌చేయాలని ఆదేశించింది. ఇక లాకర్లు, సేఫ్‌కస్టడీలో ఉన్న ఆభరణాలకు సంబంధించి బ్యాంకులు క్లెయిమ్‌చేసే వ్యక్తులను సంప్రదించి 15రోజుల్లోపు పరిష్కరించాలని సూచించింది. జాప్యం జరిగితే బ్యాంక్‌రేట్ ప్రకారం సాలీనా నాలుగుశాతం చొప్పున డిపాజిట్లకు చెల్లించాలి. రోజుకు ఐదువేల రూపాయలు లాకర్లు,సేఫ్‌కస్టడీ ఉత్పత్తులపైనా చెల్లించాలి. బ్యాంకులు 2026 మార్చి 31కంటే ముందే ఈ మార్గదర్శకాలు వెంటనే అమలుకు తీసుకురావాలనిసూచించింది.

# దక్షిణ అమెరికాకు రాహుల్ గాంధీ

## బ్రెజిల్, కొలంబియా దేశాలలో పర్యటన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ దక్షిణ అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఆయన నాలుగు దేశాలలోని రాజకీయ నాయకులు, యూనివర్శిటీ విద్యార్థులు, వ్యాపార దిగ్గజాలతో సమావేశం కానున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మీడియా వ్యవహారాల ఇన్‌చార్జి పవన్ ఖేరా తన 'ఎక్స్' ఖాతాలో వెల్లడించారు. కాంగ్రెస్ వర్గాల ప్రకారం, రాహుల్ గాంధీ బ్రెజిల్, కొలంబియాలో పర్యటిస్తారు. ఆయా ప్రాంతాల్లోని యూనివర్శిటీ విద్యార్థులతో సమావేశమవుతారు. ఆయా దేశాల అధ్యక్షులు, సీనియర్ నేతలతో భేటీ అయి, ప్రజాస్వామ్య, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం తదితర అంశాలపై చర్చించనున్నారు. అమెరికా సుంకాల నేపథ్యంలో భారత్ వాణిజ్యం, భాగస్వామ్యాల



ను వైవిధ్యపరచడానికి ప్రయత్నిస్తున్నందున అవకాశాలను అన్వేషించడానికి రాహుల్ గాంధీ పారిశ్రామిక వేత్తలతోనూ సమావేశం కానున్నారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. భారత్ సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే వాణిజ్యం, సాంకేతికత, పరస్పర సహకారం తదితర వాటికి రాహుల్ పర్యటన కొత్త మార్గాలను తెరుస్తుందని పార్టీ అభిప్రాయపడింది.

# మీ కంపెనీలో ఆమెను వెంటనే తీసేయండి..

## లీసా మొనాకోపై మైక్రోసాఫ్ట్‌కు ట్రంప్ ఆదేశం



**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. ఆ సంస్థలో గ్లోబల్ అఫైర్స్ హెడ్‌గా పనిచేస్తున్న లీసా మొనాకోను తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లీసా మొనాకో ఒక అవినీతి పరురాలని, ఆమె అమెరికా జాతీయ భద్రతకు పెను ముప్పు అని ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వం నుంచి మైక్రోసాఫ్ట్ కీలక కాంట్రాక్టులు పొందుతోంది. అలాంటి సంస్థలో ఉన్న లీసాకు అత్యంత సున్నితమైన సమాచారం అందుబాటులో ఉంటుంది. ఆమెను అస్సలు నమ్మలేమని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతేకాకుండా, తాను ఇప్పటికే మొనాకోకు ఉన్న భద్రతా అనుమతులను రద్దు చేశానని, ప్రభుత్వ కార్యాలయాల్లోకి ఆమె ప్రవేశాన్ని నిషేధించానని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది మే నెలలోనే లీసా మొనాకో మైక్రోసాఫ్ట్‌లో చేరారు. అంతకు ముందు ఆమె జో బైడెన్ ప్రభుత్వంలో 39వ డిప్యూటీ అటార్నీ జనరల్‌గా అటార్నీ జనరల్ మెరిక్ గార్లాండ్ కింద పనిచేశారు. బైడెన్ యంత్రాంగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించడమే ప్రస్తుతం ట్రంప్ ఆగ్రహానికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# వలసలకట్టడికి బ్రిటన్‌లో కొత్త డిజిటల్ ఐడి స్కీం



**లండన్,సెప్టెంబరు 27:** యూకే ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ అక్రమ వలసలను అరికట్టడానికి కొత్తప్రక్రియను ప్రారంభిస్తున్నారు. జాతీయ పౌరులతో పాటు దేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఉచితంగా డిజిటల్ ఐడీ పథకాన్ని ప్రవేశ పెట్టనున్నారు. ఈ కొత్త గుర్తింపు కార్డు ఫోన్లలో డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుంది. ఈచర్య అక్రమవలసలను అడ్డుకో వడంతోపాటు పన్ను పరిధిలోకిరాని ఆర్థిక కార్యకలాపాలు కూడా తగ్గిస్తుందని వెల్లడించింది. ఇది ఆరోగ్య, శిశు సంక్షేమ పథకాలతో పాటు ఇతర సేవలను ప్రజలకు మరింత సులభతరం చేయనుంది. ఈఐడీని అన్నిసందర్భాల్లో చూపించాల్సిన అవసరంఉండదని స్పష్టం చేసింది.

# 'అనంత శస్త్ర' క్షిపణుల కొనుగోలుకు టెండర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పాకిస్తాన్, చైనా సరిహద్దుల వెంట రక్షణ స్వావలంబన, భద్రత పెంపుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే దిశగా భారత్ సైన్యం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనంత శస్త్ర ఉపరితలం నుండి గగనతలానికి (సర్ఫేస్ టు ఎయిర్) ప్రయోగించే క్షి పణి వ్యవస్థల కోసం 56 రెజిమెంట్ల కొనుగోలుకు టెండర్ జారీ చేసింది. ఈ వ్యవస్థలు పాకిస్థాన్, చైనా సరిహద్దుల వద్ద వైమానిక రక్షణను మరింత బలోపేతం చేయ నున్నాయి. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ 'అనంత శస్త్ర' క్షి పణి వ్యవస్థను అభివృద్ధి చేసింది. దీనిని కొనుగోలు చేసేందుకు సైన్యం ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)కు టెండర్ జారీ చేసినట్టు రక్షణ అధికారులు తెలిపారు. ఈ క్షి పణి వ్యవస్థను గతంలో క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ వ్యవస్థగా పిలిచేవారని చెప్పారు. ఈ ప్రాజెక్టు దాదాపు రూ.30 వేల కోట్ల విలువ కలిగి ఉంటుందన్నారు. భారత సైన్యంలోని ఆర్మీ, ఎయిర్ డిఫెన్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. గత మే నెలలో జరిగిన ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ కొనుగోలు మండలి ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం తెలిపింది. ఆమో దం లభించిన తర్వాత, ఈ 'అనంత శస్త్ర' వ్యవస్థలు పాకిస్థాన్, చైనా సరిహద్దు ప్రాంతాల్లో మోహరించనున్నారు.

## వారాంతపు నాయకుడిని కాదు: ఉదయనిధి స్టాలిన్

**చెన్నై, సెప్టెంబరు 27:** తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తమిళ స్టార్ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపకుడు విజయ్‌పై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. తానేమీ ఇతర నేతల్లా వారాంతపు రాజకీయ నాయకుడిని కాదంటూ విజయ్‌ని ఉద్దేశిస్తూ పరోక్ష వ్యాఖ్యలు చేశారు.



కాగా విజయ్ ప్రతి శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేను వారంలో దాదాపు ఐదు రోజులు అధికారిక పర్యటనలతో బిజీగా ఉంటాను. ఆదివారాల్లో కూడా పర్యటిస్తాను. కొందరిలా శనివారాల్లో మాత్రమే బయటకు వచ్చే నాయకుడిని కాదని అన్నారు.

# సంక్షిప్తంగా..

## బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ వచ్చేనెల భారత్ రాక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ వచ్చే నెల రెండో వారంలో భారత్‌లో తన తొలి అధికారిక పర్యటన చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ యేడాది జూలైలో రెండు దేశాలు చారిత్రాత్మక సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం (సెటా)పై సంతకం చేసిన తర్వాత ఈ పర్యటన జరుగుతోంది. మూడేళ్లకుపైగా చర్చలు సాగిన దరిమిలా కుదిరిన ఈ ఒప్పందంలో భారత్-యుకె మధ్య ద్వైపా క్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 120 అమెరికా బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పందం 2026 నుంచి అమలులోకి వస్తుందని భావిస్తున్నారు. బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ తన పర్యటనలో ప్రధాని మోడీతో వాణిజ్యం, సాంకేతిక, రక్షణ రంగాలపై చర్చించనున్నారు. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఇరు దేశాలు ముందడుగు వేస్తున్నాయి.

## అరాచకాలకు పాల్పడితే ఉపేక్షించం: సిఎం యోగి

**లక్నో, సెప్టెంబరు 27 :** ఉత్తరప్రదేశ్‌లో పలువురు 'ఐ లవ్ మహమ్మద్' ఆందోళనల పేరుతో హింసాత్మక ఘటనలకు పాల్పడుతుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరాచకాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని పరోక్ష హెచ్చరికలు చేశారు. తాము అందరినీ గౌరవిస్తామని, కానీ అమాయక పౌరులను ఇబ్బందులకు గురిచేసే వాళ్లను క్షమించబోమని వార్నింగ్ ఇచ్చారు. అరాచకం ఆమోదయోగ్యం కాదు. మేం అందరినీ గౌరవిస్తాం. మేం అందరికీ భద్రత కల్పిస్తాం. కానీ కొందరు భద్రతకు భంగం కలిగించే సాహసం చేస్తున్నారు. అమాయక పౌరులపై దాడులకు



పాల్పడుతున్నారు. అలాంటి వారిపై రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా తగిన చర్యలు తీసుకుంటాం అని యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు. పండుగలు, సంబరాల సందర్భంగా సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టడం మంచి పద్ధతి కాదని యోగి అన్నారు.

## బాక్సర్ మేరీకోమ్ ఇంట్లో విలువైన వస్తువులు చోరీ

**ఫరీదాబాద్(హర్యానా), సెప్టెంబరు 27:** భారత ఒలింపిక్ మెడలిస్టు బాక్సర్ మేరీకోమ్ ఇంట్లో దొంగతనం జరిగింది. తనకు ఫరీదాబాద్‌లో ఉన్న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ దొంగతనం జరిగిందని ఆమె పోలీసులకు ఫిరాయదు చేసింది. టివి ఇతర విలువైన వస్తువులు తస్కరించుకుపోయారని ఆమె చెప్పింది. తాను ప్రస్తుతం ఆ ఇంట్లో లేనని, తనవాళ్లు కూడా ఎవరూలేని సమయం చూసి దొంగతనం చేసారని, సిసిటివి ఫుటేజ్‌లో దొంగతలు టివి ఇతర వస్తువులు తీసుకుపోతున్నట్లు కనిపించిందన్నారు. నా ఇంటికి పొరుగుననే ఉన్న వారు మొత్తం సమాచారం ఇచ్చారని ఈనెల 24వ తేదీ ఈదొంగతనం జరిగిందని పోలీ సులకు ఫిర్యాదు చేసారు. ఆరుసార్లు ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ టైటిల్ కైవసం చేసుకన్న మేరీకోమ్ మొట్ట మొదటి భారత మహిళా బాక్సర్‌గా నిలిచింది. ఐదుసార్లు ఆసియా ఛాంపియన్‌గాను 2014 ఏసియన్ గేమ్స్‌లో మొదటిసారి గోల్డ్ మెడల్ సాధించింది. 2012 ఒలింపిక్స్‌లో రజతపతకం సాధించిన ఈమెను 18 ఏళ్ల వయసులోనే ఆమె అమెరికా పెన్సిల్వేనియా ప్రాంతంలోని స్క్రాంటన్‌లో జరిగిన ప్రపంచ మీట్‌కు హాజరయింది.

## వాంగ్‌చుక్‌కు పాక్‌తో సంబంధాలు: లడఖ్ డిజిపి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** లద్దాఖ్‌లో హింసను రెచ్చగొట్టారన్న ఆరోపణలతో సోనమ్ వాంగ్ చుక్‌ను పోలీసులు నిన్న అరెస్టు జోధ్‌పుర్ సెంట్రల్ జైలుకు తరలించారు. ఆయన అరెస్ట్ నేపథ్యంలో తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వాంగ్‌చుక్‌కు దాయాది పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు పాక్‌తో పాటు మన పొరుగుదేశం బంగ్లాదేశ్‌ను కూడా ఆయన సందర్శించినట్లు లద్దాఖ్ డిజిపి ఎస్‌డి సింగ్ జామ్వాల్ తెలిపారు. లేహ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిజిపి మాట్లాడుతూ పాక్‌కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారి ఒకరితో వాంగ్‌చుక్ సం



బంధాలు ఉన్నట్లు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని వివరించారు. అంతేకాదు పాక్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి వాంగ్‌చుక్ హాజరైనట్లు కూడా తేలింది.

28-09pg6exHMNWJQE.qxd:28-09pg6exHMNWJQE.qxd 1/1/02 5:52 AM Page 1



## ఎన్నికల హామీలపై వెనకడుగు లేదు



**సచివాలయం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ఇచ్చిన అభివృద్ధి, సంక్షేమ హామీల అమలు, విజన్ 2047 లక్ష్యాలతో కూటమి ప్రభుత్వం పాలన దూసుకెళ్తున్నదని తిరువూరు ఎమ్మెల్యే కె.శ్రీనివాస్ అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ... శాసనసభ సమావేశాల్లో రోజుకొక కీలక అంశాలపై సవివరంగా ముఖ్యమంత్రి మాట్లాడడం హర్షించదగ్గ విషయమన్నారు. మొదటిసారి ఎమ్మెల్యేలమైన తమకే కాదు అనుభవం ఉన్న వారికి కూడా వారెవ్వరికీ అవగాహన పై ఆశ్చర్యకరంగా ఉంది. ఇంకో వైపు బురద చల్లడమే లక్ష్యంగా కూటమిని రెచ్చగొట్టడమే లక్ష్యంగా జగన్మోహనరెడ్డి పెట్టుకుంటున్నట్లు ఉన్నారు. ఎక్కడో బెంగళూరు లేదా తాడేపల్లిలో కూర్చొని చెప్పకుండా శాసనసభకు రావాలి, ఇదిలా ఉంటే, శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు కూటమిని రెచ్చగొట్టాలి, చర్చ జరగకుండా మళ్లించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఉన్నారు. ఒక ముఖ్యమంత్రిని కుప్పం ఎమ్మెల్యే అని ఎంఎల్సీ రమేష్ యాదవ్ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. జగన్మోహనరెడ్డికి పులివెందుల ఎమ్మెల్యే అనే హోదా తప్పితే ఏమీ లేదు. ఆయనను పులివెందుల ఎమ్మెల్యే అనడంలో ఏ తప్పులేదు. ఒక సభా నాయకుణ్ణి ఇలా అవమానకరంగా మాట్లాడడం సరికాదు. మొన్న వ్యవసాయ రంగంపై సీఎం మాట్లాడినప్పుడు వ్యవసాయంపై ఆయన లోతైన అవగాహన చూసి ఆశ్చర్యపోయాము. సభ అయిపోయిన తర్వాత పవన్ కల్యాణ్ తమతో మాట్లాడుతూ... ఆయనని ఐటి మ్యాన్ అని అంటారు గానీ ఆయన వ్యవసాయ రంగంలో చేసిన సేవలకు అంత గుర్తింపు రాలేదు అని అన్నారు.

## జిఎస్‌టి తగ్గింపు ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన

**విజయవాడ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) తగ్గింపు ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చేపడుతున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. దసరా నుంచి దీపావళి వరకూ నెల రోజుల పాటు జిఎస్‌టిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. తేదీల వారీ కార్యాచరణను వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ బాబు.ఎ వివరించారు.

### డయేరియా వ్యాప్తిపై చర్యలు

డయేరియా, జీర్ణశయాంతర (జిఐ) వ్యాధులు వ్యాప్తి కాకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. డయేరియా, జీర్ణశయాంతర వంటి కేసులు నమోదైన వెంటనే ఆయా ప్రాంతాలను పూర్తి కంటైన్మెంట్ చేసి, ఫుడ్ స్టాల్స్‌ను నిలిపివేయాలన్నారు. మంచినీటి పైపులైన్ల లీకేజీలను పూర్తిగా నియంత్రించాలని సూచించారు. ఇటీవల గుంటూరు, విజయవాడల్లో డయేరియా వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యేల గళం

## శాసనసభ సమావేశాలు

● రసవత్తరంగా క్వశ్చన్, జీరో అవర్లు ● నియోజకవర్గ సమస్యలు ప్రస్తావన ● మంత్రుల సమాధానాలు



**విజయవాడ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో రసవత్తరంగా క్వశ్చన్, జీరో అవర్లు కొనసాగాయి. వర్షాకాల సమావేశాలు శనివారం చివరి రోజు కావడం తో అత్యధికంగా ఎమ్మెల్యేలకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు సభలో మాట్లాడుకునేందుకు అవకాశం కల్పించారు. కోనసీమ ప్రాంతాల్లోని తీర ప్రాంత నియోజక వర్గాలు ఓఎన్జీసీ, గెయిల్ కార్యకలాపాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తెలిపారు. శాసనసభ జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ 60 పంచాయితీల్లో భూగర్భ జలాలు ఉప్పుగా మారాయన్నారు. భూమి కుంగుతోంది. డ్రైన్లు పొంగుతున్నాయి. కొబ్బరిచెట్లు చనిపోతున్నాయని పేర్కొన్నారు. ఆయా సంస్థలు పట్టించుకోవడం లేదని, సిఎస్ఆర్ నిధులు రూ.కోట్ల కూడా జిల్లాలో ఖర్చుపెట్టే పరిస్థితి లేదని తెలిపారు. ప్రభుత్వం శాస్త్రీయ అధ్యయనంతో వీటిని అరికట్టాలని కోరారు. పి.గన్నవరం, రాజోలు, అమలాపురం నియోజక వర్గాల్లో ఓఎన్జీసీ, గెయిల్ డ్రిల్లింగ్ వల్ల భూగర్భ జలాలు కలుషితమై రోగాలు వస్తున్నాయని ఎమ్మెల్యే గిడ్డి సత్యన్నారాయణ తెలిపారు. భారీ వాహనాలతో రోడ్లు వంతెనలు దెబ్బతిన్నట్లు చెప్పారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని, గ్యాస్ తవ్వకాలపై ఒక పాలసీ తయారు చేసి నూతన చేయాలని కోరారు. భూమి కుంగుతోందనే అంశంపై సాంకేతిక అధ్యయనం ఏమైనా చేశారా? లేదా? లేనిపక్షంలో అధ్యయనం కోసం ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

పి.గన్నవరం జనసేన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గెయిల్, ఓఎన్జీసి గ్యాస్ లీకేజీ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కంపెనీల వల్ల స్థానిక ప్రజలకు ఎటువంటి ఉపయోగమూ లేదని, ప్రమాదాల్లో మాత్రం చనిపోతున్నారని అన్నారు. 2014లో గ్యాస్ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామని గెయిల్ ప్రకటించిందని, ఇప్పటి వరకూ ఉద్యోగ అవకాశాలు ఇవ్వలేదని తెలిపారు. అలాగే స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. వీటిపై మంత్రి బిసి జనార్దనరెడ్డి మాట్లాడుతూ పి.గన్నవరంలో తాటిపాక ఏడుగురు ఉద్యోగులు ఉంటే వారిలో ఆరుగురు ఎపికి చెందిన వారేనన్నారు. కోనసీమ తాటిపాకలో 67 మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు ఉన్నారని, వారందరూ కూడా ఏపీ వారేనని, స్థానికులకే ఉద్యోగాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్ర రామాంజనేయులు మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో 18 గ్రామాలు కలిపారని, వాటిల్లో సదుపాయాలు కల్పన లేదని వివరించారు. మంచినీరు సదుపాయం కల్పించాల్సి ఉందని చెప్పారు. ఇక్కడ సదుపాయాల కోసం అమృత్ ఫేజ్1 కింద 22 కోట్లు, ఫేజ్2 కింద రూ.33 కోట్లు మొత్తం రూ.55 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించామని వివరించారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ అమృత్‌లో రూ.33.50 కోట్లతో పనులు చేపడతామని అన్నారు. డిసెంబర్ 31లోపల పూర్తి చేస్తామని చెప్పారు.

తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకులో వేసవిలో మంచినీటి సమస్య ఉందని, అమృత్‌లో భాగంగా గోదావరి గ్రిడ్‌లో పనులు చేపట్టేందుకు రూ.118 కోట్లకు అనుమతి వచ్చిందని అన్నారు. దీనిపై టెండర్లు ఇప్పటి వరకూ పూర్తి కాలేదని పేర్కొన్నారు. గోదావరి గ్రిడ్ ప్రాజెక్టు పనులు ఒక ఏజెన్సీకి ఇస్తున్నారా వేర్వేరు ఏజెన్సీలకు ఇస్తున్నారా తెలపాలని కోరారు. ఈ పనుల వల్ల మున్సిపాలిటీ మీద ఎటువంటి భారం పడుతుందో కూడా చెప్పాలని కోరారు. మున్సిపాలిటీ నుండి ఏమైనా చెల్లించాల్సి ఉంటుందా అనే విషయాన్ని స్పష్టం చేయాలన్నారు. దీనిపై మున్సిపల్ మంత్రి నారాయణ మాట్లాడుతూ తణుకు, నిడదవోలు, నర్సాపురం, భీమవరం, ఆకివీడు మంచినీటి సరఫరా అమృత్2లో పెట్టామని అన్నారు. తణుకులో రావాలరేకు రూ.38 కోట్లు, 65 కిలోమీటర్ల పైపులైన్లు, 4009 ఇళ్లకు కనెక్షన్లకు రూ.80.11 కోట్లు ఖర్చవుతాయని తెలిపారు. దీనిపై కేబినెట్‌లో ఆమోదించి 2027 నాటికి పూర్తి చేస్తామని అన్నారు. పనుల అనంతరం రోజూ ఉన్న ఆపరేషన్ చేస్తామని అన్నారు. రాబోయే 30 సంవత్సరాలకు ప్రజల పెరుగుదలను అంచనా బట్టి ఎస్టిమేషన్లు వేస్తామని వివరించారు. అలాగే ప్రస్తుతం మనిషికి 75 లీటర్లు సరఫరా చేస్తున్నామని, భవిష్యత్‌లో 135 లీటర్ల నీటిని సరఫరా చేసేలా చూస్తామని తెలిపారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో నవోదయ స్కూలు నిర్మించాలని కోరారు.

అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో ఐదు నియోజకవర్గాలు వెనుకబడి ఉన్నాయని, వాటిల్లో మూడు అసెంబ్లీలూ ఎస్‌సి రిజర్వుడు అన్నారు. అక్కడ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మచిలీపట్నం, కెఆర్‌పురం, అనపర్తి పాలిటెక్నిక్‌కు అనుమతి వచ్చినా గత ప్రభుత్వం భూములు ఇవ్వలేదని, సొంత భవనాలూ లేవని తెలిపారు. వీటిని బడ్జెట్, ఎంపిలాడ్స్, సిఎస్‌ఆర్ ద్వారా భవనాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నవోదయ స్కూళ్ల అంశం కేంద్రం పరిధిలో ఉందని, దీనిపై కేంద్ర మంత్రితో మాట్లాడి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కోనసీమలోనూ డిగ్రీ కళాశాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. పాలిటెక్నిక్ ఏర్పాటుపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అయితే పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం 70 శాతం మాత్రమే ఉందని, మార్కెట్ అనుబంధం కోర్సులు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, దీనివల్ల ప్రవేశాలు పెరుగుతాయని తెలిపారు.

పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో కోర్టులకు శాశ్వత భవనం లేదని, ఆర్‌అండ్‌బి భవనంలో నడుపుతున్నారని, అది కూడా శిథిలమైందని అన్నారు. రికార్డులు భద్రపరిచే చోట కూడా ఇబ్బందిగా ఉందని చెప్పారు.

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు మాట్లాడుతూ యూనివర్శిటీలను రాజకీయ పునారావాస కేంద్రాలుగా మార్చారని తెలిపారు. ఎస్‌వి యూనివర్శిటీ విసి రామకృష్ణారెడ్డి అరాచకాలకు దిగి బెదిరింపులకు దిగారని అన్నారు. కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు చేశారని అన్నారు. 100 కంప్యూటర్లు చోరీ అయితే ఫిర్యాదుపై ఎటువంటి చర్యలూ లేవని తెలిపారు. విసి వాహనాలను విహారయాత్రకు వాడుకున్నారని వివరించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ అన్ని అంశాలపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా నేషనల్ లా స్కూల్సు ఏర్పాటు చేస్తున్నారని, అమరావతిలోనూ ఒక లా స్కూలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆదోని బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి తదితరులు పలు అంశాలను లేవనెత్తారు. నేటి సభలో ఉప సభాపతి కనుమూరి రామకృష్ణంరాజు ఆయా సందర్భాల్లో సభ్యులను చలోక్తులతో నవ్వించారు.

## వైసిపి అధికారంలోకి రావాలంటే
# గ్రామ కమిటీలదే పూర్తి బాధ్యత

మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**సదుం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే గ్రామ కమిటీలదే పూర్తి బాధ్యత అని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం చిత్తూరు జిల్లా సదుం మండలం ఎర్రాతివారిపల్లెలో వైసిపి పుంగనూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్నారు. అదేవిధంగా గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ వారు చేసిన దౌర్జన్యాలు, అక్రమాలపై పార్టీ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అందులో నమోదు చేయాలని చెప్పారు. అధికారంలోకి వచ్చాక వాటన్నిటిపై విచారణ జరిపిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీపైన రాష్ట్రంలో వ్యతిరేకత ఉందని చెప్పారు. రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డిని అక్రమ కేసులో ఇరికించారన్నారు. మిథున్ రెడ్డి జైలు నుంచి వచ్చాక విజయవాడ నుంచి పార్టీ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటూ వారితోనే రాబోయే ప్రభుత్వం నడుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల నియోజకవర్గ సమన్వయకర్తలు భూమన కరుణాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ మంత్రి నారాయణస్వామి, మాజీ ఎంపీ ఎన్ రెడ్డప్ప, వైసిపి రాష్ట్ర కార్యదర్శులు పెద్దిరెడ్డి, కృష్ణమూర్తి, కొండవీటి నాగభూషణం, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, తితిదే మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్, వైఎస్ఆర్సిపి పుంగనూరు నియోజకవర్గం సమన్వయకర్తలు అనీషా రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కళ్యాణ్ భరత్, వైసిపి సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల మరణానంతరం ప్రయోజనం
# రూ.9 లక్షలకు పెంపు

● వైద్య సహాయం రూ.2.50 లక్షలకు పెంపు

● అక్టోబర్ 1 నుండే అమలు ● రాష్ట్ర బార్ కౌన్సిల్ తీర్మానం

**విజయవాడ క్రైం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** న్యాయవాదుల మరణానంతరం వారి వారసులకిచ్చే ప్రయోజనాలను రూ.6 లక్షల నుండి 9 లక్షలకు పెంచుతూ ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి అధ్యక్షతన శనివారం సమావేశమైంది. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా న్యాయవాదులకు సంబంధించిన సంక్షేమ ప్రయోజనాలను పెంచుతూ తీర్మానం చేశారు. ఈ ప్రయోజనాలు అకో ్టబరు 1 నుండి అమల్లోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. వైద్య సహాయం గతంలో ఉన్న లక్షా 50 వేల నుండి రూ.2,50లక్షలకు పెంచుతూ తీర్మానం చేసింది. వీటిని న్యాయవాదులకు, వారి జీవిత భాగస్వాములకు చెల్లిస్తారని తెలిపారు. అదనంగా బార్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని న్యాయవాదులకు దేశంలోనే అత్యధిక స్థాయిలో సంక్షేమ సాయం అందచేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. వీటిలో న్యాయవాదుల మరణానంతర ప్రయోజనం రూ.9 లక్షలకు, వైద్య సహాయం 2.50లక్షలకు, రాష్ట్ర ప్రభుత్వ మాచింగ్ గ్రాంట్ రూ.4 లక్షలకు, ప్రమాదవశాత్తు మరణం జరిగితే రూ.5 లక్షలను బార్ కౌన్సిల్ నిధుల నుండి చెల్లిస్తారు. మొత్తం కలిపి రూ.20.50 లక్షల సంక్షేమ ప్రయోజనాలు న్యాయవాదుల సమాజానికి అందుబాటులోకి రానున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా దేశంలోనే ఏ ఇతర బార్ కౌన్సిల్ తన న్యాయవాదులకు ఇంతటి విశాలమైన ఆర్థిక సహాయం అందించడం లేదని బార్ కౌన్సిల్ అధ్యక్షులు నల్లాది ద్వారకానాథ్‌రెడ్డి పేర్కొన్నారు.

## భారత్ ప్రపంచానికి మార్కెట్ కాదు
# విశ్వానికే మాస్టర్

బిఎస్ఎన్ఎల్ రజతోత్సవంలో కేంద్ర మంత్రి పెమ్మసాని



**విజయవాడ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాచార సాంకేతిక వ్యవస్థలో ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు అద్భుత ఫలితాలను సాధిస్తున్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు విజయవాడలో బిఎస్ఎన్ఎల్ రజతోత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. బిఎస్ఎన్ఎల్ ప్రారంభంలో చాలా అద్భుతంగా తన సేవలను అందించిందని, అలాంటి బిఎస్ఎన్ఎల్ సంస్థను 2004-14 మధ్య కాలంలో 2జి స్కామ్స్‌తో బిఎస్ఎన్ఎల్ సంస్థ నష్టాల బారిన పడిందన్నారు. 2014 తర్వాత ప్రధాని నరేంద్ర మోడి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక ప్రణాళిక బద్ధంగా దేశాన్ని డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి వ్యూహాత్మక కార్యక్రమాలతో అనేక మైలురాళ్లను దాటడమే కాకుండా బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వ వైభవం తీసుకురావటానికి దోహదపడ్డాయన్నారు.

ప్రపంచంలోని 197 దేశాల్లో 4జీ టెక్నాలజీని స్వీడన్, ఫిన్లాండ్, చైనా, సౌత్ కొరియా లాంటి నాలుగు దేశాల్లో మాత్రమే మొబైల్ ఎక్విప్ మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ చేస్తుండగా మనది ఐదవ దేశం కాగా నాయకుల దృఢ సంకల్పంతోనే ఇది సాధ్యమైందన్నారు. 10 నెలల్లో లక్ష టవర్లు ప్రారంభించేలా చర్యలు చేపడతామన్నారు. బిఎస్ఎన్ఎల్ కూడా టవర్ల సంఖ్య పెంచడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. అలాగే బిఎస్ఎన్ఎల్‌ని మళ్ళీ లాభాల బాటలోకి తీసుకొస్తామని, భారత్ ప్రపంచానికి మార్కెట్ కాదు మనమే మాస్టర్లుగా అవ్వబోతున్నామని, భారత దేశమంటే ప్రవాహంలో కలిసే ఒక జలధార కాదు, ప్రవాహాన్ని మార్చే ఒక మహా సముద్రం అని తెలియజేసే విధంగా కృషి చేస్తామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలియజేశారు.

### సమాచార సాంకేతిక విప్లవం: రాష్ట్ర మంత్రి సత్యకుమార్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ మన చేతిలో ఉంటే మనం ప్రపంచాన్ని చుట్టి రావడానికి అవకాశం ఉందన్నారు. మన పిల్లలు ఏ విషయం మీదైనా జ్ఞాన సంపాదన చేసుకోవడానికి, రైతు తాను పండించిన పంటను దేశంలో ఎక్కడైనా అమ్ముకోవడానికి అవకాశం ఉందని, అదే విధంగా ఉత్పత్తులను గాని, చేనేత వస్త్రాలు గాని, లేదా మన చేతి వృత్తుల వారు తయారు చేసిన ఉత్పత్తుల్ని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారం చేయడానికి అవకాశం ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక ఇంటర్ నెట్ కలిగిన దేశంగా భారత్ గుర్తింపు పొందిందని తెలిపారు.



## కుక్కల దాడిలో 30 మేకలు మృతి

### కడప జిల్లా బ్రమ్హంగారి మఠం మండలం జౌకుపల్లిలో ఘటన

**బ్రమ్హంగారిమఠం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** బ్రమ్హంగారిమఠం మండలంలో పలుగురాళ్ళ పల్లి పంచాయితీ జౌకుపల్లి గ్రామంలో రాత్రివేళ మేకల దొడ్డిలో కుక్కలు పడి 30 మేకలు పిల్లలను కొరికి చంపేయడం జరిగింది. వివరాల్లోకెళితే జౌకుపల్లిలో నివాసం ఉంటున్న జాల ప్రసాద్, జాల జ్యోతి దంపతులు మేకలు కాసుకుంటూనే జీవనం సాగించేవారని, శుక్రవారం జాల ప్రసాద్‌కు జ్వరం రావడంతో ఇంటిలో నిద్రించగా, దీంతో రాత్రి మేకల దొడ్డిలో కుక్కలు పడి సుమారు 30 మేక పిల్లలను కొరికి చంపేశాయని ఆవేదన చెందారు. జీవనోపాధి కోల్పోయామని, లక్షలలో అప్పులు అయ్యాయని, ఇక బతుకుతెరువు కోసం ఏమి చేయాలో అర్థం కాలేదు అని కన్నీరు మున్నీరుగా విలస్తున్న వారిని చూసి గ్రామస్తులు అందరూ కన్నీరు పెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్పందించి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అదేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# సామాన్య భక్తులకే పెద్దపీట

**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** శనివారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశాలు ఇతర అధికారులతో కలిసి సామాన్య భక్తులకు ఏ విధంగా దర్శనమవుతుందో తెలుసుకోవడానికి పర్యవేక్షించారు. శనివారం వారిద్దరూ సామాన్య భక్తుల్లాగా నడుచుకుంటూ అంతరాలయం, శివాలయం, మహామండపం, లిఫ్ట్ మార్గం, అన్నదానం, ప్రసాదం తయారు చేసే ప్రాంతాలతో పాటు కనకదుర్గా నగర్, ప్రసాదం కౌంటర్లు, రథం సెంటర్, వినాయక టెంపుల్, కేశఖండన శాల, హోలి ్డంగ్ ఏరియాలను పరిశీలించారు. ఈ క్రమంలో కొంత మంది అనధికారికంగా లిఫ్ట్ మార్గం ద్వారా దర్శనాలకు తీసుకెళ్తున్నారనే సమాచారం రావడంతో ఆ మార్గాన్ని వారు పరిశీలించారు. అక్కడి సిబ్బందికి ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేశారు. అన్నదానం జరిగే ప్రదేశం వద్ద భక్తులను ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రసాదం క్యూలైన్లను పరిశీలించి అక్కడి సిబ్బందికి భక్తులు ఎంతో వ్యయప్రయాసలతో అమ్మవారి దర్శనం చేసుకొని కిందకు వచ్చి ప్రసాదం కోసం అక్కడకు వస్తారని, వారితో మర్యాదగా వ్యవహరించాలని, సంయమనం పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఎస్పి గంగాధర్, పశ్చిమ జోన్ ఏడిసిపి రామకృష్ణ, ఏసిపి దుర్గారావు, సిఐ గురుప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉచిత క్యూలైన్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, సిపి రాజశేఖరబాబు



## కాత్యాయని అలంకారంలో జ్ఞాన ప్రసూనాంబ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శనివారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని కాత్యాయని అలంకారం నిర్వహించారు.

ముత్యాలమ్మగుడి వీధిలోని ముత్యాలమ్మ ఆలయంలోనూ, ఏడుగంగమ్మలు వెలసిన ఆలయాల్లో విశేష పూజలు చేశారు.

# కోనసీమలో కాలుష్యంపై నివేదిక తెప్పిస్తాం

**- మంత్రి బిసి జనార్దనరెడ్డి**



**విజయవాడ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ఓఎన్జీసీ, గెయిల్ కార్యకలాపాలతో భూమి కుంగిపోవడం, సముద్రంలోకి నీరు వెళ్ళకుండా మురుగు డ్రైన్లు పొంగుతుండటం, కాలుష్యం, సీఎస్ఆర్ నిధులు సరిగ్గా ఖర్చు చేయకపోవడం లాంటి సమస్యలు సభ దృష్టికి వచ్చాయి. అధికారులను పంపి వివరాలు తెప్పిస్తాం. నిజమని తేలితే ఆయా సంస్థలపై చర్యలు తీసుకుంటాం' అని రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి స్పష్టం చేశారు. ప్రశ్నోత్తరాల్లో మంత్రి మాట్లాడారు. గెయిల్ ఇండియా లిమిటెడ్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కావడంతో అఖిత భారత స్థాయిలో నియామకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఓఎన్జీసీ నియామక విధానం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈబీసీ రిజర్వేషన్లు తప్ప స్థానికులకు ఉద్యోగాలు రిజర్వు చేయడానికి ఎలాంటి నిబంధన లేదని పేర్కొన్నారు. పి.గన్నవరంలోని తాటిపాక భేష్. రాజమహేంద్రవరంలోని ఓఎన్జీసీ సెక్షన్‌లో ఉద్యోగాలు, స్థానికులకు దక్కిన ప్రాధాన్యం వివరాలు వెల్లడించారు.

## శ్రీకాళహస్తిలో రిటైర్డ్ సీజే ఎన్‌వి రమణ



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. శనివారం ఆయన కుటుంబ సభ్యులతో రాగా దక్షిణగోపురం వద్ద వేదపండితుల వేద మంత్రాలతో ఆలయ మర్యాదలతో ఎఇఓ మోహన్ సారథ్యంలో స్వాగతం పలికారు. ఆయన ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహు, కేతు దోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే ఎఇఓ మోహన్ సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. వేదపండితులు శాస్త్రోక్తంగా రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించిన మంత్రాలను పఠిస్తుండగా పూజలు జరిపించారు. తరువాత అంతరాలయ దర్శనం, వేదాశీర్వచనాలు అందించారు. తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ప్రొటోకాల్ ఎఇఓ మోహన్, ఆలయ ఎఇఓ విద్యాసాగర్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం, ఎపిఆర్ఓ రవి, స్థానిక కోర్టు న్యాయమూర్తులు శ్రీనివాస్ నాయక్, బేబీరాణి, పర్యవేక్షకులు రవిలు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కాగా మధ్యప్రదేశ్ డెప్యూటీ ముఖ్యమంత్రి రాజేంద్రశుక్ల కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొన్నారు. ఆయన ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహు, కేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నారు.

## పూల పండుగ



జగతి యందు తీరొక్క పూలతో
జరుపుకొనే పూల పండుగ
మన తెలంగాణ బతుకమ్మ !
ప్రకృతి, సంస్కృతి, సంప్రదాయల
మేళవింపుతో ...
రంగు రంగుల పూల శిఖరాల
గుబాళింపుతో ... ఆడి పాడే
మన తెలంగాణ బతుకమ్మ !

బతుకమ్మ ఆట, పాటల్లో ఓ కథ,
ఓ స్ఫూర్తి, ఓ ఆశ, ఓ శ్వాస
బతుకునిస్తూ ... ఉంటుంది.
ఈ పండుగను తెలంగాణ
ఆడబిడ్డలు తమ ఆత్మగౌరవంగా
భావిస్తూ ...
బతుకమ్మను ఓ శక్తి స్వరూపంగా
కొలుస్తూ ... ఆడేను, పాడేను
మన తెలంగాణ బతుకమ్మ !!!

**- బి. పాండురంగ**

## తెలుసుకుందాం..

ఆడ శిశువుల మెదడులో జ్ఞాపకశక్తి, భావోద్వేగ నియంత్రణకు సంబంధించిన ప్రాంతాల్లో గ్రే మ్యాటర్ ఎక్కువగా ఉంటుంది. అదే మగ శిశువుల్లో అయితే అనుభూతుల విశ్లేషణ, మోటారు నియంత్రణ చేసే మెదడు భాగాల్లో వైట్ మ్యాటర్ అధికంగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి.

# 'ఉత్తమ దర్శకురాలి'గా అవార్డు..



పురుషాధిక్యత, స్త్రీల పట్ల వివక్ష, అమ్మాయిలకు బాల్యవివాహాలు.. ఇలాంటి నేపథ్యంలో పుట్టిపెరిగి సినిమాల్లోకి రావాలని కలలు కనడం నిజంగా సాహసమనే చెప్పాలి. ఇలాంటి ప్రతికూలతలన్నీ అధిగమించి ఆమె చేసిన సాహసం సఫలీకృతమైంది. చిత్ర దర్శకురాలిగా, కథా రచయితగా తనను తాను నిరూపించుకోవడమే కాదు.. తాను తీసిన తొలి చిత్రానికి ప్రతిష్టాత్మక గ్లోబల్ అవార్డు వరించింది. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ సినీ దర్శకురాలు అనుపర్ణ రాయ్. ఇటీవల 82వ 'వెనిస్ చిత్రోత్సవం'లో తాను తీసిన చిత్రం 'సాంగ్స్ ఫర్ టెన్ ట్రీస్'కు నూతన దర్శకుల 'ఉత్తమ దర్శకురాలి'గా అవార్డు అందుకుంది అనుపర్ణ. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ చిత్ర దర్శకురాలిగా చరిత్ర సృష్టించింది.

**ఆ ఉద్యోగాలు నచ్చలేదు! .....** పశ్చిమబంగలోని పురులియా అనే ప్రాంతంలో పుట్టి పెరిగింది అనుపర్ణ. అక్కడ అడుగడుగునా పురుషాధిపత్యం ఎక్కువ. 'మా ఊరి పాఠశాలలో అబ్బాయిలకు పుస్తకాలిచ్చి మరీ చదువుకోమని ప్రోత్సహించేవారు. అమ్మాయిలకు రేషన్ బియ్యం ఇచ్చి స్త్రీలకు వంటిల్లే ప్రపంచమని పరోక్షంగా చెప్పేవారు. నేను ఈ ఆంక్షలకు కట్టుబడి ఉండాలను కోలేదు. అందుకే ఎవరేమన్నా పట్టించుకోకుండా చదువుపై శ్రద్ధపెట్టా. అదే మనకు గుర్తింపు తెచ్చిపెడుతుందని ముందుకు సాగుతుంది. ఆంగ్ల సాహిత్యం పూర్తయ్యాక ఢిల్లీ వెళ్లా. అక్కడే మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ చేశా. చదువు పూర్తయ్యాక మొదట్లో కాల్ సెంటర్‌లో కొన్నాళ్ల పాటు పనిచేశా. ఆపై ముంబయి వచ్చి ఓ ఐటీ కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ విధులు నిర్వర్తించా. అయితే ఈ ఉద్యోగాలేవీ నాకు సంతృప్తి ఎందుకంటే నేను కోరుకున్న కెరీర్ ఇది కాదు. నాకు చిన్నతనం నుంచి పుస్తకాలు చదవడం, కథలు రాయడమంటే చాలా ఇష్టం. ఈ మక్కువతోనే ఉద్యోగం వదిలేసి సినిమాలా రావాలనుకున్నా.అని చెబుతుంది అనుపర్ణ.

**.. 50 సీన్ల కథే సినిమాగా..!** అది నటనైనా దర్శకత్వమైనా.. ఇలా చిత్ర రంగానికి చెందిన ఏ డిగ్రీనైనా రాణించాలంటే అంత సులభం కాదు. అవకాశాల కోసం నిర్మాణ సంస్థల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి ఉంటుంది. తాను ఇలాంటి ప్రయత్నాలెన్నో చేశానంటోంది అనుపర్ణ. సినిమాల్లోకి రావడమంటే మాట్లాడుకోవడం సులభం కాదు. నేనూ అవకాశాల కోసం ఎంతో ఎదురుచూశా. ఎన్నో ప్రయత్నాలు చేశా. ఈ కోరికనే ఎక్కువ మొత్తంలో బడ్జెట్, నిర్మాణ సంస్థల సహకారం లేనిదే మనమేమీ చేయలేమని నాకు అర్థమైంది. అయితే లక్కీగా 2023లో నాకు 'రన్ టు ది రివర్' అనే సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసే అవకాశం వచ్చింది. ఇది మంచి గుర్తింపునివ్వడంతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. దాంతో గత మూడేళ్లుగా నేను రాసుకుంటూ వచ్చిన కథను సినిమాగా తీయాలనుకున్నా. ఇలా అద్దె గదిలో నివాసముంటూనే 'సాంగ్స్ ఆఫ్ టెన్ ట్రీస్' కథ రాసుకున్నా. నిజానికి నేను రాసింది 50 సీన్లకు సరిపడే కథ మాత్రమే! మిగిలినదంతా చిత్రీకరణ జరిగేటప్పుడు ఆటోమెటిక్‌గా నా మనసులో కలిగిన భావాలను కథకు జతచేసి సినిమా పూర్తిచేశా. ముంబయికి వలస వచ్చిన ఇద్దరు మహిళల చుట్టూ అల్లుకున్న కథ ఇది. వాళ్లిద్దరి మధ్య స్నేహం, ఇంత పెద్ద మహిళా నగరంలో వాళ్ళు ఎదుర్కొన్న పలు దా సవాళ్లు, సమస్యలు.. వంటి అంశాలన్నీ తెరపై ప్రతిబింబిస్తాయి.. అంటోంది దర్శకురాలు.

**చీర వెనుక కథ ఇదీ!** ఇలా అనుపర్ణ తీసిన ఈ సినిమా తాజాగా అంతర్జాతీయ పురస్కారం గెలుచు కుంది. ఇటీవలే 82వ 'వెనిస్ చిత్రోత్సవం'లో పోటీపడిన ఈ చిత్రం నూతన దర్శకుల బృందం 'ఉత్తమ దర్శకురాలి'గా అవార్డును తెచ్చిపెట్టింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్న తొలి భారతీయ చిత్ర దర్శకురాలిగా చరిత్రకెక్కింది అనుపర్ణ. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు, తమ ప్రాంతపు ఆర్ట్ వర్క్ ని ప్రతిబింబించేలా చీరకట్టులో ముస్తాబై వెనిస్ వేదికపై అడుగుపెట్టిన ఆమె.. అవార్డు అందుకుంటూ ఒకింత ఎమోషనలైంది. 'ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన నేను సినిమా రంగంలోకి అడుగుపెట్టడానికి ఎంతో కష్టపడ్డా.. సినిమాల్లోకొస్తానంటే మొదట మా అమ్మానాన్నలు, స్నేహితులు వద్దంటే వద్దన్నారు. ఇందులో నేను రాణిస్తానో, లేదోనని సందేహించారు. కానీ ఇప్పుడు వాళ్లే నన్ను చూసి గర్వపడుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును నన్ను సినిమాల్లోకి రావద్దన్న చోటికే తీసుకెళ్తుండడం చాలా సంతోషంగా ఉంది. గర్వంగా అనిపిస్తోంది. ఇక నేను కట్టుకున్న చీర గురించి ప్రత్యేకంగా చెప్పాలి. బేసిగ్గా నేనో శారీ లవర్‌ని ఎక్కడికెళ్లినా చీరకట్టులోనే వెళ్లడానికి ఇష్టపడతాను.. ఈ వేదికపైనా అదే అట్టైర్‌ని ఎంచుకోవచ్చు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు, మా ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పురులియా ట్రైబల్ వాల్ పెయింటింగ్స్‌ని ప్రతిబింబించేలా ఈ చీరను నా ఫ్రెండ్ ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్నా. మొత్తానికి నాకిష్టమైన చీర కట్టులో అవార్డు అందుకోవడం ఓ గొప్ప అనుభూతి! మాతృ దేశ సినీ ఖ్యాతిని ఖండాంతరాలు దాటించిన భావన కలుగుతోంది' అంటోంది అనుపర్ణ. భవిష్యత్తులో సమాజంలో స్ఫూర్తి నింపే కథలతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకుంటోన్న ఈ మహిళా దర్శకురాలి ప్రతిభను పలువురు కొనియాడుతున్నారు. ★

## నేటి అలంకరణ
## శ్రీ మహాచండీదేవి



"రక్ష రక్ష జగన్మాతర్దేవి ! మంగళ చండికే
హారికే విపదాం రాశేః ! హర్ష మంగళకారికే
హర్ష మంగళ దక్షేచ శుభే మంగళ చండికే
మంగళ మంగళార్హేచ ! సర్వ మంగళ మంగళే
సదా మంగళ దే దేవి ! సర్వేషాం మంగళాలయే"
దేవానాం కార్యసిద్ధర్థ్యం మావిర్భవతిసా యదా !
ఉత్పన్నేతి తదా లోకే సా నిత్యా పృభిధీయతే !!

దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కొరకు మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతీ త్రిశక్తి స్వరూపిణిగా మహాచండిగా అమ్మవారు ఉద్భవించింది. అమ్మవారిలో సర్వదేవతలు కొలువై ఉన్నారు.

- చండీదేవి అవతార విశ్లేషణ : చండీదేవి కాళీదేవిని పోలి ఉంటుంది. దయగల రూపంలోను ఒక్కొక్కసారి ఉగ్రరూపంలోను దర్శనమిస్తుంది. దయగల రూపంలో ఉన్నపుడు ఉమా, గౌరి, పార్వతి లేదా హైమవతి, శతాక్షి, శాకాంభరి దేవి, అన్నపూర్ణ, జగన్మాత మరియు భవానీ అని పిలుస్తారు. అలాగే భయంకరమైన రూపంలో ఉన్నప్పుడు దుర్గ, కాళి మరియు శ్యామ, చండీ లేదా చండిక, భైరవి, చినమస్త మొదలైన పేర్లతో పిలువబడుతుంది. నవరాత్రుల మహోత్సవాల్లో దుర్గాదేవి తొమ్మిది రూపాల్లో ఒకటైన చండీదేవి అవతారం ఎలా జరిగిందంటే రాక్షసులు ఇంద్రుడి సింహాసనాన్ని ఆక్రమించడానికి వచ్చినపుడు దేవతలందరూ ఒకేచోట సమావేశమై పరమశివుడి దగ్గరకు వెళ్లి రాక్షసుల ఆగడాలను వివరించగా పరమశివుడు మాతృదేవతను ఆరాధించమని తెలుపగా మధుకైటబ, మహిషాసుర, శుంభనిశుంబ ఇత్యాధి రాక్షసులను సంహరించడానికి మాతృదేవత అనుగ్రహంతో తల్లి మహాకాళి ఛండి రూపాన్ని దాల్చింది.

**అమ్మవారి పూజ ఫలితం :** అమ్మవారిని ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లే. అమ్మవారి అనుగ్రహంతో విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారుతారు. ప్రార్థిస్తే కోరిన కోరికలు సత్వరమే లభిస్తాయి. బ్రహ్మాది దేవతలు అమ్మవారి వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్ర కదంబమే చండీ లేదా దుర్గా సప్తశతి.

వస్త్రం : బంగారు రంగు వస్త్రం
పుష్పాలు : పసుపురంగు పూలు
నైవేద్యం : తెల్ల నువ్వులు కలిపిన బెల్లపు పొంగలి
మంత్రం : ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే 108 సార్లు పఠించాలి
"ఐం అనగా సరస్వతి, హ్రీం అనగా లక్ష్మి, క్లీం అనగా గౌరి,
విచ్చే అన్నగా రమ్మని వేడుకోలు"

**- భట్టిప్రోలు నటరాజ కుమార్**

# పర్లేదు.. ఏడవనివ్వండి !



ఏదైనా కావాలి అని పిల్లలు ఏడవడం ఆలస్యం.. 'అమ్మమ్మా.. వద్దమ్మా' అని బతిమాలేస్తాం. అన్నం తిన్ననో మరింకెలాగో మొండికేస్తే చాలు కోరిందల్లా తెచ్చి చేతిలోపెడతాం. ఇలాగైతే వాటి విలువ వాళ్లకెలా తెలుస్తుంది? కాబట్టి.. కిందపడో ఏదైనా గాయం తగిలో ఏడుస్తుంటే వాళ్ల ధ్యాస మళ్లించాలినసందే. బుజ్జగించి ఏడుపు ఆపేలా చూడాల్సిందే. వద్దన్న పనిచేసో.. లేదన్న వస్తువు కావాలనో ఏడుస్తోంటే మాత్రం వాళ్లనలా వదిలేయండి. మనసు చివుక్కుమన్నా.. ఆ గోలకి తల నొప్పి వచ్చినా పట్టించుకోవద్దు. అప్పుడే భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం, తమని తాము సంభాళించుకోవడం వంటివి పిల్లలకు తెలుస్తాయి. అలాగే ప్రతి చిన్నదానికీ ఏడుపే పరిష్కారం కాదని తెలుస్తుంది. ఇక అలక! వాళ్లకి వాళ్లు హాని తలపెట్టుకోవడం, ఇంట్లో వస్తువులను పగులుకొట్టడం వంటివి చేయనంతవరకూ దాన్నీ పట్టించుకోవాల్సిన పనిలేదు. అలాగని అలా చేస్తే ఇవ్వమనీ కాదు. వారించాలి, ఆపడానికి ప్రయత్నించాలి. అంతేకానీ అడిగింది ఇవొవ్వద్దు. అలాకాకుండా అన్నం తినకున్నా, మాట్లాడకుండా కూర్చున్నా, కిందపడి ఏడుస్తున్నా పట్టించుకోవద్దు. లేదంటే 'ఇలా చేస్తేనే కావాల్సినవి వస్తా'యన్న భ్రమలోకి వెళ్లిపోతారు. తీరా పెద్దయ్యాక మార్చాలన్నా కష్టమే కాబట్టి, వదిలేయండి. అంతకుముందు ఇస్తానన్నవీ ఇవ్వొద్దు. అప్పుడు గోలచేస్తే అడిగినవి రాకపోగా.. వచ్చేవీ దక్కకుండా పోతాయని అర్థమవుతుంది.

## నేడు వెన్న ముద్దల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో 8వ రోజైన వేపకాయ బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు తదితర పూలను ఎనిమిది ఎత్తుల్లో పేర్చి గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం దంచి, నువ్వులు, వెన్న కలుపుతారు. వాటి ముద్దులు చేస్తారు. ★

# అటుకుల ప్రసాదాలు

## అటుకుల బూరెలు ..



**కావలసినవి :** బియ్యప్పిండి రెండుకప్పులు, మినపప్పు, బెల్లం తరుగు: ఒకటిన్నర కప్పు, మందంగా ఉండే అటుకులు: రెండు కప్పులు, కొబ్బరి తురుము: అరకప్పు, ఉప్పు: పావుచెంచా, యాలకుల పొడి: పావుచెంచా, నూనె: వేయించేందుకు సరిపడా.

**తయారీ విధానం :** 1. మినపప్పును నాలుగైదు గంటలు నానబెట్టుకుని ఆ తరువాత మెత్తగా రుబ్బి పెట్టుకోవాలి. ఇందులో బియ్యప్పిండి,ఉప్పు వేసుకుని కాస్త చిక్కగా తోపుపిండిని సిద్ధంచేసుకోవాలి. 2. అటుకుల్ని జల్లించుకుని, కడిగి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయిని పెట్టి బెల్లం తరుగు వేసి.. పావువకప్పు నీళ్లుపోయాలి. బెల్లం కరిగి చిక్కనిపాకంలా మారుతున్నప్పుడు అటుకులు,కొబ్బరి తురుము యాలకులపొడి వేసిబాగా కలిపి దగ్గరకు అయ్యాక దింపేయాలి. 3. అటుకుల మిశ్రమం చల్లగా అయ్యాక చిన్నచిననన ఉండల్లా చేసుకుని బియ్యప్పిండి మిశ్రమంలో ముంచి..కాగుతున్న నూనెలో వేసి ఎర్రగా వేయించుకుని తీసుకుంటే చాలు. కమ్మని బూరెలు సిద్ధం.,

## అటుకుల కేసరి..



**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అరకప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్- అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకుల వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి,కొద్దిగా నీళ్ల పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే కేసరి సిద్ధం.

## బెల్లం మిఠాయి..



**కావలసినవి :** అటుకులు-2 కప్పులు,కొబ్బరి తురుము - కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అరచెంచా, నువ్వులు-అరకప్పు, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు,

**తయారీ :** జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు, కిస్మిస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి, అటుకులు, మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి, దించితేసరి, అటుకులు కొబ్బరి బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.

## మోదకం ..



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, నెయ్యి-కప్పు, బెల్లం-పావు యాలకుల పొడి- అరచెంచా, జీడిపప్పు, కిస్మిస్- అరకప్పు, నచ్చిన ఫుడ్ కలర్ - కొద్దిగా.

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

## అటుకుల లడ్డు...



**కావలసినవి :** అటుకులు- రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము - అర కప్పు, యాలకులపొడి-అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు.

**తయారీ :** కడాయిలో కాస్త నెయ్యి వేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాస్త వేయించాలి. చల్లారాక గ్రైండ్ చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచాదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి.. చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే..మిక్‌నసడే ఫ్రైట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.

## తియ్యటి అటుకులు ..



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, కొబ్బరి పాలు - రెండు కప్పులు, పంచదార-కప్పు, ఆకుప్చ ఫుడ్, కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసికలియతిప్పికొద్దిగా ఉడికించి దించేయాలి. ఈ తియ్యటి ఆటుకుల పైన కాస్త కొబ్బరి కోరు చల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షనీయంగా ఉంటుంది. ★

# మెనోపాజ్‌లో ఉన్నారా?



అందరికీ అందుబాటులో ఉండే పోషకాల గని.. వేరు సెనగ.. ముఖ్యంగా ఇవి మెనోపాజ్ దశలో ఉన్న మహిళల ఇబ్బందులినఒన తగ్గిస్తాయట. ఈ గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్స్ వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమట వంటివి అదుపులో ఉంచుతాయి. వీటిల్లో కాల్షియం, విటమినక్ కె, మెగ్నీషియం పుష్కలంగా ఉండటం వల్లఎముక బలాన్ని పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్ రిస్క్‌ని తగ్గిస్తాయి. మెనోశాచ్చురేటెడ్, పాలీ ఆన్‌శాచ్చురేటెడ్ కొవ్వులు ఒంట్లోని ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె వ్యాధి ముప్పుని తగ్గిస్తాయి. వేరుసెనగలో ఉండే నరటిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ సెరటోనిన్‌గా మారి భావోద్వేగాల హెచునచతుగ్గులను సమం చేస్తుంది. పోషకాల లేమి, రక్తహీనతకు పల్లీలు చెక్‌పెడతాయి. గుప్పెడు వేరుసెనగ గింజల్ని తిని చూడండి. రక్తపోటు అదుపులో ఉంటుంది. అంతేనా, ఇందులో యాంటీఏజింగ్ కాంపౌడ్ మాలిక్యూల్ రెస్‌వెరట్రాల్ చర్మాన్ని

# ఉదయాన్నే ప్రశాంతంగా..

**ఏం చేస్తాం? అందరిలానే బ్రష్, వంట.. అంటూ జాబితా తీయొద్దు.** మీకోసం మీరేం చేస్తున్నారో ఆలోచించండి. ఎందుకంటే రోజంతా బాగుండాలన్నా, మనసు ప్రశాంతంగా ఉండాలన్నా దాన్ని అందంగా తీర్చిదిద్దుకోవాలి అంటున్నారు నిపుణులు. ఉదయం లేవగానే చకచకా పనుల్లో పడతారా?



కొద్దిసేపటికే అలసట కమ్మేస్తుంది కదూ ! అలాకాకుండా లేవగానే మీకోసమంటూ ఓ మంచి టీనో, కాఫీనో పెట్టుకొని నింపాదిగా తాగండి. ఆ తరవాతే పనుల్లోకి దిగండి. మళ్లీ సాయంత్రమే టీ లేదా కాఫీ అప్పటివరకూ ఆకలేసినా, ఊసుపోకపోయినా దాని జోలికి వెళ్లొద్దు. వీలుంటే పండ్ల ముక్కలను కోసిగానీ, జ్యూస్‌గా గానీ చేసి పెట్టుకోండి. ఇవి తింటే ఆకలీ తీరుతుంది. శరీరానికి కావాల్సిన శక్తీ అందుతుంది. ఉదయం నిద్ర లేవగానే చేశామా సరే! ఏ మాత్రం సమయం దాటినా వ్యాయామం చేయడానికి శరీరం మొరాయిస్తుంది కదూ ! అలాంటప్పుడు ప్రాణాయమం, ధ్యానం వంటివైనా చేయండి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఇంకా ఉదయం 9 గంటల లోపు నీరెండలో కనీసం పది నిమిషాలైనా నడవండి. ఇది శరీరానికి కావల్సిన డి విటమిన్ అందించి, శరీరాన్ని దృఢంగా మారుస్తుంది. అంతేకాదు 'డొపమైన్' హార్మోను విడుదలకూ సాయపడుతుంది. అలా రోజంతా ఆనందంగా ఉండొచ్చు. కాలక్షేపం అనగానే చేయి ఫోన్‌వైపే మల్లుతుంది కదా? సోషల్ మీడియాలో అలా కాసేపు పోస్టులు చూద్దామనో, ఒక్క రీల్ అనో మొదలుపెడతామా.. సమయం ఎలా గడిచిందో కూడా తెలియదు. ఇక్కడ సమయం వృథానే కాదు.. అది మనసుపై తెలియకుండానే చెడు ప్రభావం పడేలా చేయగలదు. కాబట్టి, నిద్రలేచాక కనీసం 3 గంటలు వాటి జోలికి పోవద్దు. పెద్దగా కష్టంలేని పనులే కదూ.. కానీ మనసునీ శరీరాన్నీ ఉల్లాసంగా మార్చేస్తాయి. కావాలంటే ప్రయత్నించి చూడండి. ★

# గర్భిణుల వ్యాయామం

స్టూలు మీద పాదాలు నేలకూర్చి రిలాక్స్‌డ్‌గా కూర్చోండి. చిన్న నాపికిన్ లేదా టవల్‌ను అరచేతులకు వత్తిడిలేకుండా పెట్టి చేతులను గుండెల దగ్గరకు తీసుకురావాలి.

టవల్ అరచేతుల మధ్య ఉంచి మెల్లగా ఐదులెక్కపెడుతూ ఊపిరి బిగబెట్టండి. నెమ్మదిగా శ్వాస వదలండి రిలాక్సవండి. తిరిగి ఎక్సర్‌సైజులు మొదలుపెట్టండి. ఈ విధంగా 10సార్లు రిపీట్ చేయండి. ఇదే పొజిషన్‌లో కూర్చుని అరచేతులను ఎడమవక్షోజం దగ్గరకు తీసుకురండి. ఊపిరి ఐదులెక్కపెట్టేదాక బిగపట్టి మెల్లగా ఊపిరి వదలండి. రిలాక్సవండి. ఇదే విధంగా కుడివైపుకూడా చేయండి. ★

28-09pg10exHMNWJQEBPRCKLT.qxd:28-09pg10exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 5:53 AM Page 1






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# శ్రీ బాలాజీ అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

**మహిళా భక్తులచే కోటి కుంకుమార్చన -బాలాలయంలో అమ్మవారికి భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం**

విశాఖపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆరవవ రోజైన శనివారం అమ్మవారు శ్రీబాలాజీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయంలో తెల్లవారుఝామున మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యములు వివిధ రకాల పండ్ల రసములతో కలిసి మొత్తం108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా శ్రీబాలాజీ రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించారు. ఆలయ 10వ పేజీలో

### అంతర్జాతీయ పర్యాటకానికి చిరునామాగా

# విశాఖను తీర్చిదిద్దుతాం

**ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ -వీడియో, ఫోటో గ్రఫీ పోటీల్లో విజేతలకు, కళాకారులకు బహుమతులు అందజేత -హెూటల్స్, మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.. 100 మంది రక్తదానం**



విశాఖపట్టణం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

డొమెస్టిక్ పర్యాటకంతో పాటు, అంతర్జాతీయ పర్యాటకానికి చిరునామాగా విశాఖను తిర్చిద్దేందుకు అవిరళ కృషి చేస్తున్నామని, ఇప్పటికే ఎన్నో రకాల అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శనివారం జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పలు అంశాలపై మాట్లాడారు. విశాఖను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, పర్యాటకానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. డబుల్ డెక్కర్ బస్సు, యూహెచ్3హెచ్ మ్యూజియం, యాత్రీ నివాస్ పునఃప్రారంభం తదితర నూతన ప్రాజెక్టులను ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే విధంగా బీచ్ కారిడార్లో పలు రకాల వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పర్యాటక శాఖ పరిధిలో పలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామని, మరిన్ని హెూటళ్లు, రిసార్టులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, దానిలో భాగంగా కొన్నింటికి భూ కేటాయింపులు కూడా జరిగాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర, దిగువ దక్షిణాంధ్ర ప్రాంతాలను కలుపుతూ టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చెప్పారు. విశాఖ కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారించిందని, జిల్లా యంత్రాంగం కూడా తదనుగుణంగా చర్యలు చేపడుతోందని వివరించారు. రెండు మూడు సంవత్సరాల్లో పర్యాటకంగా వినూత్న ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని, విశాఖ రూపురేఖలు మరింత 10వ పేజీలో

# మసకబారుతున్న ఏయూ ప్రతిష్ట!

**వీసీ వివాదాస్పద నిర్ణయాలతో ఆందోళన బాటలో విద్యార్థులు -రూ.64 లక్షలతో తన బంగ్లాకు మరమ్మతులు! -ఓ సమస్య పరిష్కారానికి రూ.లక్ష కేటాయింపు కోసం ఆరుసార్లు ఫైల్ వెనక్కి -ప్రయివేటు విద్యా సంస్థలకు మేలు చేస్తున్నట్టు 'బాస్'పై ఆరోపణలు**




10లో

# తరచూ అభ్యంతరకర పోస్టులు పెట్టే వారి వివరాలు సేకరించండి..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి విశాఖపట్నం రేంజ్ పరిధిలో గల అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల ఎస్పిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలో గల వివిధ జిల్లాల ఎస్పిలతో పాటు, డియస్పీలు కూడా పాల్గొన్నారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర, అసభ్య పోస్టుల నియంత్రణపై ఆయన స్పష్టమైన ప్రణాళిక తెలియజేశారు. సామాజిక 10వ పేజీలో



**134 కేసులు నమోదు.. 106 మంది అరెస్ట్.. 57 కేసుల్లో చార్జి షీట్‌లు దాఖలు -సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర, అసభ్య పోస్టుల నియంత్రణపై డీఐజీ గోపీనాథ్ జట్టి స్పష్టమైన ప్రణాళిక**

# చైత్రదీపికను అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



10లో

# ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడిగా పి.భాస్కర రావు



10లో

# వెలమ కులస్తులు అందరం ఐక్యతగా ఉండాలి





విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

వెలమకులస్తులు అందరం ఐక్యతగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ పివి జి కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం మురళినగర్ ఆహ్వానం ఫంక్షన్ హాల్‌లో మురళి నగర్ మాధవధార వెలమ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాశీల సూర్యనారాయణ ఆధ్వర్యంలో 2024 -2025 సంబంధించి వెలమ ప్రతిభా పురస్కారాలు ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్పర్సన్ పీవీజి కుమార్ వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగలి జగన్నాధం బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మీ 10వ పేజీలో

# అన్ని అవకాశాలు ప్రజలకు కల్పించండి..

**అభ్యంతరం లేదు..ఆర్సిల్ మిట్టల్‌కు జై కొట్టిన జనం.. ప్రశాంతంగా ప్రజాభిప్రాయ సేకరణ : రాష్ట్ర హెూంమంత్రి అనితకు జేజేలు**




(నక్కపల్లి-ప్రభాతవార్త)

నక్కపల్లి మండలంలోని ఏర్పాటు చేసే ఆర్సిల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రజలు మేధావులు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు ఒకపక్క జై కొడుతూ మరోపక్క స్టీల్ ప్లాంట్ ఏర్పాటు విషయంలో ఎటువంటి పురోగతికి సిద్ధమవుతున్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో ఉండే అన్ని వర్గాల ప్రజలకు ప్రధానంగా మత్స్యకారులకు వలస కూలీలకు ,నిరుద్యోగ యువతీ, యువకులకు అన్ని అవకాశాలు కల్పించిన అంటూ చెబుతూ మాకు ఎటువంటి అభ్యంతరం లేదని జై కొట్టారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన ఆర్సిల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు విషయమై ఏడు గ్రామాలకు చెందిన ప్రజలతో కలిసి కాలుష్యం నియంత్రణ యంత్రమండలి మండలంలోని అమలాపురం శివారు పాటీమీద శనివారం ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆర్సిల్ మిట్టల్‌కు సంబంధించి కాలుష్య నియంత్రణ 10వ పేజీలో

# కల్వర్టు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయండి

**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

విశాఖ నగర పరిధిలో గల ఇసుక తోట పెట్రోల్ బంక్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన 3వ జోన్ 22వ వార్డు పరిధిలోని ఇసుకతోట జంక్షన్ ఐఓసీ పెట్రోల్ బంక్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ కమిషనర్ ఇసుకతోట పెట్రోల్ బంకు వద్ద నేషనల్ హైవే ప్రధాన రోడ్‌లో అధికంగా ప్రజలు, వాహనాల రాకపోకలు ఉంటాయని, అక్కడ నిర్మిస్తున్న కల్వర్టు పనులు ఎందుకు మంద కొడిగా సాగుతున్నాయని ఆరా తీస్తూ, కల్వర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కార్యనిర్వాహక ఇంజినీరు గంగాధర్ ను ఆదేశించారు. నిర్మిస్తున్న కల్వర్టు పొడవు, వెడల్పు, లోతు పనులను స్వయంగా పరిశీలించారు. మురుగు నీరు సాఫీగా పోయే విధంగా, అలాగే వర్షాలు సంభవించిన ప్పుడు అడ్డంకులు ఏర్పడకుండా సాఫీగా నీరు పారే విధంగా ప్రణాళికాయుతంగా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కల్వర్టు నిర్మాణ పనులపై పూర్తి అవగాహన కలిగి నిత్య పర్యవేక్షణ జరపాలని సహాయక ఇంజనీరును ఆదేశించారు. ప్రమాదాలు జరుగకుండా ప్రజలు, వాహనదారుల అవగాహన కొరకు జీవీఎంసీ వర్క్ ఇన్ ప్రోగ్రెస్' బోర్డులను కల్వర్టు పనుల నిర్మాణం వద్ద వెంటనే ఏర్పాటు చేయాలని కార్యనిర్వాక ఇంజనీర్ గంగాధర్‌ను కమిషనరు ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు నాయుడు, సహాయక ఇంజనీరు, ఎమినిటీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బాలాజీ అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

9వ పేజీ తరువాయి ..

మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు పూసర్ల సురేష్ కుమార్, సుగ్గుశివ, కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. దేవాలయ మండపంలో ఆస్థాన పురోహితులు ఆర్‌బిబి కుమార్ శర్మ నేతృత్వంలో ఐదవరోజు సుమారు 350 మంది మహిళలచే ఉదయం సాయంత్రం విడతల వారీగా కోటి కుంకుమార్చన నిహించినట్లు తెలిపారు. దేవాలయ మహిళా కమిటి సభ్యులు కుంకుమపూజల నిర్వహణలో సేవలందించారని ఉత్సవ కమిటి చైర్మెన్ కంకటాల సతీష్ తెలిపారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన సంఘ కోశాధికారి శ్రీ దోమ వెంకట బాలాజీ కుమార్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన వాసవి కనకదుర్గాదేవికి ప్రత్యేక కుంకుమ పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నాట్యదీపిక కూచిపూడి అకాడమీ వారి శ్రీమతి ఇంద్రాణి రెడ్డి వారిచే కూచిపూడి నృత్య కార్యక్రమం కదురమ్యంగా నిర్వహించారు. ఆదివారం కన్యకా పరమేశ్వరి అమ్మవారుని త్రిశక్తిదేవి రూపంలో అలంకరణ జేస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

## చైత్రదీపికను అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ప్రముఖ క్రీడాకారిని చైత్ర దీపికను స్పీకర్ అయ్యన్నపాత్రుడు అభినందించారు. నర్సీపట్నంకు చెందిన పెదిరెడ్ల కృష్ణబ్బాయి మనవరాలు, భారతీయ స్కేటింగ్ క్రీడాకారిణి కుమారి పి.చైత్రదీపిక శుక్రవారం అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆస్ట్రేలియాలోని మౌంట్ వారెన్‌లో జరిగిన 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లో చైత్రదీపిక భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీల్లో పేర్ స్కేటింగ్, ఇన్‌లైన్, కపుల్ డాన్స్ విభాగాల్లో బంగారు పతకం సాధించడంతోపాటు ఒక్కసారిగా మూడు బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ విజయాలతో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం తీసుకొచ్చింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అంతర్జాతీయ స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి దేశానికి పేరుప్రతిష్టలు తెచ్చినందుకు చైత్రదీపికను అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో పతకాలు సాధించి భారతదేశాన్ని గర్వపడేలా చేయాలని ఆకాంక్షించారు.

## అంతర్జాతీయ పర్యాటకానికి చిరునామాగా..

9వ పేజీ తరువాయి ..

మారిపోతాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో విశాఖపట్టణం కేంద్రంగా పలు విశేష కార్యక్రమాలు జరుగుతాయని వాటిలో భీమిలి ఉత్సవ్, విశాఖ ఉత్సవ్ ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. వచ్చే ఫిబ్రవరిలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, విశాఖ పరేడ్ జరుగుతాయన్నారు. ఇటీవల జరిగిన ఫుడ్ ఫెస్టివల్ మాదిరిగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల నిర్వహించిన వీడియో, ఫోటో గ్రఫీ పోటీల్లో విజేతలకు, వివిధ వేదికల కళాకారులను, హోటల్, మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులను, రక్తదాతలను కలెక్టర్ అభినందించారు. దుశ్సాలువాలతో సత్కరించి జ్ఞాపికలను, బహుమతులను అందజేశారు. వీడియోగ్రఫీ పోటీల్లో ప్రథమ స్థానంలో అన్మోల్ నిలవగా, ద్వితీయ స్థానంలో కిరణ్ తుమ్మల, తృతీయ స్థానంలో నివేదిత నిలిచారు. ఫోటో గ్రఫీ పోటీల్లో ప్రథమ స్థానంలో దీపక్, ద్వితీయ స్థానంలో మోనిక, తృతీయ స్థానంలో నవాజ్ నిలిచారు. వీరికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశాంసా పత్రాలు అందజేశారు. ఫోటోగ్రఫీలో భార్గవ్ రాజు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని చిల్డ్రన్ ఎరీనా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. 100 మంది దాతలు రక్తదానం చేసి స్ఫూర్తిని నింపారు. వారిని, సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన చిన్నారులను అభినందిస్తూ వారితో జిల్లా కలెక్టర్ బృంద చిత్రాలు దిగారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి జె.మాధవి, డీవీఎం జగదీశ్, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, ఇతర అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తరచూ అభ్యంతరకర పోస్టులు ..

9వ పేజీ తరువాయి ..

మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తూ మహిళలను అగౌరవ పరుస్తూ పోస్టులు పెడుతున్నారనీ, పెట్టిన ప్రతీ పోస్టును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తప్పవని, కఠినంగా శిక్షించబడతారని చెప్పారు. ఇటీవల ఇటువంటి పోస్టులు పెడుతున్న నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో నోడల్ ఆఫీసర్‌ను నియమించి అతని పర్యవేక్షణలో ప్రత్యేక బృందాల ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతర పరిశీలన చేసి అభ్యంతకర పోస్టులు పెట్టిన వ్యక్తులను గుర్తించి, వారు పెట్టిన పోస్ట్ ఏ కేటగిరికి వస్తుంది? వారిపై ఎటువంటి చర్యలు చేపట్టారు మొదలగు అంశాలపై రోజువారి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా తరచుగా అభ్యంతకర పోస్టులు పెట్టే వారిన వివరములు సేకరించాలని, వారిపై, వారికి సహకరిస్తున్న వ్యక్తులను వ్యవస్థీకృత నేరము చేసినట్లుగా పరిగణించి, వారిపై వ్యవస్థీకృత నేరమునకు సంబంధించిన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ విధముగా సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర, అసభ్యకర పోస్టులు పెడుతున్న వారి వివరములు డేటాబేసు ను ప్రతీ జిల్లాలో తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలో ఈ విధంగా సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టిన వ్యక్తుల పైన ఇప్పటికే 134 కేసులు నమోదు చేయగా 106 మందిని అరెస్ట్ చేయడమైనదనీ, 57 కేసులలో చార్జి షీట్‌లు దాఖలు చేయగా 25 కేసులులో విచారణ ప్రారంభమైందని తెలియజేశారు. డియస్పీలు వారి పరిధిలో గల పోలీస్ స్టేషన్ లో నమోదైన సోషల్ మీడియా కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి పర్యవేక్షణలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని తెలిపారు. విచారణలో ఉన్న కేసులలో త్వరితగతిన విచారణ జరిగేట్లు పర్యవేక్షించాల్సిందిగా జిల్లా ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చారు.సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర, అసభ్య పోస్ట్ లు పెడుతూ, అనైతిక అసాంఘిక పనులు చేస్తున్న వ్యక్తులు చట్టం నుండి ఏ విధముగానూ తప్పించుకోలేరని గుర్తుంచుకోవాలని డీఐజీ గోపీనాథ్ జట్టి గట్టిగా హెచ్చరించారు.


## వెలమ కులస్తులు అందరం ఐక్యతగా ఉండాలి

9వ పేజీ తరువాయి ..

ఎంటర్ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకటరావు జీవిఎమ్ సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర్రావు సంఘం గౌరవ అధ్యక్షులు బోకం శ్రీనివాస్ చేతుల మీదుగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన, 33మందికి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున నగదు పురస్కారం సర్టిఫికేట్స్ మెమెఉంటోస్ పురస్కారాలు అందజేశారు. వీళ్లందరూ విశాఖపట్నం ఉమ్మడి జిల్లా నుంచి ప్రతిభా పురస్కారాలకు 10వ తరగతిలో అత్యధిక మార్కుల పొందున 23 మందికి ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన లాలం పద్మకు అంగవైకల్యం ఉన్నప్పటికి జనరల్ లో డీఎస్సీ లో సెలెక్ట్ అయిన జామీ సింహాచలం నాయుడు లను క్యాష్ అవార్డుతో సత్కరించారు.

## సాంప్రదాయ రీతిలో సాంప్రదాయ రీతిలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



పెద్ద వాల్తేరు దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ కరక చెట్టు పొలమాంబ అమ్మవారి దేవస్థానంలో మంగళధ్వని వేదమంత్రములతో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు జరుగుతున్నాయి. ఈరోజు పోలమాంబ అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో అర్చనలు, విశేష పూజలు, ఉత్సవమూర్తికి అభిషేకములు నిర్వహించారు. వేద పండితుల సారథ్యంలో చండీ హోమం ఘనంగా జరిగింది. సన్నిధిలో సాయి సురేఖ డాన్స్ అకాడమీ వారి కూచిపూడి నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఆలయ ఈవో కే గాయత్రి చేతుల మీదుగా కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పసిఫిక్ రీచ్ సముద్ర దశ వ్యాయామం

### మూడు సబ్స్ త్రీ మేట్స్ త్రీ డేస్

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



ఎక్స్ పి ఆర్ -25 పూర్తి స్థాయి రెస్క్యూ ఆపరేషన్లను నిర్వహించిన సమయంలో దక్షిణ చైనా సముద్రంలో విదేశీ జలాంతర్గాములతో భారత నావికాదళం విజయవంతంగా తొలి తొలిసారి నిర్వహించారు. మూడు రోజులలో ఆర్‌ఓవి ఆపరేషన్‌లతో సహా మూడు విజయవంతమైన సహచరులు, పెరుగుతున్న ప్రపంచ రెస్క్యూ సామర్థ్యాలను ప్రదర్శించారు. ఈ మైలురాయి ప్రపంచ జలాంతర్గామి రెస్క్యూ పట్ల మా సంసిద్ధత, పరస్పర చర్య నిబద్ధతను చెబుతుంది, భారతదేశం నమ్మదగిన సముద్ర భాగస్వామిగా సముద్రంలో ప్రాంతీయ భద్రత మానవతా ప్రతిస్పందనకు చురుకైన సహకారిగా నిరూపించబడింది.

## హోమ్ స్టే నిర్వాహకురాలితో ముఖ్యమంత్రి ముఖాముఖి

### వర్చువల్‌గా భాగస్వామమైన జిల్లా కలెక్టర్, పర్యాటక శాఖ అధికారులు



విశాఖపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

విశాఖపట్నంలోని సిరిపురం వద్ద పర్యాటకుల కోసం ప్రత్యేకంగా హోం స్టే నిర్వహిస్తున్న రేణు గుప్తాతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖాముఖి నిర్వహించారు. ఆమె వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. పర్యాటకుల సంతృప్తి, అభిప్రాయాల గురించి ఆమెను ఆరా తీశారు. పర్యాటకులకు వంటలేమైనా వండి పెడతారా.. వారితో మమేకం అవుతారా.. నగర విశేషాలను చెబుతారా వంటి విషయాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన హోం స్టే విధానం గురించి అందరికీ తెలిసిందే. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన వేడుకల వేదిక నుంచి ముఖ్యమంత్రి రేణు గుప్తాతో ప్రత్యేకంగా మాట్లాడారు. నార్త్ ఇండియా నుంచి విశాఖ వచ్చిన ఆమె గత కొన్ని సంవత్సరాల నుంచి తన భర్తతో కలిసి ఇక్కడే ఉంటున్నామని.. ఇదివరకు వ్యాపారం చేసిన అనుభవం ఉందని రేణు గుప్తా ముఖ్యమంత్రికి వివరించారు. హోమ్ స్టే నిర్వహణ ద్వారా నెలకు రూ.40 వేల వరకు ఆదాయం వస్తోందని తెలిపారు. దీని వల్ల పర్యాటకులతో మమేకం అయ్యే అవకాశం లభిస్తోందని... కొత్తకొత్త విషయాలు తెలుస్తున్నాయని రేణు గుప్తా పేర్కొన్నారు. సిరిపురంలోని ఆమె ఇంటి నుంచి వర్చువల్‌గా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి జె.మాధవి, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దుర్గాదేవి పూజా మహోత్సవాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



శ్రీ దుర్గాదేవి శరవన్నవ రాత్రులు పూజా మహోత్సవములు దొండపర్తి గ్రామం శ్రీరామ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారు. 27వ వార్డు జనసేన అధ్యక్షులు చంటి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. గంగిరెడ్ల పైడి నాయుడు, అల్లూరి నాగేందర్ రెడ్డి, పేరి శెట్టి గణేష్, పాలికల పెదరాజు, పి.గణేష్, గంగిరెడ్ల రాజేష్ పాల్గొన్నారు.

## పదోన్నతులపై వెళ్లిన విజయకుమార్, మీనాకుమారిలకు ఘన సన్మానం

పద్మనాభం, సెప్టెంబరు 27,ప్రభాతవార్త



పదోన్నతులపై వెళ్లిన పద్మనాభం మండల ఎండిఒ విజయకుమార్, ఈఒ ఆర్‌డి మీనా కుమారిలను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కె రాంబాబు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు ఘనంగా సన్మానించారు. శాలువాలు, బహుమతులు, పూలమాలలతో సన్మానించారు. మండల అభివృద్ధిలో వారు చేసిన సేవలను కొనియాడారు.ఎండిఒ విజయకుమార్ నిబద్ధతతో ప్రభుత్వ పథకాలను అమలు చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడిగా పి.భాస్కర రావు

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అత్యున్నత పరిశ్రమల సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్), విజయవాడలో జరిగిన దాని వార్షిక సర్వసభ్య సమావేశంలో పోట్లూరి భాస్కర రావును 2025-27 రెండేళ్ల కాలానికి అధ్యక్షుడిగా తిరిగి ఎన్నుకున్నట్లు ప్రకటించింది. ఏపీ ఛాంబర్స్ యొక్క జనరల్ బాడీ బహుదొడ్డ రాజశేఖర్‌ను ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గాబీ రావురి సుబ్బారావును జనరల్ సెక్రటరీగా ఎస్. అక్కయ్య నాయుడును కోశాధికారిగా బీ. సిద్ధా సుధీర్‌ను వైస్ ప్రెసిడెంట్ (సెంట్రల్ జోన్)గా ఎ.లీలా రాణిని వైస్ ప్రెసిడెంట్ (విశాఖపట్నం జోన్)గా కె.వి.చౌదరిని వైస్ ప్రెసిడెంట్ (రాయలసీమ జోన్)గా ఎన్నుకుంది. వ్యాపారం, వాణిజ్యం, పరిశ్రమలలోని ప్రతి ప్రధాన విభాగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న 78 సెక్టోరల్ అసోసియేషన్లతో, ఏపీ ఛాంబర్స్ ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రాతినిధ్యం వహించే పరిశ్రమల సమాఖ్యగా స్థాపించారు. పెట్టుబడులను ప్రోత్సహించడం రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి నిరంతర విధాన అడ్వకసీ అందించడంలో ఈ ఛాంబర్స్ ముందంజలో ఉంది.

## మసకబారుతున్న ఏయూ ప్రతిష్ట!

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఏయూ ప్రతిష్ట మసకబారుతోంది. వైస్ ఛాన్సలర్(వీసీ) తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో.. విదార్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వీసీగా నియమితులైనప్పటి నుంచి ఏయూలో వివాదాలు రాజుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక విద్యార్థికి ఆక్సిజన్‌ను అందించలేకపోయిన పరిస్థితుల్లో ఏయూ వీసీపై తీవ్ర ఆరోపణలు రావడం.. విద్యార్థులు ఆందోళనకు దిగడం.. ఆ తరువాత ప్రభుత్వ పెద్దల జోక్యంతో సద్దుమణగడం కూడా జరిగిపోయింది. ఆక్సిజన్‌ని అందించే అంశాన్ని పక్కనపెడితే.. పలు వివాదస్పద అంశాలు చోటుచేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రయివేటు విద్యా సంస్థలకు మేలు చేకూర్చే విధంగా తొలి నుంచి ఆయన నిర్ణయాలున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఏయూలో వివిధ హోదాల్లో నియామకం చేసిన పలువురు అధికారులు కూడా.. ప్రయివేటు విద్యా సంస్థలకు చెందడంతో తొలి నుంచి వీసీపై ఆరోపణలు వస్తున్నాయి. ప్రయివేటు విద్యా సంస్థలకు మేలు చేయడంలో భాగంగానే వీసీ నిర్ణయాలున్నట్టు తెలుస్తోంది. వీసీగా నియమితులై ఏడాది కాకముందే.. వివిధ ఆరోపణలు చిక్కుకుంటూ.. ఏయూ ప్రతిష్టను మంటగలిపినట్టు విద్యార్థులే ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు కనీస సదుపాయాలను కల్పించడంతో పాటు.. మూడో కంటికి తెలియకుండా వివిధ నియామకాలను సైతం చేసినట్టు తెలుస్తోంది.

### పాలనపై తప్పిన పట్టు!

ఏయూ వీసీగా పగ్గాలు చేపట్టిన నాటి నుంచీ పాలనపై పట్టు తప్పిందనే చెప్పాలి. అన్నం సరిగ్గా లేదని ఒకసారి... కనీస సౌకర్యాలు లేవని మరోసారి. నియామకాల్లో అన్యాయం జరుగుతోందంటూ ఇంకోసారి ఇలా వరుస వివాదాల్లో ఏయూ వీసీ కూరుకుపోతున్నట్టు తెలుస్తోంది. అన్నం సరిగా లేదంటూ విద్యార్థులు రోడ్డెక్కడం గతం వరకూ బాగా తగ్గింది. అయితే... వీసీగా రాజశేఖర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మరోమారు నాణ్యతలోపించిన ఆహారాన్ని అందిస్తున్నారంటూ విద్యార్థులు పలుమార్లు రోడ్డెక్కారు,. ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇప్పటివరకు విద్యార్థులు దాదాపు మూడు.. నాలుగు సార్లు ఆందోళన బాట పట్టినట్టు తెలుస్తోంది.

### మెరుగైన వైద్య సౌకర్యాలే వుండేవి...

గతం వరకూ ఏయూ మెరుగైన వైద్య సౌకర్యాలే వుండేవని విద్యార్థులు వివరిస్తున్నారు. అయితే... ఏయూ వీసీగా బాధ్యతలు స్వీకరించిన రోజునే కొన్ని సమస్యలను విద్యార్థులు.. వీసీ దృష్టికి తీసుకొని వెళ్ళడం.. ఆ సమస్యలను వీసీ భేఖాతర్ చేసేయడం కూడా జరిగిపోయింది. ఈ కారణంగానే ఏయూ వైద్యశాలలో ఆక్సిజన్ అందక ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. మరో విద్యార్థిని కూడా ఇదే సమస్యతో వున్నప్పటికీ.. ఆమె ఆరోగ్యం నిలకడగానే వుందని తోటి విదార్థులు వివరిస్తున్నారు. డెంగ్యూ జ్వరంతో ఇబ్బందులు పడుతున్న ఆ విద్యార్థినికి కూడా ఆక్సిజన్ అందక చాలా ఇబ్బందులు పడిందని.. ఎట్టకేలకు ఆమె ఆరోగ్యం బాగానే వుందని చెబుతున్నారు. నిజానికి ఏయూలో ఎప్పుడూ మెరుగైన వైద్య సౌకర్యాలే ఉండేవి. కోవిడ్ సమయంలోనూ ఏయూలో ఏకంగా 600 మంది విద్యార్థులకు ప్రత్యేక గదులను కేటాయించడం తెలిసిన విషయమే. కోవిడ్ సమయంలో ప్రయాణానికి అనుమతి లేని 500 మంది విదేశీ విద్యార్థులకు టీకాలు లభించని సమ యంలో కూడా టీకాలు వేయించిన ఘనత ఏయూకు వుంది. అయితే.. ప్రస్తుత పరిస్థితుల్లో వీసీ కేవలం ఆక్సిజన్ అందించలేకపోయారన్న వేదన విద్యార్థుల్లో నాటుకుపోయింది.

### రూ.లక్ష కేటాయింపు కోసం ఆరు సార్లు ఫైల్ వెనక్కి...

ఏయూ వీసీ ఉండేందుకు రిజిస్ట్రార్ బంగ్లాను రూ.64 లక్షలతో మరమ్మతులు చేయించుకున్నట్టుగా ఆరోపణలున్నాయి. దాదాపు రూ.64 లక్షలతో బంగ్లాకు మరమ్మతులు చేయించుకున్న ఆ ఏయూ బాస్.. ఓ డాక్టర్ వుండేందుకు ఓ క్వార్టర్ మరమ్మతు కోసం పంపిన రూ.లక్ష విలువైన కేటాయింపు ఫైల్ ఆరుసార్లు వెనక్కి తిప్పి పంపినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా.. ఏయూ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డాక్టర్ నివాస క్వార్టర్‌లో మరమ్మతులు చేయించాలని కోరినా పట్టించుకోకపోవడం వివాదాలకు కారణమైందనే చెప్పాలి.

## అన్ని అవకాశాలు ప్రజలకు కల్పించండి..

9వ పేజీ తరువాయి ..

మండలి ఏ విధంగా నిర్వహించబోతుంది.. తన బాధ్యతలను తెలియజేయమని వారికి ఆదేశించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆర్డి రవీంద్రనాథ్ మాట్లాడుతూ పర్యవరణానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ప్రపంచంలోనే అతి రెండో పెద్ద కంపెనీ అని చెప్పారు. ఏ ఎం ఎన్ ఎస్ జీవన్ మార్కని ఉన్నారు ఈ కంపెనీ జాతీయ స్థాయి ప్రపంచ దేశాల్లో నిరూపించేయని అన్నారు. 40 మెట్రిక్ టన్నులు లక్ష్యంగా కంపెనీ చేరుకోబోతుందని వెన్ను ముక్కగా ఏ ఎం ఎం ఎస్ నిలబడుతుందని అన్నారు. 2047 వికసిత్ భారత్ లో భాగంగా 2025 సంవత్సరానికి 150 మెట్రిక్ టన్నులు మించి 2030 నాటికి 200 మెట్రిక్ టన్నులకు చేరుకోబోతుందని అదే లక్ష్యం అని చెప్పారు. మరో పది సంవత్సరాల్లో కీలకంగా మారుతుందని తెలియజేశారు. ఎటువంటి కాలుష్యం ఉండదని సముద్రంలోకి ఒక చుక్క నీరు కూడా విడిచి పెట్టడం ఉండదని పైప్ లైన్ ద్వారా నూటికి నూరుశాతం శుద్ధి చేయడం జరుగుతుందని వివరించారు. కాలుల్లోకి గాని సముద్రాలలో గాని విడిచి పెట్టేది లేదని చెబుతూ స్టీల్ ప్లాంట్ సంబంధించి గ్రీన్ బెల్ట్ కే 670 ఎకరాలు కేటాయించడం జరిగిందని, గ్రూప్ టాప్ సోలార్ 30 మెగావాట్ల విద్యుత్ తో ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 128 కోట్ల రూపాయలతో మార్గదర్శకాలను సిద్ధం చేసిందని, పటిష్టమైన వ్యవస్థ అధిక నాణ్యత అందిస్తామని పర్యావరణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని చెప్పారు. నూతనంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రామచంద్రమూర్తి మాట్లాడుతూ 3555 ఎకరాలు పారిశ్రామిక పార్కు లో భాగంగా స్టీల్ ప్లాంట్ 2020 ఎకరాల భూకైంచడం జరిగిందని అన్ని పర్యవన అనుమతులు ఇచ్చారని ఈ ప్రాంతంలోని నెలకొల్పేందుకు అన్ని మార్గాలు ఉన్నాయని పోలవరం కాలువ నుంచి నీటి సరఫరా జరుగుతుందని ఆయన చెప్పారు. 67 వేల 350 కోట్ల రూపాయలతో నిర్మించడంతోపాటు ఒక్క పర్యవరణానికి 3450 కోట్లు కేటాయించడం జరిగిందని, ఇతర నిర్వహణకు 340 కోట్లు కేటాయించారని ,ఈ విధంగా రూపుదిద్దుకోబోతుందని చెప్పారు కూడా బయటకు పంపించడం జరుగుతుందని, మత్స్యకారులకు ఎటువంటి అన్యాయం జరగదని చెప్పారు ప్రధానంగా విద్య ,వైద్యం మౌలిక వసతులు కల్పించడం కోసం ఎనిమిది గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలకు 168 కోట్లు కేటాయించడం జరిగిందనిచెప్పారు. ఎంత మెగావాట్లు విద్యుత్ తయారీ అవుతుందనేది మెట్రిక్ టన్నులు వారీగా తెలియజేశారు. అనంతరం ప్రజాభిప్రాయ సేకరణకు సభకు హాజరైన వారిని మాట్లాడేందుకు అవకాశం కల్పించారు సుమారు 48 వరకు వారి వారి అభిప్రాయాలను తెలియజేస్తూ స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని, నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అన్ని విభాగాలు అందించాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆర్ కార్డు ఇవ్వాలని, పూర్తిస్థాయిలో నమ్మకం కలిగినట్లు హామీ ఇవ్వాలని, వృత్తి దారులను ఆదుకోవాలని, దళితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని, గుల్ల బట్టి కార్మికులను ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎవరి అభిప్రాయాలు తెలియజేస్తూ స్టీల్ ప్లాంట్ రావడం మంచిదేనని స్వాగతిస్తున్నామని, ప్రధానంగా స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు కల్పించాలని, తెలిపారు. ఒక సిపిఎం పార్టీకి చెందిన కేంద్ర కమిటీ నాయకులు కే. లోకనాథం తోపాటు సిపిఎం నాయకులు అప్పలరాజులు మాట్లాడుతూ స్టీల్ పంటకు సంబంధించిన 19 పేజీలు మార్పు చేయాలని, తప్పుడుగా ఉన్నాయని మేము వ్యతిరేకిస్తున్నాం అంటూ చెప్పగా సిపిఐ నాయకులు జల్లూరు ప్రభాకర్ రావు మాట్లాడుతూ స్టిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రయత్నాలు చేయాలని ఇచ్చిన హామీలను సకాలంలో నెరవేర్చాలని చెప్పారు .మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ,జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టిడిపి పాయకరావుపేట నియోజక వర్గం కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి జడ్పిటిసి గోసల కాసులమ్మ, గింజల లక్ష్మణరావు ఎంపీపీ బొలిశెట్టి గోవిందు, తల్లా భార్గవ్ మనిషా బేగం, సీరం నరసింహమూర్తి, కోసూరి శ్రీనివాసరావు, వెలగా సుధాకర్, ప్రసాదుల శ్రీను, ఏడిద సత్యనారాయణ, గరికిన సింహాద్రి తోపాటు పలువురు మత్స్యకార నాయకులు, గ్రామాలకు చెందిన నాయకులు వారి వారి అభిప్రాయాలను తెలిపారు. బల్క్ డ్రగ్స్ భూములు కూడా రద్దుచేసి స్టీల్ ప్లాంట్‌కు తీసుకోవాలని మత్స్యకారులు ఆదుకోవాలని, నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని రామకృష్ణ మాట్లాడుతూ చెప్పారు. మత్స్యకారులకు న్యాయం చేయాలని నరసింహుమూర్తి కోరారు. టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ తో పాటు పలువురు టిడిపి నాయకులు మాట్లాడేటప్పుడు మంత్రి అనిత కోసం మాట్లాడినప్పుడు జేజేలు కొట్టారు. సుమారు 3000 మంది హాజరైన ఈ ప్రజాభిప్రాయ శాఖలో అనుకూలంగా మాట్లాడడంతో సంతోషంగా వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రమాణాలు పర్యావరణ నిర్వహణ ప్రణాళిక నిరంతర పర్యవేక్షణ అంశాలన్నీ చట్టబద్ధత నిబంధనల ప్రకారం అమలు చేయబడతాయని తెలిపారు. యొక్క ప్రజాభిప్రాయ శాఖలను పూర్తిస్థాయి వివరాలు పంపించబడడం జరుగుతుందని అనంతరం పర్యావరణ పై నిర్ణయం తీసుకోవడం జరుగు తుందని చెప్పారు. ప్రాజెక్టుకు సంబంధించిన బోధి గల్లంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇప్పటికే ప్రజలకు తెలియజేయడం జరిగిందని భవిష్యత్తులో ఇంకా అందరం అభివృద్ధికి ముందుకు సాగుతామని ఆమె తెలియజేశారు. రాష్ట్ర పర్యవరణ శాఖ అధికారులతో పాటు జిల్లా పర్యావరణ అధికారులు, ఆర్డీవో వివి రమణ, తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి ల తోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్, సీఐకే. కుమార్ స్వాములు చర్యలు చేపట్టారు.

## జీవీఎంసీలో దుర్గమ్మ భక్తులకు అన్న ప్రసాదం



విశాఖపట్నం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఆవరణంలో కొలువైన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి దసరా నవరాత్రి మహోత్సవంలో భాగంగా జీవీఎంసీ ఉద్యోగుల సహకారంతో శనివారం జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, 3వ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్‌ల చేతుల మీదుగా భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు మాట్లాడుతూ జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగుల సహకారంతో శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా మహోత్సవ కార్యక్రమాలు ప్రతీ ఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగుల సహకారంతో భక్తులు అన్న ప్రసాదం అందించడం జరిగినదని, దుర్గమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని, దుర్గ అమ్మవారు అన్నివేళలా తమ భక్తులను కాపాడుతుందని, అందరికీ ఆయరారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. అమ్మవారి ప్రసాదాన్ని జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు ఉద్యోగులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి కమిటీ సభ్యులు ఓమ్మి సురేష్, జగన్, రాజేష్, ప్రకాష్, భాస్కర్, అప్పలరాజు, తదితర జివిఎంసి ఉద్యోగులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలి : సిపి శంఖబత్ర బాగ్చి




గాజువాక,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

అవినీతి రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలి.. నగరపోలీస్ కమీషనర్ శంఖబత్ర బగచి పేర్కొన్నారు. మల్కాపురం సెంటెన్స్ కాలేజీలో నిర్వహించిన విజిలెన్స్ ఎవర్నెస్ కార్యక్రమంలో శనివారం నగర పోలీస్ కమిషనర్ శంఖబత్రబాగిచి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉద్యోగులు అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలని తనకు తానుగా నిజాయితీగా ఉంటూ చుట్టూ ఉన్న అవినీతి అధికారుల సమాచారం ఇచ్చి దేశ అభివృద్ధికి పాటుపడాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఏసీపీ కాళిదాసు, మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు, ఎస్ఐ, సెంటెన్స్ కళాశాల ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ చేనేత రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఈశ్వరి పలివేల

విశాఖపట్నం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



విశాఖ నగరానికి చెందిన ఈశ్వరి పలివేలకు వైఎస్సార్ సీపీచేనేత రాష్ట్రఅధికార ప్రతినిధిగా నియమించినట్లు వైఎస్సార్ పార్టీ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు ఈసందర్భంగా ఈశ్వరి పలివేల మాట్లాడుతూ రెండో సారి చేనేత రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధిగా తనని నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె.రాజుకి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు తన సహచర మిత్రులతో కలసి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అని చెప్పారు. తనకు రెండో విడత పదవి తనకు వచ్చిందంటే డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, రవిరెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడద రమణి కుమారి మరియు వైయస్ఆర్ పార్టీలో ఉన్న ప్రతి నాయకులు కార్యకర్తలు ఎంతగానో సహకరించారని వారందరికీ పేరు పేరున ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# లలితా త్రిపుర సుందరి దేవిగా దుర్గమ్మ



మాధవధార, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

స్థానిక 51వ వార్డు సీతాన గార్డెన్స్‌లో వెలసిన కనకమహాలక్ష్మి, గాయత్రీ దేవి, దుర్గా దేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహోత్స వాల సందర్భంగా ఆరవ రోజు అమ్మవారిని లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్దఎత్తున మహిళలు సామూహిక కుంకు మార్చనలో పాల్గొన్నారు. భక్తులకు కావాల్సిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కీర్తి తెలిపారు. ఈనెల 30వ తారీఖున మధ్యాహ్నం 12 గంటల నుంచి సుమారు 5000 భక్తులకు భారీ అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజా సమస్యలపై అధికారులను నిలదీసిన ఎంపిటీసీలు, సర్పంచ్‌లు



పద్మనాభం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాల లో నెలకొన్న ప్రజా సమస్యలపై అధికారులను ఎంపిటీసీలు, సర్పంచ్‌లు అధికారులను నిల దీసారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కె.రాం బాబు అధ్యక్షతన అధికారులు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమా వేశంలో ముందుగా ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రైవేటు పాఠశాల బస్సులు తరచుగా ప్రమాదాలు జరిగి విద్యార్థులు మృతి చెందడమే కాకుండా గాయాలపాలైనా యాజమాన్యాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎంఈఓ రమణను నిలదీసారు. అలాగే వర్షాకాలంలో సీజనల్ జ్వరాలు సోకకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను అదేశించారు. సర్పంచ్ చిన్నారావు మాట్లాడుతూ సుమారు ఆరు సంవత్సరాల క్రితం ఉన్న రైతులకు మాత్రమే తప్ప, మిగిలిన రైతులకు ఎందుకు అన్నదాత సుఖీభవ నిదులు పడలేదని వ్యవసాయ అధికారిని నిలదీసారు. ఎంపిటీసీలు సూరప్పడు, రమణరాజు మాట్లాడుతూ ఇనాం భూముల రైతులకు పట్టాలు లేవు కాబట్టి ఆధారకార్డపై యూరియా ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న కాలనీలకు బిల్లులు ఇవ్వడపై ఆయన హౌసింగ్ అధికారులును నిలదీసారు.ఎఎంసి చైర్మన్ రామస్వామినాయుడు, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, పాల్గొన్నారు.

# వ్రిందాలో అరుదైన శస్త్ర చికిత్స




ఆరిలోవ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

కోటి మందిలో ఒకరికి మాత్రమే వచ్చే అరుదైన వ్యాధికి వ్రిందా ఆసుపత్రిలో వైద్య నిపుణులు దిగ్విజయంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. సూడో మిక్సోమా పెరిటోనై అనే వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.వంశీధర్ పుత్రేవు వైద్య బృందం దాదాపు పది గంటలసేపు శ్రమించి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆరిలోవ హెల్త్ సిటీలో గల వ్రిందా ఆసుపత్రిలో శ్రీకాకుళం జిల్లా రాజాం చెందిన ఒక రోగి పొట్టలో జిగురు లాంటి ద్రవం చేరిందని ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం వచ్చారు. డాక్టర్లు పరిశీలించి పలు పరీక్షలు నిర్వహించి అపెండికక్స్ లో ట్యూమర్ ఉందని నిర్ధారించారు. దీనిని సూడో మిక్సోమా పెరిటోనై వ్యాధిగా డా.వంశీ తెలిపారు. అయితే శస్త్ర చికిత్స చేసి ట్యూమర్‌ని తొలగించాల్సిన అవసరం ఉందని తెలపడంతో అందుకు రోగి అంగీకారం తెలియజేశారు. దీనితో ఈ ఆపరేషన్ దాదాపు పది గంటలు చేయాల్సి వచ్చిందని, ఆపరేషన్ చేస్తున్న సమయంలో ఉదరములో హిపిక్ అనే పరికరం ద్వారా కిమోతెరిపిని ఇచ్చి శస్త్ర చికిత్స చేయడం జరిగిందని డా.వంశీ తెలిపారు. పేషెంట్ ప్రస్తుతం కోలుకోని ఆరోగ్యంగా ఉన్నార న్నారు. తొలిత డాక్టర్ అప్పలనాయుడు లాప్రోస్కోపి ద్వారా పరిశీలించగా సూడో మిక్సోమా పెరిటోనై అనే వ్యాధిగా గుర్తించినట్లు డా.వంశీ పేర్కొన్నారు. వెంటనే ఎనస్తీషియా విభాగాధిపతి డాక్టర్ హరికృష్ణ సహకారంతో వైద్య బృందం అరుదైన ఈ శస్త్ర చికిత్సను దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలియజేశారు.

# గాజువాక తెలుగు యువత కమిటీ ఏర్పాటు



గాజువాక,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

తెలుగు యువత గాజువాక నియోజకవర్గ నూతన కమిటీ 18 మందితో ఏర్పాటైంది. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు వివరాలు వెల్లడిం చారు. అధ్యక్షుడుగా మానా పురం గణపతిరావు, ప్రధాన కార్యదర్శిగా వియ్యపు నరేష్, ఉపాధ్యక్షులుగా తుంపాల రమేష్,టేకేటి అప్పలరాజు, కంచిపాటి అప్పలరాజు, సోంపల్లి లోకేష్ చౌదరితో పాటు మరో 12 మందికి కమిటీలో స్థానం కల్పించినట్లు తెలిపారు. పార్టీలో భాగమైన తెలుగు యువత సమర్ధవంతంగా పని చేస్తూ అందరికీ ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు. యువత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కమిటీ పనిచేస్తూ పార్టీలో ప్రత్యేక స్థానాన్ని పొందాలని కోరారు.రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు, సూచనలకు పనిచేస్తూ ముందుకు వెళతామని అధ్యక్షుడు గణపతిరావు తెలిపారు. వార్డుల వారీగా పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఈశ్వరరావు, మహేష్, భార్గవ్, సాయి వర్మ,నక్కా గంగరాజు, నాగేశ్వరరావు, సురేష్, ఆనంద్ స్వరూప్, వివేక్ చంద్ర, దయాకర్, మురళీ మోహన్ గుప్తా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కోడి పందాల స్థావరంపై సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలోని చైతన్య నగర్ ప్రాంతంలో డబ్బులు పణంగా పెట్టి కోళ్ల పందెం ఆడుచున్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ అప్పలనాయుడు కు సమాచారం అందింది. దీంతో శనివారం సాయంత్రం 5 ఐదు గంటలకు తమ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతం పై దాడి చేశారు. ఈ మేరకు అక్కడ కోడిపందాలు ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు.. వారి నుండి 4 పందెం కోళ్లు, నగదు రూ.5180లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని ఎంవిపి పోలీసులకు అప్పగించారు.



## పద్మనాభం మండల పూర్తిస్థాయి ఎండిఒగా రూపేష్ బాధ్యతలు స్వీకరణ

పద్మనాభం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

పార్వతీపురం మండల అభివృద్ధికారి కించాడ రూపేష్ పద్మనాభం మండల పరిషత్ కార్యాలయ పూర్తి స్థాయి అభివృద్ధి అధికారిగా శనివారం పదవీ బాధ్యతలు బాధ్యతలు సీకరించారు. పద్మనాభం ఎండిఒగా పనిచేసిన విజయకుమార్ చింతూర్ డివిజన్ అధికారిగా పదోన్నతిపై వెళ్లిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. దీంతో శుక్రవారం ఎఫ్ఎసి ఎండిఒగా నగేష్ పదవీ బాధ్యతలు స్వీకరించగా, శనివారం పూర్తిస్థాయి ఎండిఒగా రూపేష పదవీ బాధ్యతలు సీకరించారు.

# రోబోటిక్‌తో కార్డియాక్ బైపాస్ సర్జరీ విజయవంతం

ఆరిలోవ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి సారిగా రోబోటిక్ సహాయంతో కరోనరీ అర్టీరీ బైపాస్ సర్జరీని కేర్ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఇంతవరకు ఈ అత్యాధునిక రోబోటిక్ బైపాస్ సాంకేతికత ముంబాయి, ఢిల్లీ, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండేది కానీ ఇప్పుడు విశాఖ ప్రజలు తమ సొంత నగరంలోనే ఈ అత్యాధునిక చికిత్సలో అందుబాటులోకి తీసుకువచ్చారు కేర్ వైద్యులు. వివరాల్లోకి వెళితే.. 54 ఏళ్ల సతీష్ అనే రోగి ట్రిపుల్ వేసెల్ డిసీజ్ తో కరోనరీ అర్టీరి వ్యాధి ఉన్నట్లు కేర్ వైద్యులు నిర్ధారించారు. రోగి కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉండడంతో ట్రెడ్మిల్ టెస్ట్ చేయించగా పాజిటివ్ రావడంతో కరోనరీ యాంజియోగ్రామ్ చేశారు. మూడు ప్రధాన కరోనరీ ధమనుల్లో తీవ్రమైన బ్లాక్ కేజీలు కనిపించడంతో కేర్ కార్డియా టీం రోబోటిక్ సాయంతో మిమ్మల్ని ఇన్వెస్సివ్ కరోనరీ సర్జరీ చేయాలని నిర్ణయించుకొని ఆధునిక వైద్య సాంకేతికతో ఈ శాస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ రోబోటిక్ సహాయక కార్డియాక్ బైపాస్ సస్త్ర చికిత్స విజయాన్ని మా క్లినికల్ బృందం సాధించిందన్న గౌరవం మాకు ఉందన్నారు. చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథూర్, కార్డియాక్ సర్జరీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్ విజయ్ పాల్గొన్నారు.

## క్రూజ్ కలనరీ అకాడమీ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త

క్రూజ్ కలనరీ అకాడమీ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్రూజ్ కలనరీ అకాడమీ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ విద్యార్థులు సాగరతీరంలో గల ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుండి వైఎంసిఏ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా పర్యాటక రంగ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ టూరిజం జిల్లా అధికారి మాధవి మాట్లాడుతూ విశాఖ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దరమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. విశాఖలోని అన్ని పర్యటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ పర్యాటకులకు ఎన్నో వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. క్రూజ్ కలనరీ అకాడమీ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ సంస్థ డైరెక్టర్లు టీ ప్రభాకర్, రోహిత్ సయ్యద్, సిఓఓ నజియా, ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు మాట్లాడారు. తమ సంస్థలో చదువుతున్న విద్యార్థులకు పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు లభించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో పర్యాటక శాఖలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని తమ విద్యార్థులకు పర్యాటక శాఖలో రాణించేందుకు అవసరమైన ఖర్చీదును ఇస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అడ్మిన్ లోకేశ్వరి, హెచ్ఆర్ మేనేజర్లు నితీష్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సదరన్ ఎడ్యుకేషన్ కల్చరల్ ఫెస్ట్

## ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు -జ్యోతి ప్రజ్వలన చేసి, కల్చరల్ ఫెస్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

విద్యతోనే ఏదైనా సాధించవచ్చునని, ప్రతి విద్యార్థి విద్యపై మక్కువ చూపించాలని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం ఉడా చిల్డ్రన్ ఏరినలో సదరన్ ఎడ్యూకేషన్ ఇనిస్టిట్యూషన్స్ యాన్యువల్ కర్చరల్ ఫెస్ట్‌తో పాటుగా సదరన్ ఇంటర్నేషనల్ హోటల్ మేనేజ్మెంట్ 11 సంవత్సరాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, ఉపాధి అవకాశాలు సైతం కల్పిస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సంస్థలు స్థాపించాలని ఆయన అభిప్రాయపడ్డారు. లక్ష్య సాధన లో ప్రతి ఒక్కరూ కష్టపడి విజయ తీరాలకు చేరుకోవాలని అన్నారు. 11 సంవత్సరాలలో సదరన్ గ్రూప్ అంచలంచెలుగా ఎదగడం వెనుక తన సహచరులు, ప్రభుత్వ ప్రతినిధులు, మీడియా సహకారం ఎంతో ఉందని సదరన్ గ్రూప్ సంస్థల చైర్మన్ సతీష్ పొన్నం తెలిపారు. అనంతరం విశిష్ట అతిథి లుగా హాజరైన డాక్టర్ సాయి దిలీప్, డాక్టర్ శిరీష రాణిలు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ లక్ష్య సాధనలో కష్టపడి ఉన్నత శిఖరాలు కు చేరుకోవాలని ఆకాక్షించారు. సదరన్ అధినేత సతీష్ అతిధులకు వంశీకృష్ణతో పాటుగా డాక్టర్ సాయి దిలీప్, డాక్టర్ శిరీష రాణి, డాక్టర్ దీప్తి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా విశేష ప్రతిభ కనబరిచిన స్టూడెంట్స్‌కు సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో సదరన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ స్టూడెంట్స్, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాన్యువల్ కల్చరల్ ఫెస్ట్ సందర్భంగా విద్యార్థి, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కళా ప్రదర్శలు అందరినీ ఎంతగానో ఆలరించాయి.

# ఐవీఎల్పీకి డా.బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎంపిక

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్ (ఐవీఎల్పీ)లో పాల్గొనడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొఫెసర్ కు అరుదైన గౌరవం లభించింది. భారతదేశం నుంచి మాజీ ప్రధానుల తర్వాత ఒక ఆచార్యునికి ఈ తరహా గౌరవం దక్కడం ఇదే ప్రథమం. అమెరికా ప్రభుత్వం నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ఒకటైన ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్ (ఐవీఎల్పీ)లో పాల్గొనడానికి డా.బి.ఆర్.అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ మేకా జేమ్స్ స్టీఫెన్ ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 18 వరకు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో జరగనున్న ఈ కార్యక్రమంలో భారతదేశం నుండి ఏకైక ప్రతినిధిగా ప్రొఫెసర్ స్టీఫెన్ పాల్గొంటున్నారు. కార్యక్రమంలో భాగంగా మూడు వారాల పాటు అమెరికాలోని వాషింగ్టన్ డి.సి, సాన్ డియోగో-కాలిఫోర్నియా, ఫీనిక్స్-ఆరిజోనా, నార్తకరొలీనా రాష్ట్రాలను సందర్శించి యూనివర్సిటీ ఎంగేజ్‌మెట్ అనే అంశముతో కూడిన కార్యక్రమములలో పాల్గొంటారు. విభిన్న అంశాలపై నిర్వహించే కార్యక్రమాలు, సదస్సులలో పాల్గొని భారత దేశం తరపున ప్రత్యేక ప్రసంగాలు అందిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ వ్యాప్తంగా 25 దేశాల నుంచి కేవలం 25 మందిని అమెరికా ప్రభుత్వం ఎంపిక చేసి ఆహ్వానించింది. అదే విధంగా వీరిని అమెరికా ప్రభుత్వ అతిధులుగా ఆహ్వానిస్తూ ప్రత్యేక వీసాను (జే - 1) సైతం అమెరికా ప్రభుత్వం మంజూరు చేసింది.

# దుర్గామాతను దర్శించిన జనసేన సీనియర్ నేత మన్యాల శ్రీనివాస్

విశాఖపట్నం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త



విశాఖపట్నం దక్షిణ నియోజక వర్గం 29వ వార్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్ నిర్వహించారు. సెంచరీ క్లబ్ వంకల వీధి శ్రీ వరసిద్ధి వినాయక, షిరిడి సాయిబాబా మందిరం వద్ద బమ్మిడి భార్గవ్, నక్కిల్ల రాజేష్ ఏర్పాటుచేసిన శ్రీ దుర్గామాత మండపంలో అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన శుక్రవారం సందర్భం గా సామూహిక కుంకుమ పూజలు, శ్రీ అమ్మవారికి సారె ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్‌తో పాటు నక్కిల్ల నర్సింగ్ కూడా పాల్గొన్నారు. అంతోని నగర్ ప్రాంతంలో మహిళలు, యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత మండపాన్ని దర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అనేది హిందూ ధార్మిక సాంప్రదాయంలో చాలా ప్రముఖమైన పండుగ అని ఈ విశిష్ట సాంప్రదాయాలు, ఆచారాలు నవరాత్రిని శక్తి ఆరాధన, సానుకూల మార్పులకు, సామాజిక ఐక్యతకు, ఆధ్యాత్మిక పురోగతికి వేదికగా మారుతుందని తెలిపారు. ఎంతో భక్తి శ్రద్ధలతో జరుగుతున్న ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులందరిని కలిసికట్టుగా చూడటం చాలా ఆనందంగా ఉందని శ్రీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాలు నిర్వహించే ఉత్సవ కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

## డాక్టర్ వైఎస్ ఎస్ చంద్రశేఖర్, ప్రిన్సిపాల్, జవహర్ నవోదయ విద్యాలయ, కొమ్మాది



విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి అని విశాఖపట్నం లోని కొమ్మాదిలో ఉన్న జవహర్ నవోదయ విద్యా లయ ప్రిన్సిపాల్ డాక్టర్ వైఎస్ ఎస్. చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం ఫెనోమ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాయిరెడ్డి నాం చారయ్య తమ మాతృమూర్తి సూర్యకాంతం స్మృతికి గుర్తుగా బాయిరెడ్డి ఫౌండేషన్, ఫెనోమ్ సంస్థల సిబ్బంది, విద్యార్థులు వెయ్యి పండ్లు జాతి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని కోరారు. జాతీయస్థాయిలో తల్లికి వందనం పేరుతో చాలామంది మొక్కలు నాటుతున్నారు అని పేర్కొన్నారు. ఇది మంచి సాంప్రదాయమని దీనిని ప్రతి ఒక్కరు కొనసాగిం చాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితంగా జీవించాలన్నారు. మొక్కలు నాటడమే కాదు దాన్ని పెంచే బాధ్యత కూడా మనదే అని వివరించారు. పక్షులు గూళ్ళు పెట్టుకునే, ఔషధలు అందించే, పండ్లు కాయలు అందించే దేశీయ మొక్కలను విరివిగా పెంచాలని ఆయన కోరారు. ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలనె ఆలోచనతో తమ విద్యాలయంలో కూడా కూరగాయలు పండిస్తున్నామని వివరించారు. ఫెనోమ్ సంస్థ ప్రతినిధి పిండి శ్రీనివాస్ మాట్లాడుతూ బాయిరెడ్డి ఫౌండేషన్ నుండి తాము ఈరోజు జామ, నిమ్మ, సపోటా, రామాఫలం, సీతాఫలం, మామిడి, పనస, కొబ్బరి తదితర మొక్కలు నాటామన్నారు. తమ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాంచారయ్య వాళ్ళ అమ్మ బాయిరెడ్డి సూర్యకాంతం జీవితంలో చాలా సేవలు అందించారని, ఆమె గుర్తుగా తమ ఎండి సైతం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అని వివరించారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ సెక్రటరీ జె.వి. రత్నం, జవహర్ నవోదయ విద్యాలయం సిబ్బంది, ఫెనోమ్ సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి గ్రీన్ క్లైమేట్ టీంఎన్‌జిఒ వస్త్ర సంచులు పంపిణీ చేశారు.

# ప్రజల సౌకర్యార్థం మురుగు నీటి కాలువలు నిర్మించండి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ప్రజల సౌకర్యార్థం మురుగు నీటి కాలువల నిర్మాణం పనులు చేపట్టా లని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశిం చారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 6వ జోన్ 70, 87 వార్డులలో పర్యటిం చారు. ఈ పర్యటనలో జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 70వ వార్డులోని టీవిఎన్ కాలనీలో నాలుగు వీధులకు సంబంధించి కాలువలు లేక మురుగు నీరు పోయే మార్గం లేనందున ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. నాలుగు వీధులకు సంబంధించి మురుగు నీరు ఆ ప్రాంతంలో గల ఒక నివాసితుని ప్రైవేట్ స్థలము వద్ద అడ్డంకి ఏర్పడడం వలన నివాసితుల నివాసాల ముందు మురుగునీరు నిలిచిపోతుందని, తద్వారా బోరు నీరు కలుషితమవుతుందని, దోమలు అధికంగా వృద్ధి చెంది అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొని రాగా, కమిషనర్ స్పందిస్తూ.. మురుగు నీరు ప్రైవేట్ వ్యక్తి స్థలం మార్గం ద్వారా ప్రధాన కాలువకు వెళ్ళవలసిన అవసరం ఉన్నందున ఆ స్థలం మీదుగా వెంటనే కాలువ నిర్మాణం చేపట్టి ప్రధాన కాలువకు అనుసంధానం చేసి ఆ కాలనీలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మురుగునీరు సాఫీగా పారేలా కాలువ నిర్మాణం చేపట్టాలని జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రిని కమిషనర్ ఆదేశించారు. అలాగే ప్రైవేటు వ్యక్తి స్థలంలో కాలువ నిర్మాణం చేపడుతున్నందున ప్రత్యామ్నాయంగా ఆ స్థల యజమానికి ఇప్పటికే ప్రతిపాదించిన టిడిఆర్ జారీ ప్రక్రియకు సంబంధించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సిటీ ప్లానర్ మీనా కుమారికి కమిషనర్ ఆదేశించారు.

### త్రాగునీటి నాణ్యత పరీక్షలను పరిశీలించండి..

అనంతరం కమిషనర్ 87వ వార్డు సిద్ధార్థ నగర్‌లో నున్న జీవీఎంసీ 12 ఎమ్.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను స్థానిక కార్పొరేటర్ బొండా జగన్నాథంతో కలిసి పరిశీలించారు. ట్రీట్మెంట్ ప్లాంట్ ను అంతా కలియతిరిగి నీటి నాణ్యత పరీక్షల ప్రక్రియను క్షుణ్ణంగా కమిషనర్ పరిశీలించారు. నీటి నాణ్యతా పరీక్షలు సంబంధిత సిబ్బంది నిత్యం జరుపుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు నీటి నాణ్యతా పరీక్షలకు సంబంధించి నమోదు ప్రక్రియ సరిగా లేదన్నారు. నీటి నాణ్యతా పరీక్షలు, నమోదు ప్రక్రియ సక్రమంగా నిర్వహించేలా ఆపరేషన్స్ అండ్ మేనేజ్మెంట్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని జోనల్ కమిషనర్ కు ఆదేశించారు. ప్రజలకు అందించే తాగునీటిలో ఎటువంటి కలుషితం లేకుండా జాగ్రత్తలు పాటించేదా నిత్యం నీటి నాణ్యతా పరీక్షలు, వాటి నమోదు ప్రక్రియలను నిత్యం పరిశీలించా లని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు రాయల్ బాబును ఆదేశించారు. ఈ పర్యటనలో సిటీ ప్లానర్ మీనా కుమారి, డిసిపి వెంకటేశ్వరరావు, ఏసిపి వెంకట్రావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 9/27/2025 10:36 PM Page 1






# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి: కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



పోల వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు, గిరిజనులకు ప్రత్యామ్నాయ భూములివ్వాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం, చింతూరు డివిజన్ అధికారులు, తాహశీల్దారులు, పోలవరం పరిపాలనాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిరు. రైతులకు ప్రత్యామ్నాయ భూములు సేకరణ, పునరావాసం, పునరేర్పాట్లుపై సమీక్షించారు. నేటికీ చేపట్టిన పనులపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉత్పన్నం అయితే పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పునరావాస కాలనీలకు ప్రజలను తరలించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయం చేయడానికి అనువుగా ఉన్న భూములను సమీకరించాలని చెప్పారు. పునరావాస కాలనీలకు దూరంగా రైతులకు భూములు కేటాయిస్తే ప్రయోజనం ఉండదని, గ్రామాలకు రెండు మూడు కిలోమీటర్ల దూరం వ్యవసాయానికి భూములను కేటాయించాలని సూచించారు. ప్రతీ వారానికి పనిలో పురోగతి కావాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు అనువుగా ఉన్న భూములు మాత్రమే గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో పోలవరం పరిపాలనాధికారి వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడిఏ పిఓ బచ్చు స్మరణ్‌రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు పిఓ అపూర్వ భరత్, ప్రత్యేక ఉప కలెక్టర్ అంబేద్కర్, చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలో పలువురు తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## మేరా యువభారత్ సెలక్షన్ కమిటీ సభ్యులుగా మినుముల గోపాల పాత్రుడు ఎంపిక

పాడేరు,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మేరా యువ భారత్ అల్లూరి సీతారామరాజు సెలక్షన్ కమిటీ సభ్యులు గా మినుముల గోపాల పాత్రుడు నియమితులయ్యారు, కేంద్ర యువజన సర్వీసులు మరియు కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ సీఈఓ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు, అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలం మఠం గన్నేరు పుట్టు గ్రామానికి చెందిన గోపాల పాత్రుడు గతంలో ఏబీవీపీ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్) రాష్ట్ర నాయకులుగా జాతీయ కార్యవర్గ సభ్యులుగా 10 సంవత్సరాల పాటు ఫుల్ టైమర్‌గా పని చేశారు, అనంతరం బీజేపీలో చేరి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా క్రియాశీలంగా పని చేస్తున్నారు, పార్టీలో గోపాల పాత్రుని సేవలు గుర్తించిన అధిష్టానం మేరా యువ భారత్ సెలక్షన్ కమిటీ సభ్యులు గా నియమించింది, జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉండే ఈ కమిటీ లో తనకు అవకాశం రావడం అలాగే ఆత్మనిర్భం భారత్ తొలి అడుగుల వేస్తున్న దేశం దేశభక్తి క్రీడా ఉత్సాహాలను నింపుతూ కేంద్ర ప్రభుత్వం పథకాలు గ్రామాల్లో చేరే విధంగా యువజన సంఘాలతో యువకులతో కలిసి పని చేసే ఆలోచన కల్పించినందుకు ఆనందం గా ఉందని మినుముల గోపాల పాత్రుడు పేర్కొన్నారు, అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని ఆయన తెలిపారు, ఈ సందర్భంగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి,జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి, మాజీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ తదితరులకు పాత్రుడు ధన్యవాదములు తెలిపారు, ఈ సందర్భంగా గోపాల పాత్రుని కి పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఈగల్ టీం ఎవేర్నెస్ కార్యక్రమం.. ఇన్స్పెక్టర్ డి నాగార్జున

చింతపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



చింతపల్లి పంచాయతీ పెంటపాడు దగ్గర ఉన్న ఎస్ ఆర్ సి నేషనల్ హైవేరోడ్ వర్కర్స్ మరియు రోడ్ సేఫ్టీ అధికారులతో చింతపల్లి ఈగల్ టీం ఇన్స్పెక్టర్ డి నాగార్జున ఆధ్వర్యంలో డ్రగ్స్ వినియోగం నివారణపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో ఈగల్ టీమ్ ప్రత్యేక ఎవేర్నెస్ క్యాంప్ ఏర్పాటు చేశారు అక్కడ పనిచేస్తున్న కూలీలు, సిబ్బందితో నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వాడకం సమాజానికి, కుటుంబాలకు, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారుతోందని తెలియజేయడం జరిగింది. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, మానసిక ప్రభావాలు, కుటుంబ విభేదాలు వంటి దుష్పరిణామాలను వివరించటం జరిగింది అదేవిధంగాగంజాయి పండించడం, తరలించడం, రవాణా చేయడంవంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాలుపంచుకుంటే కఠినమైన శిక్షలు ఎదురవుతాయని తెలియజేయడం జరిగింది. ప్రజలు డ్రగ్స్ సంబంధిత అనుమానాస్పద సమాచారం గమనించినప్పుడు తక్షణమే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 తెలియజేయాలని కోరారు.

## శిశువులు చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

- చిన్నపిల్లల వైద్యనిపుణులు ప్రభావతి

చింతపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



శిశువులు, చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రభావతి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ శిశువుల నుంచి మూడేళ్ల లోపు చిన్నారుల వరకు వారు ఆడుకునే సమయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ వయసులో శిశువులు, చిన్నారులు తమ చేతికి అందిన ఏ వస్తువునైనా నోటిలో గాని, చెవిలో గాని, ముక్కులో గాని పెట్టుకునే అవకాశం ఉందన్నారు. దీనివలన ఒక్కొక్కసారి ప్రాణానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదన్నారు. గడిచిన మూడు రోజుల క్రితం ఇదే విధంగా తన వద్దకు ముక్కు రంధ్రంలో జొన్నపిక్క పెట్టుకున్న ఒక చిన్నారిని తీసుకురావడం జరిగిందన్నారు. ఆ సమస్యను చాకచక్యంగా పరిష్కరించడం జరిగిందన్నారు. ఇటువంటి సమస్యలు తలెత్తకుండా తల్లిదండ్రులు శిశువులు, చిన్నారుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటువంటి సమస్యలు తలెత్తినప్పుడు సొంత ప్రయోగాలు చేయకుండా దగ్గర్లోని ఆసుపత్రులకు తీసుకువెళ్లి సమస్యపై వైద్యుల పర్యవేక్షణలో పరిష్కరించుకునేలా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## దేవస్థాన భూముల గురించి అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే..

- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు రైతులు

ఏటపాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



పురుషోత్త పట్నం దేవస్థానం భూముల సమస్య పరిష్కరించాలని రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి శనివారం అసెంబ్లీలో మాట్లాడారు. అసెంబ్లీ దృష్టికి భూసమస్య తీసుకెళ్లినందుకు పురుషోత్త పట్నం రైతులు ఎమ్మెల్యే కి హర్షం తెలిపారు. శనివారం పురుషోత్త పట్నం లో జరిగిన విలేకర్ల సమావేశంలో రైతులూ మాట్లాడారు. గత 80 ఏళ్ల గా రైతులు సాగుచేసుకుంటున్న భూములు భద్రాచలం దేవస్థానం వారివని రైతులను దేవస్థానం అధికారులు ఎన్నో అడ్డకులు పెడుతున్న ఎదుర్కొంటూ వస్తున్నామని, మునుపెన్నడు చేయని సాహసం మన ఎమ్మెల్యే శిరీష దేవి రైతులు పక్షాన నిలబడి రైతు సమస్యలని ఇటీవల జరుగుతున్న ఏపీ లో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే రైతులు పక్షాన గళం విప్పారు. ఏళ్ళ తరబడి దేవస్థానం అధికారులతో రైతులూ భూవివాదం లో సమస్యలు పడుతున్నారని, వారు వ్యవసాయ బోర్లు వేసుకున్నామన్న, ఇండ్లు కట్టుకుందామని ఇళ్లు నిర్మిస్తే అధికారులు వారి సిబ్బందితో వచ్చి రైతులు పై దాడులు చేస్తున్నారన్నారు. భూ వివాద సమస్యను పరిష్కరించాలని అసెంబ్లీ లో ఎమ్మెల్యే కోరారు. రైతులు ఎమ్మెల్యే శిరీష దేవి మఠం భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి పురుషోత్తమ పట్నం రైతులు తరుపున మాట్లాడారు. ఎమ్మెల్యే కి రైతులు హర్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటి అధ్యక్షులు చేకూరి రమేష్, తెలుగు యువత ఉపాధ్యక్షులు కో కన్వీనర్ విజ్జ గిరి రవితేజ, బూత్ కన్వీనర్ పుట్టి వెంకట వాసు దేవరావు, ఆర్కిమల్ల చంద్ర రావు, రాయపాటి రాధ కృష్ణా, చుంచు వెంకటేశ్వరావు, నూతల పాటి శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వాహనాల్లో జామాయిల్ కలప తరలింపుతో రహదారులు ఛిద్రం వాస్తవమే: మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్

రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త



భారీ వాహనాల్లో జామాయిల్ కలప తరలింపుతో రహదారులు ఛిద్రం అంటూ వార్తలో 26 తేదీన ప్రచురణ అయిన వార్తకు శనివారం రంపచోడవరం మోటార్ వెహికల్ ఐ స్పెక్టర్ రాజేష్ ఆప్రాంతాన్ని పరిశీలించారు. రహదారులు బారీ వాహనాలు వల్ల పాడవడం జరిగిందన్నారు. మొల్లిమెట్ల గ్రామం వైపు వెళ్లే రహదారి లో జరుగుతున్న జామాయిల్ లోడింగ్ ప్రాంతాన్ని చూసారు. 12 టైర్లు ఉన్న లారీలో వరకూ మాత్రమే కలపను క్యాబిన్ వరకూ వేసి రవాణా చేయాలని అటవీ అభివృద్ధి సంస్థ వారికి రాజేష్ సూచించారు. అంతకు మించిన లారీ ల్లో లోడింగ్ చేయాల్సి వస్తే జాతీయ రహదారి వరకూ కలపను తరయించి లోడింగ్ చేసుకోవాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా కలప రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఓవర్ లోడ్ గుర్తించాలంటే కాటా కు తరలించాలన్నారు. అనంతరం రాజవొమ్మంగి, దూసరపాము జంక్షన్ వద్ద వాహన తనిఖీల్లో 11 వాహనాలకు రూ. 76, 760 లు జరిమానాను వేయడం జరిగిందని రాజేష్ తెలిపారు.



## ఆరోగ్యకర మహిళలతో కుటుంబాభివృద్ధి

రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త



ఆరోగ్యకర మహిళలతో కుటుంబాభి వృద్ధి అని వాతంగి పంచాయితీ ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్ అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామంలో స్వస్థ నారీ స్వశక్ పరివార్ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్ అర్జున్ ప్రారంబించారు. 150 మందిరోగులకు యం. ఎల్. హెచ్. పి. లు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కిషోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హెచ్. వి. రమణ వివరించారు. మహిళల్లో వచ్చే రొమ్ము కేన్సర్, నోటి కేన్సర్, గర్భాశయ కేన్సర్ వ్యాదులను గుర్తించడం, నివారణ చర్యలపై హెచ్. వి నీలాద్రి లక్ష్మీ అవగాహనను కల్పించారు. అంగన్వాడీ వర్కర్స్ పోషకాహార స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బిమిరెడ్డి.సుబ్బలక్ష్మి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, మాజీ సర్పంచ్ జుర్రా జాన్ బాబు. పీసా కమిటీ ఉపాధ్యక్షులు కోపూరి దుర్గారావు, గ్రామ పెద్దలు బీమిరెడ్డి సత్యనారాయణ, నొక్కు.పోతురాజు, కుడుములు రాజబాబు, చింతల శ్యాంబాబు, 104 డి.ఇ.ఒ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, హెచ్.విలు బి. వి. రమణ, నీలాద్రి లక్ష్మీ, ఏ ఎన్. యం.లు, లీలావతి, కుమారి, కొండమ్మ, యం. ఎల్. హెచ్. పి లు, మురళి, భవాని, కుమారి హెల్త్ అసిస్టెంట్స్ కంచెం సామ్యూల్, సింగిరెడ్డి పద్ధరాజు, ఆశ వర్కర్లు చంద్రకళ, లోవకుమారి, మల్లీశ్వరి, అంగన్వాడీ వర్కర్లు కాంతం, వరలక్ష్మీ, రాణి, వెంకటరమణ, కుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు



## 29న కొండపల్లిలో సామూహిక కుంకుమార్చన

రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

కొండపల్లి గ్రామ దుర్గాదేవి ఆలయంలో 29తేదీ సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం జరుగుతుందని చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ పరిచయత్ సిద్ధాంతి పాల్ బాబు తెలిపారు. వనవాసీ ధర్మ రక్ష సమితి వారి సహకారంతో జరిపే పూజకు వచ్చే భక్తులు కొంత పూజ సామాన్లను తెచ్చుకోవాలని పూసం మల్లుదొర, కాకూరి వీర్రాజు అన్నారు. భక్తులు తెచ్చికోవాల్సిన సామాగ్రిలో. పళ్లెం, .కంచు చెంబు, గ్లాసు, చెంచా రెండు కొబ్బరి కాయలు, పువ్వులు, తమలపాకులు తెచ్చుకోవాలని అన్నారు. సంస్థ ఇచ్చేపూజ సామాగ్రి.. పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్ ముక్క, అమ్మవారి ఫొటోను ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## ప్రతీఅంగన్వాడీ కేంద్రంలో రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి..

రాజవొమ్మంగి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త



ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని సూపర్ వైజర్ వీరయ్యమ్మ వర్కర్స్ కు సూచిం చారు. శనివారం చెరుకుంపాలెం అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ సమావేశం జరిగింది. ఈసందర్బంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో జిల్లా పి. డి, సి. డి. పి. ఒ, సూపర్ వైజర్, వర్కర్, హెల్పర్ పేర్లు తో చార్టు ఏర్పాటు చేయాలి. ఫోన్ నంబర్లు, అంగన్వాడీ కోడ్, మండలం, జిల్లా కూడా ఆచార్ట్ లో అన్ని వివరాలు సమగ్రంగా ఉండాలన్నారు. ఫుడ్ మెనో చార్ట్, మూమెంట్ రిజిస్టర్, శ్యామ్, మామ్ రిజిస్టర్, బాల్య వివాహాలుపై ప్రత్యేక రిజిసర్ లను కొనసాగిం చాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ పెట్టి అంగన్వాడీ సేవలను తెలుపాలన్నారు. ప్రతీ నెలా నాలుగో శనివారం మీటింగ్ పెట్టి తల్లుల గ్రూపు క్రియేట్ చేసి ప్రతీ కార్యక్రమం ఆగ్రూపులో సమాచారాన్ని పెట్టాలన్నారు.పోషణ్ పక్వాడా నిర్వహించేటప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, తల్లులను పిలిచి ఘనంగా చేయాలి. ఆకుకూరలు, చిరు దాన్యాలతో చేసిన వంటలు, వివిధరకాల పండ్లుతో స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## పాడేరు పట్టణ బంగారు వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

పాడేరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణ బంగారు వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు శనివారం జరిగాయి.పాడేరు బంగారు వర్తక సంఘం నూతన కార్యవర్గం అధ్యక్షులు గా సున్నం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గా బుద్ధ జ్యోతి కిరణ్,ఉపాధ్యక్షులు కేజియారాణి, కార్యనిర్వాహ కార్యదర్శులు గా సున్నం లక్ష్మణ్, శ్రీశైలపు చిన్న, కోశాధికారి గా దిగుమర్తి సంతోష్, కార్యదర్శులు నవర శివ,వరదనాగేశ్వరావు,కడియం శివ, శ్రీశైలపు భవాని, దొగ్గ రఘురామ్,ఉషారాణి, గౌరవ అధ్యక్షులు శ్రీశైలపు ప్రసాద్, కొమ్మోజు గోపి తదితరులను సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రాష్ట్ర గిరిజన నేతకు యు.టి.ఎఫ్ రూ.30 వేలు సహాయం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త



రాజమండ్రి బొల్లినేని హాస్పిటల్ లో కిడ్నీలో రాళ్ళ సమస్యతో శనివారం అపురేషన్ చేయించుకొన్న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావుకు రాజవొమ్మంగి మండల యు. టి. ఎఫ్ ద్వారా రూ. 30 వేలు ఫోన్ పే చేసారు. ఉపాధ్యాయులు కొంతమంది హాస్పిటల్‌కు చూడటానికి వెళ్ళగా రెండు రోజులు వరకూ ఐ.సి.యులో ఉండటం జరుగుతుందని వైద్యులు తెలుపారని మండల యు.టి.ఎప్ నాయకులు తెలిపారు. రెండు రోజులు తరువాత రామారావు ను చూసే అవకాశం లేదన్నారు.

## తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్ ఫ్యాకల్టీ

- సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త స్వామి నాయుడు

పాడేరు,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

అదనపు పథక సమన్వయకర్త వారి కార్యాలయం, సమగ్ర శిక్ష, అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో 2025 26 విద్యాసంవత్సరానికిగాను ఖాళీగా ఉన్న బోధన సిబ్బంది పోస్టులలో తాత్కాలిక ప్రాతిపదికన ఖిగెస్ట్ ఫ్యాకల్టీఖిలతో భర్తీచేయుటకు ఇదివరకే దరఖాస్తులను ఆహ్వానించడం జరిగినది. దీనికి సంబంధించి, ఖాళీ ఏర్పడిన కేజీబివి మండల పరిధిలో దరఖాస్తులు చేసిన అభ్యర్థుల స్థానికత మరియు మెరిట్ కు ప్రాధాన్యతనిస్తూ అభ్యర్థులను ఎంపికచేసి సబ్జెక్టువారీగా జాబితాలను సెప్టెంబర్ 26వ తేదీన అల్లూరి జిల్లా పాడేరు సమగ్ర శిక్ష కార్యాలయం నోటిస్ బోర్డులో అభ్యర్థుల పరిశీలనార్థం ప్రదర్శించడమైనది. కావున, టైప్ 3 కేజీబివిలలో ఖిగెస్ట్ ఫ్యాకల్టీఖి సీఆర్టీ/ పీజీటీ ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ అదనపు పథక సమన్వయకర్త, సమగ్ర శిక్షకార్యాలయంనందు ఉంచిన సబ్జెక్టువారీ జాబితాలలో తమ వివరాలను సరిచూసుకోగలరు. మరియు ధృవ పత్రాల పరిశీలన మరియు డెమో తరగతుల ప్రదర్శన కొరకు ఫోన్ ద్వారా సమాచారం అందుకున్నవారు మాత్రమే సెప్టెంబర్ 29వ తేదిన ఉదయం 9.00 గంటలకు పాడేరు కేజీబివి నందు హాజరు కావాలసినదిగా పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

- వినతులు స్వీకరించిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



రాష్ట్ర రాజధాని విజయవాడలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజలు ఇచిన వినతులను మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ శనివారం స్వీకరించారు. ఈ సందర్బంగా రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కష్టాలు కోరికలు నెరవేర్చడం టిడిపి ప్రభుత్వం భాద్యత అని ప్రజలు వివిధ సమస్యలపై వినతులు చేసి ఉన్నారానీ సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుంది అని దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలోనే గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి ఆయా శాఖల దృష్టికి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను పంపిస్తున్నామని ఎప్పుడు ప్రజా సమస్యలపైనే తెలుగుదేశం పార్టీ దృష్టి పెడుతుందని అది ఒక్క విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కారానికి వేదికగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఉంటుందని ఏ సమస్య ఉన్న నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తో కలిసే అవకాశం ఉంటుందని టిడిపి అనేది ప్రజల పార్టీ అని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రి,రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## 29న పాడేరు జిల్లాఆస్పత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.టి విశ్వేశ్వరరావు నాయుడు

పాడేరు,సెప్టెంబర్27, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పాడేరు జి.జి.హెచ్ సూపరింటెండెంట్ మరియు పాడేరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా. డి.హేమలత ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ సోమవారం ఉదయం గం. 09:00 నుండి సాయంత్రం 04:00 వరకు పాడేరు జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్” కార్యాక్రమం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర రావు నాయుడు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిభిరానికి అరుకు పార్లమెంట్ సభ్యులు డా.గుమ్మ తనుజా రాణి, పాడేరు శాసన సభ్యులు మత్యరాస విశ్వేశ్వర రాజు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, పాడేరు యం.పి.పి సొనారి రత్నకుమారి,జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా.అభిషేక్ గౌడ, ప్రాజెక్ట్ అధికారి ఐ.టి.డి.ఏ తిరుమణి శ్రీపూజ ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర రావు నాయుడు తెలిపారు.

## వనుగుమ్మలో స్వస్త్ నారిసశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లబ్బూరు ప్రాథామిక కేంద్రం పరిధిలో వనుగమ్మ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమం శనివారం నిర్వహించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని, ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు వస్తువులు మాట్లాడుతూ స్త్రీలు బాగుంటే కుటుంబం బాగుంటుంధాని అని, ఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు వైద్య సేవలు కల్పించడం, గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించడం జరుగుతుందని, అత్యవసర వైద్యం అవసరమైన వారికి, మెరుగైన వైద్యం కోసం, ఉన్నత ఆసుపత్రుల్లో చేర్పించి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని వారన్నారు. అదేవిధంగా పోషకాహార సలహాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున మహిళలు బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తమ ఆరోగ్య పరిస్థితి ముందుగానే తెలుసుకొని అవసరమైన చికిత్సలు పొందాలని వారు కోరారు. వనుగుమ్మ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో నిర్వహించిన స్వస్తి నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరంలో 163 మంది కి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందిని వీరిలో గర్భిణీలు 24, బాలింతలు19,రక్తపోటు18, మధుమేహం 6,మిగత వాళ్లకి సాధారణ చికిత్సలు ఇవ్వడం జరిగిందని వైద్య సిబ్బంది ఎంఎల్‌హెచ్ పివి.అరుణ తెలిపారు. వణుకుమ్మ గ్రామం అంగన్వాడీ కార్యకర్త ఎం సూరమ్మ గర్భిణీ స్త్రీలకు సీమంతాల కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వైద్యాధికారుల చేతులు మీదులుగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులు వైస్ ఎంపీపీ ఎస్ భాగ్యవతి, సిఐటియు నాయకులు కొర్ర శంకరరావు, పెదబయలు వైద్యాధికారి నికిల్‌లు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎం.పి.హెచ్.ఇ.ఓ యు.సీతారామ్, సూపర్‌వైజర్ పి. కాసులమ్మ ఎం.ఎల్.హెచ్. పి. వి.అరుణ ఏఎన్ఎం పద్మ, హెల్త్ అసిస్టెంట్,దామోదరం ఎం.ఎల్.హెచ్ పి లు .ఎన్.ఎం లు హెల్త్ అసిస్టెంట్ లు, 104 సిబ్బంది ఐ సి ఎం ఆర్ సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/27/2025 10:36 PM Page 1






## సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం

**ఎలమంచిలి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**



పట్టణంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారీ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డాక్టర్ రమేష్ పర్యవేక్షణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలోని పలువురు యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నిహారిక, రవిచంద్ర, శిరీష, పద్మ, శృతి, రవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గుర్రాల శేఖర్, పిట్ల దాసు బాబు, జనసేన నాయకులు కర్రి యూస్సీ, ఊటకూరి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా బాధ్యతలు చేపట్టిన గుర్రాల శేఖర్

**ఎలమంచిలి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా గుర్రాల శేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు గుర్రాల శేఖర్ను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిహారిక, పిట్ల దాసు బాబు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, తదితరులు పాల్గొన్నారు.

## సన్యాసమ్మ చెరువు వద్ద స్వచ్ఛతాహి, శ్రమదాన కార్యక్రమం

**ఎలమంచిలి,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



పట్టణంలోని స్థానిక సన్యాసమ్మ చెరువు మార్నింగ్ ట్రాక్ వద్ద మున్సిపాలిటీ అధికారులు ప్రతి శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర, స్వచ్ఛతాహి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, స్పెషల్ ఆఫీసర్ కే సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ ప్రతి శనివారం చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో ఉద్యోగస్తులే కాకుండా ప్రతి ఒక్కరూ విధిగా పాలుపంచుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అందరికీ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా సన్యాసమ్మ మార్నింగ్ ట్రాక్ వద్ద కొంత మేర తుప్పలను చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ గణపతి సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న అమ్మవారి రూపం.. ఘనంగా పూజలు..!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని టీచర్స్ కాలనీలో ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీపాద ప్రసాద్ ఏర్పాటుచేసిన అమ్మవారి రూపం పలువురి విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ మేరకు ప్రతిరోజు ఒక్కొక్క రూపంలో భక్తులకు దర్శమిస్తున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. విశేషంగా పూజలు ఏర్పాటు చేశారు భక్తిశ్రద్ధలతో ఆ పూజల్లో పాల్గొంటున్నారు.

## విద్యార్థులకు టెక్నికల్ శిక్షణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఒకేషల్ కోర్సు లో భాగంగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్,రిటైల్ మార్కెటింగ్ విభాగాల్లో ఇంటర్న్ షిప్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇస్తున్నారు. 10 రోజులపాటు వేంపాడు పరిసరాలలోని మొబైల్ అండ్ ఎలక్ట్రికల్ షాప్స్,మెకానిక్ షాప్స్,బట్టల షాప్స్ లోకి విద్యార్థులను తీసుకొని వెళ్లి ఆయా విభాగాల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది.ఈ ఒకేషల్ కోర్స్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు త్వరగా వస్తాయని వేంపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు. వరలక్ష్మి ఆధ్వర్యంలో ,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ బోధిస్తున్న పి.గంగాధర్,ఆటోమోటివ్ బోధిస్తున్న కె. విజయ కృప, రిటైల్ మార్కెటింగ్ బోధిస్తున్న హెచ్ .మహేశ్వరి పాల్గొని విద్యార్థులకు తెలియజేస్తున్నారు.

## నేత్ర పర్వంగా ఉపమాక వెంకన్న ఉత్సవాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం లోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవములు నేత్రపర్వంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలో నిత్య పూజా కార్యక్రమంలో యధావిధిగా నిర్వహించిన తర్వాత విశేష ప్రసాద నివేదనలు ప్రత్యేక హోమములు నిర్వహించారు. తరువాత సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపుచేసి గ్రామ బలిహరణలు నిర్వహించారు అనంతరం నీరాజనా మంత్రపుష్పములు తీర్థ గోష్టి నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను చప్పరం వాహనంపై అధిష్టింపజేసి నాళాయిర సేవా కాలములతో గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. సాయంత్రం నిత్య కార్యక్రమములు హోమములు నిర్వహించిన తర్వాత స్వామివారి మాడవీధుల్లో గ్రామ బలిహరణలు పూర్తి చేశారు. అనంతరం పెద్ద పల్లకి వాహనము పై స్వామివారిని అధిష్టింపజేసి నాలా హీరా సేవా కాలములతో గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. శుక్రవారం ఉదయం విశాఖపట్నానికి చెందిన మహిళల కోలాటం నిర్వహించారు. దేవాలయమునకు వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన చోడవరం జనసేనరాజు

**చోడవరం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

విజయరామరాజుపేట, వడ్డాది గ్రామాల వద్ద గల శిధిలం అయిన వంతెలను ఆనుకుని ఉన్న కాజ్వేలను వెంటనే పటిష్ట పరచాలనీ, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు మండిపడ్డారు. శనివారం విజయరామరాజుపేట గ్రామం వద్ద గల తాచేరు నది ప్రవాహంలో పడి గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలుడు ఆదారి రోహిత్, అలాగే వడ్డాది గ్రామానికి చెందిన రైతు కాళ్ళ సుబ్బారావు చనిపోవడం జరిగింది. వారి కుటుంబాలను చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. వడ్డాది గ్రామానికి చెందిన జనసేన పార్టీకి అభిమాని అయిన రైతు కాళ్ళ సుబ్బారావు భార్యని వారి కుటుంబసభ్యులను రాజు ఓదార్చారు. అలాగే విజయరామరాజుపేట గ్రామానికి చెందిన ఆదారి గోపి కుమారుడు ఆదారి రోహిత్ ఎనిమిదవ తరగతి చదువుతూ దురదృష్టశాత్తు నదిలో పడి చనిపోవడం పోవడం తీవ్ర బాధాకరమని వారి తల్లిదండ్రులను ఓదార్చుతూ తాను మానసికంగా చాలా వేదనకు గురగుతున్నాని అంటూ రాజు కన్నీళ్ల పర్యంతం అయ్యారు. రోహిత్ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ రెండు కుటుంబాలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వ



దృష్టి తీసుకువెళ్లి వారికి సహాయం చేయడానికి ప్రయత్నిస్తానని రాజుతెలియజేశారు. తదుపరి విజయరామరాజుపేట వద్ద ధ్వంసమైన కాజ్వేని రాజు పార్టీ నాయకులుతో కలసి పరిశీలిం చారు. అక్కడ ప్రజలు తాముఎదుర్కొంటున్న బాధలను రాజుతో మొరపెట్టుకున్నారు. తదుపరి రాజు మీడియాతో మాట్లాడుతూ ఈ కాజ్వే ధ్వంసం అవడంవల్ల చోడవరం నుంచి వడ్డాది, నర్సీపట్నంకు ప్రయాణ సౌకర్యం పూర్తిగా ఆగిపోవడంతో పాటు ఏజెన్సీ జిల్లా కేంద్రం అయిన పాడేరుకు వెళ్లడానికి కూడా ప్రయాణికులకు రహదారి సౌకర్యం లేకుండా పోయిందని కేవలం 20 మీటర్ల రహదారి శిధిలం అవడం వలన 20కిలోమీటర్లు చుట్టుపక్కల గ్రామాల నుంచి ఇరుకైన రోడ్ల గుండా ప్రయాణిస్తూ ప్రయాణికులు పడుతున్న పడుతున్న బాధలు వర్ణనాతీతమని ఈ రోడ్డును తక్షణమే నిర్మించమని పలుమార్లు అడుగుతున్నా స్పందించని అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎప్పుడు అధికారులని అడుగుతున్నా రకరకాల కారణాలు చెప్పడం జరుగుతుంది కానీ ఈ సమస్యని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం లేదని ఈరోజు ఇక్కడ ఇద్దరు చనిపోవడం తనని తీవ్రంగా మానసిక వేదనకు గురి చేస్తుందని చనిపోయిన చిన్నారి బాలుడు కుటుంబాన్ని చూస్తే ఇంత కష్టం ఏ కుటుంబానికి రాకూడదని, వ్యక్తిగతంగా తాను చాలా మనోవేదనకు గురవుతున్నానని అన్నారు. సత్వరమే ఈ రోడ్డుని నిర్మించకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా ఈ రోడ్డును నిర్మిస్తామని ఆయన అధికారులకు హెచ్చరిక చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దాడి సూరి నాగేశ్వరరావు, దొండ సాయి సయ్యపరెడ్డి నవీన్, ఎడ్ల రామ్మూర్తి, కర్రి తమ్ముడు నాయుడు, తుమ్మపాల రమేష్, చింతల కిషోర్, బలిజ మహారాజు, నాలం వరహాల బాబు, బెజవాడ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన

**ఎలమంచిలి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



పట్టణంలో అల్లూరి సీతారామరాజు కాలనీలో సీతారామ ఆలయంలో ఉత్సవ విగ్రహాలతో భక్తులు నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సీతారామరాజు కాలనీతో పాటు, రాంనగర్ కూడా రాముల వారి పల్లకి ఊరేగింపుతో నగర సంకీర్తన చేశారు. అవధాని శిష్ఠా సన్యాసిరావు ఆధ్వర్యంలో కొన్ని రోజుల నుండి దేవాలయం అభివృద్ధి చేసేందుకు భక్తులు ముందుకు రావడంతో ఈ నగరన సంకీర్తనతో శ్రీకారం చుట్టారు. ఉదయాన్నే జరుగుతున్న నగర సంకీర్తన చూసి అందరూ పల్లకిలో రాములవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు .ఈ కార్యక్రమంలో సమరసత సేవ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ ఆదారి గంగాధర్ మాట్లాడుతూ వారానికి ఒక రోజు భజన, ఏకాదశి నగర సంకీర్తన, పౌర్ణమి కి సామూహిక హారతి నిర్వహించాలని కోరారు. కార్తిక జట్టు ఎంపిక జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజాన సత్యనారాయణ, జిల్లా మహిళా కన్వీనర్ కలిగట్ల లలిత, జిల్లా ధర్మ ప్రచాక్ మైలపల్లి శ్రీను, పాతాళ దుర్గ, పెదపూడి సతీష్, బుజ్జి ,సునీత , చిన్ని, రామలక్ష్మి,రేవతి ,నీలిమ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి గానామృతం..

**ఎలమంచిలి,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**





పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాత ఆలయంలో జరుగుతున్న దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం ఆరవ రోజు అమ్మవారు రాజరాజేశ్వరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి దేవాలయంలో వాసవి మహిళలచే వెంకటేశ్వర స్వామి గానామృతం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బండారు సత్య బంగారు శెట్టి మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కనుకదుర్గ అమ్మవారి సేవలో దాడి రత్నాకర్ దంపతులు

**అనకాపల్లి సెప్టెంబరు 27, ప్రభాతవార్త**



స్థానిక లక్ష్మీదేవి పేటలో వేంచేసి ఉన్న శ్రీ కనక దుర్గ అంబికా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ దంపతులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సింహ వాహనంపై ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి పల్లకి ఊరేగింపులో పాల్గొని అమ్మవారి పల్లకి మోసారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఈ దసరా నవరాత్రుల్లో భక్తులందరూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాడి రత్నాకర్ ను శాలువతో ఘనంగా సత్కరించారు.

## నిర్వాసితులను పూర్తిగా ఆదుకోకుండా స్టీల్ ప్లాంట్ ఎలా ఏర్పాటు చేస్తారు..!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం, పాటి మీద ప్రాంతంలో ఆర్సెలార్ మిట్టల్,నిప్పను స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ ప్రజాభిప్రాయ సేకరణ అంతా అప్రజాస్వామికంగా పోలీసులు నిర్బంధం మధ్య జరిగిందని ఆరోపించారు. అనుకూలంగా మాట్లాడే ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతు పరిశ్రమలు కోసం భూములు, నివాసాలు త్యాగాలు చేసిన నిర్వాసితులను పూర్తి స్థాయి లో ఆదుకో కుండా ప్రజాభిప్రాయ సేకరణ ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. భూములు, ఇళ్ళు కోల్పోయిన వారికి ఆర్కార్డులు ఇవ్వాలని, ఉద్యోగాలు ఇవ్వాలని దీనిపై కంపెనీ యాజమాన్యంతో వ్రాత పూర్వకంగా ఎగ్రిమెంట్ చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. వివాహం అయిన ఆడ పిల్లలకు, అర్హత కలిగి ప్యాకేజీ లిస్ట్ లో పేర్లు లేని యువతి, యువకులకు ప్యాకేజీ చెల్లించాలని కోరారు. మూలపర్ర, తమ్మయ్యపేట, తుమ్మల పేట లో ఇళ్ళు కు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కారం చేసే వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టి వద్దని కోరారు.

## జనసేన పార్టీలో చేరిన 20 దళిత కుటుంబాలు

**నర్సీపట్నం(నాతవరం),సెప్టెంబర్ 27,ప్రభాతవార్త**

నాతవరం మండలం లింగంపేట పంచాయతీ బుచ్చంపేట గ్రామానికి చెందిన బొడ్డు శేఖర్ ఆధ్వర్యంలో దళితవాడకు చెందిన 20 దళిత కుటుంబాలు జనసేన పార్టీలో శనివారం చేరాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర వీరందరికీ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ ఉండాలని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన వారికి గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, మండల పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాస్, వర్రే నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## గుడివాడ గ్రామంలో ఎంపీడీవో పర్యటన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలం లోని గుడివాడ గ్రామ పంచాయతీలో ఇంటింటింటికీ తిరుగుతూ తడి పొడి చెత్తలను వేరుచేసి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామం పరిశుభ్రంగా ఉందని సంతృప్తి చెందారు. ఎంపిడిఓ పి. మీనా కుమారి, డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ, సర్పంచ్ ధూళి శ్రీనుబాబు, ఉపసర్పంచ్ రామకృష్ణరాజు,పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

## చోడవరం సెక్టార్లో పౌష్టిక ఆహారమాసోత్సవాలు

**చోడవరం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



రావికమతం ప్రాజెక్టు పరిధిలో చోడవరం సెక్టార్లో ఆహార మాసోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అన్నవరం అంగనవాడి కేంద్రంలో శనివారం ఉదయం ఆహార మాసోత్సవాలు భాగంగా ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ బి శాంతిప్రియ పాల్గొని అంగనవాడి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ ఆహారంలో వాడే వంట నూనెల వాడకం తగ్గించడం వలన కలిగే ఉపయోగాలను ఆడపిల్లలకు విద్య వలన కలిగే ప్రాముఖ్యత పూర్వ ప్రాథమిక విద్య యొక్క ప్రాముఖ్యత డిజిటలి కరణ గురించి వివరించారు అలాగే పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఎలాంటి పోషకాహారాలు తీసుకోవాలో వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకంలో మొదటి కానుపులో ఆడ, మగ బిడ్డ పుట్టినట్లయితే 2000 రూపాయలు, రెండవ కాన్పులో పుట్టిన బిడ్డకు 3000 అలాగే రెండవ కాన్పులో కూడా ఆడబిడ్డ పుట్టినట్లయితే 6000 రూపాయలు అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడి సెంటర్లో నమోదు చేయించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చోడవరం సెక్టార్ లో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ హెల్త్ కార్డు రెన్యువల్‌కు నిధులు మంజూరు

**- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

జర్నలిస్టల హెల్త్ కార్డులు రెన్యువల్ కు నిధులు మంజూరు జేసినట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్య పథకం రెన్యువల్ కొరకు మూడు లక్షల ఏభై ఐదు వేల రూపాయలు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలో సెప్టెంబర్ 2025 నెలలో రెన్యువల్ చేసుకున్న అక్రిడిటేషన్ స్లిప్ కలిగి ఉన్న జర్నలిస్టులు జిల్లా సమాచార పౌర సంబందాల అధికారి కార్యాలయంలో వారి వివరాలు అందజేసి హెల్త్ కార్డులు రెన్యువల్ చేసుకోవాలని తెలియజేసారు.

## నేటి నుండి జిల్లా స్థాయి ఫైవ్ ఏ సైడ్ హాకీ లీగ్ పోటీలు

**ఎలమంచిలి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



పట్టణంలోని స్థానిక గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల మైదానంలో నేటి నుండి 5 ఏ సైడ్ జిల్లా స్థాయి హాకీ పోటీలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా హాకీ కన్వీనర్ కొటారు నరేష్ తెలిపారు. ఈ పోటీలలో ఆరు జట్లు తలపడుతున్నాయని వీటిని రౌండ్ రాబిన్ లీగ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా సభ్యులు జీవీ రెడ్డి, రమేష్, మహేష్,జి రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా రాజా రామ్మోహన్ రాయ్ వర్ధంతి వేడుకలు

**కసింకోట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



కసింకోట మండలం జట్టపురెడ్డితుని గ్రామంలో రాజా రామ్మోహన్ రాయ్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు యువత నాయకులు మజ్జి శ్రీకర్ మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకునాయుడు రాజా రామ్మోహన్ రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీకర్ మాట్లాడుతూ రాజా రామ్మోహన్ రాయ్ భారతదేశంలో మొదటి సామాజిక మత సంస్కరణ ఉద్యమాలను ప్రారంభించారు. అతను విశేషమైన ప్రభావం రాజకీయ ప్రభుత్వ నిర్వహణ విద్య రంగాల్లోనే కాకుండా హిందూ మతం పైన కూడా కనబడుతుంది రాజా రామ్మోహన్ రాయ్ గొప్ప సంఘసంస్కర్త బ్రిటిష్ ఇండియా కాలంలో అప్పటి సతీసహగమన స్నాఘిక దురాచారాన్ని రూపుమాపటానికి చాలా కృషిచేశారు. వితంతు పునర్వివాహానికి మద్దతు ఇచ్చారు స్త్రీ విద్య కై పాటుపడ్డాడు బ్రహ్మ సమాజాన్ని స్థాపించారు. ఆంగ్ల విద్యకు అనుకూలంగా ఉండి దేశంలో ఆంగ్ల విద్యా విధానానికి కృషి చేశారు. మహిళల అభివృద్ధి కొరకు ఆలోచించి సమాజంలో బాల్యవివాహం బహు భార్యత్వం మొదలైన వాటికి వ్యతిరేకంగా తన నిరసనను వ్యక్తం చేశారు. తన మనవరాలికి 16 సంవత్సరాల వయసు వచ్చిన తర్వాత వివాహం జరిపించి బాల్యవివాహానికి నిరసనగా ఆయన ఒక ప్రకాశంవంతమైన ఉదాహరణను ఏర్పాటు చేశారు. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మజ్జి ప్రసాద్ మజ్జి హరీష్ సరగడం శివ శరగడం సాయి మకరబోయిన రమణ ట్రైలర్ తాతాజీ మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు కోటార్ సంతోష్ మజ్జి హరి, కుటుంబ నాయకులు పాల్గొని రాజా రామ్మోహన్ రాయ్‌కి నివాళులర్పించారు.

## లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గ

**చోడవరం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా చోడవరం పాత బస్టాండ్‌లో వేచి ఉన్న శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు భాగంగా ఆరోరోజు శనివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారుకి శాకంబరిగా కూరగాయలతో అలంకరణ చేసి సహస్ర సాకంబరి పూజ, పంచామృత అభిషేకం, నిరాశన మంత్రపుష్పం లలితాదేవి హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని హోమాది కార్యక్రమాలు తిలకిస్తూ పెద్ద ప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/27/2025 10:37 PM Page 1



## మత్స్యకారులను ఆదుకోండి: సీరం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పరిశ్రమల కారణంగా పూర్తిస్థాయిలో నష్టపోతున్న మత్స్యకారులకు వృత్తి కార్మికులకు ప్రతి స్థాయిలో న్యాయం చేయాలని స్టీల్ ప్లాంట్ కోసం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం సందర్భంగా తన అభిప్రాయాన్ని తెలియ జేశారు. ఈ సందర్భంగా ఈ ప్రజాభిప్రాయ సేకరణకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సూరకాసుల గోవిందు, గంటా తిరుపతి రావు, భార్గవులు నిర్వాసితులకు న్యాయం చేయాలని మాట్లాడారు. బల్క్ డ్రగ్స్ భూములు రద్దుచేసి స్టీల్ ప్లాంట్ కా భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## స్క్రీన్‌లు ఏర్పాటు..!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి ప్రాంతంలో నెలకొల్పే ఆర్సిల్ మిట్టల్ ఏర్పాటుకు సంబంధించి పాటి మీద శనివారం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కు వచ్చే ఏడు గ్రామాల ప్రజలకు సంబంధించి స్టీల్ ప్లాంట్ సామర్థం ఏ మేరకు ఉంటుంది.. కాలుష్యం లేని పరిశ్రమ ఏర్పాటు విషయంలో ఎటువంటి చర్యలు చేపట్టబోతున్నాము.. ప్రజలకు ఏ విధంగా అండగా ఉండబోతున్నాం అనేది ప్రత్యేక స్క్రీన్ ల ద్వారా స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయి వివరాలను వీక్షించేటట్లు ఏర్పాటు చేశారు.

## నాగులాపల్లిలో సస్య రక్షణపై రైతులకు అవగాహన

**అనకాపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



బీసీటీ ఆధ్వర్యంలో నాగులాపల్లిలో రైతులకు సస్యరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విశాఖ, జానాపురం సెయింట్ జోసెఫ్ బీ.ఎస్.సీ. విద్యార్థులు వరి పంట, సమగ్ర కీటక నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. మళ్ల రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీటీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినతుల వెల్లువ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పరిశ్రమల కారణంగా రహదారులు ఇరుకుగా ఉన్నాయని రహదారులు వెడల్పు చేయాలను కోరుతూ జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు



లతోపాటు రైతులకు సంబంధించిన పది సమస్యల పైన రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ,జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు వినతి పత్రాలు అందజేశారు.

## భక్తజన సందోహం.. ఉపమాక వెంకన్న ఆలయం


**నక్కపల్లి, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక అగ్రహారంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తజన సందోహంతో గోవింద నామస్మరణలతో శోభించింది. శనివారం తెల్లవారుజామున కొండపై గల మూలవిరాట్ కు అభిషేకము అర్చనలు విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి అనంతరం భక్తులందరకు సర్వ దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు. కొండ దిగువనగల ఆలయ క్షేత్రపాలకుడు నారద మహా ముని ప్రతిష్టితమైన వేణుగోపాల స్వామి వారి ఆలయంలోనూ ఉపాలయములలోనూ నిత్య పూజా కార్యక్రమములు నిర్వహించిన తర్వాత విశేష ప్రసాద నివేదనలు ప్రత్యేక హోమములు అనంతరం సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపుచేసి గ్రామ బలిహరణలు నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో కూడిన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారిని ఆంజనేయ వాహనము పై అధిష్టింపజేసి నాలాయిర సేవా కాలములతో గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. బ్రహ్మోత్సవములలో శనివారం కూడా కలిసి రావడంతో సుదూర ప్రాంతాల నుండి భక్తులు భవాని దీక్షాపరులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. స్థానిక హెటిరో పరిశ్రమ వారి ఆధ్వర్యంలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం నిత్య అర్చనలు విశేష ప్రసాద నివేదనలు విశేష హోమములు సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో అదిష్టింప చేసి గ్రామ బలిహరణలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను లక్క గరుడ వాహనము పై అధిష్టింప చేసి నాలాయిర సేవా కాలములతో గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రసాద నివేదనలు నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహించారు. తెల్లవారుజాము నుండి రాత్రి వరకు వచ్చిన వేలాది మంది భవానీ భక్తులతో ఆలయం భక్తజన సందోహంగా కనిపించింది.

## అదృశ్యమైన యువతి లభ్యం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**



ఈనెల 21తేదీ మధ్యాహ్నం నుండి జడ్డంగి వాల్మీకి నగర్ కు చెందిన కమలాబత్తుల వీరదుర్గ (20)సం. కన్పించడం లేదని మేనత్త ముదుసు లక్ష్మీ వజ్రం 22 తేదీన జడ్డంగి పోలీస్ స్టేషన్ కు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రాజమండ్రి లో బందువులు ఇంటి వద్ద వీరదుర్గ ఉన్నట్లు తెలుసుకొని వెళ్లి తమ సిబ్బంది తీసుకొని వచ్చారని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు అన్నారు. శనివారం జడ్డంగి పోలీస్ స్టేషన్ వద్ద కుటుంబీకులు సమక్షంలో అప్పగించడం జరిగిందని ఎస్.ఐ. చిన్నబాబు తెలిపారు.

# ఆదివాసీల జలసమాధి ప్రభుత్వ ధ్యేయమా!





**హుకుంపేట సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

ఆదివాసుల జల సమాదే ప్రభుత్వధ్యేయమ అంటూ కూటమి ప్రభుత్వంపై సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. శనివారం జరిగిన హైడ్రోప్లవర్ ప్రాజెక్టు వ్యతిరేకంగా నిర్వహించిన అరణ్యగర్జన మహాసభలో వేలాదిమంది గిరిజను లుపాల్గొని తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి అభివృద్ధి కోసం పోరాడవలసిన ప్రభుత్వాలు వాళ్లకి నిలువున నీడ లేకుండా చేయడమే కాకుండా జల సమాధి చేయడానికి పూనుకుందని విమర్శించారు. హైడ్రో ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం జారీ చేసిన జీఓలు 51,13,2లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో చట్టాలు, హక్కులు పట్టించుకోకపోవడం తగదని విమర్శిస్తూ గిరిజనుల భూములు, అడవి, నీరు, పర్యావరణం నాశనం చేసే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదని స్పష్టం చేశారు. ఐదో షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగం ఇచ్చిన పీసా చట్టం, అటవీ హక్కులను ఉల్లంఘించి ప్రైవేట్ సంస్థలకు వేల ఎకరాల అటవీ, జీరాయితి భూములను కేటాయించడం అన్యాయం అని మండిపడ్డారు. పవర్ ప్రాజెక్టుల పేరుతో గిరిజనులను జల సమాధి చేసేందుకు నేటి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ ఈ దాడులను తిప్పికొట్టేందుకు పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం భూర్జ, మజ్జివలసతో పాటు అనంతగిరి మండలంలోని పలు పంచాయతీల గిరిజనులు హైడ్రో ప్రాజెక్టు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి మహాసభలో గళం విప్పారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు సీపీఎం కట్టుబడి ఉందని నేతలు చెప్పారు. ఈ మహాసభలో అనంతగిరి జడ్పీటీసీ గంగరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స, గిరిజన సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, బాలదేవ్, కృష్ణారావు, చంటిబాబు, సురేష్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## వరదలకు వర్షాలకు దెబ్బతిన్న పంటపొలాలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- వైకాపా మండల అధ్యక్షులు ఆకుల వెంకటరామారావు**

**ఎటపాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, గోదావరి వరదలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వము ఎకరాకు 50 వేల నష్టపరిహారాన్ని అందజేసి రైతులను ఆదుకోవాలని ఎటపాక వైసీపీ మండల అధ్యక్షులు ఆకుల. వెంకట రామారావు శనివారం పత్రికా ప్రకటన లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎటపాక మండలంలోని మురుమూరు, నందిగామ, గౌరీదేవిపేట, గన్నవరం, తోటపల్లి, నెల్లిపాక గోదావరి నది పరిహాహక గ్రామాలలో వర్షం, గోదావరి వరదల వల్ల రైతులు పూర్తిగా నష్ట పోయారనీ, రైతులను ఆదుకోవడం లో అధికార ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మండలం లోని రైతులు మిర్చి, పత్తి పంటలకు ఇప్పటికే ఎకరాకు 20 వేలు పెట్టుబడీ పెట్టారు, ప్రభుత్వం నష్ట పోయిన పంటలకు ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎగువ కురిసిన గోదావరి వరదతో పాటు, పంటలు నీట మునిగి రైతులకు భారీగా నష్టం వాటిల్లితుందని ప్రభుత్వ గడిచిన రెండు నెలలు గడిచిన ఇంతవరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో చెరువులు, కుంటలు గండ్లు పడిపంట పొలాల్లో రాళ్లు, ఇసుక, మట్టి పేరుకుపోయి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటివరకు రైతులకు నష్టపరిహారం అందజేస్తామని సరైన ప్రకటన చేయలేదని, పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందజేయాలని, అలాగే గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలలో పోలవరం బ్యాక్ వాటర్ తో ముంపుకు గురవుతున్న భూములకు ప్రభుత్వం శాశ్వత నష్టపరిహారంగా ఎకరాకు 25 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. భారీ వర్షాల కారణంగా మండలంలోనే అత్యధికంగా పంటలు నీట మునిగి నష్టపోయాయని, ఇటీవల పంజాబ్ రాష్ట్రంలో పంటలు నష్టపోయిన రైతులకు అక్కడి ప్రభుత్వం ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారాన్ని ప్రకటించిందని, పంజాబ్ కంటే ముందుగా ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురిసి ప్రజలతో పంటలు నష్టపోయాయని, పంటలు నష్టపోయి నెలరోజులు దగ్గర పడుతున్న ప్రభుత్వం రైతు సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ముంపునకు గురైన రైతుల పంటల వివరాలు నమోదు చేశామని ప్రభుత్వానికి నివేదిస్తున్నామని అందరికీ నష్టపరిహారం అందేలా రెవెన్యూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పూర్తి నివేదిక తయారు చేస్తున్నామని అలాగే వారం రోజుల్లో ప్రభుత్వం నుండి తమకు స్పష్టమైన హామీ రాకపోతే మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు.

## జిల్లాలోని గిరిజన హోమ్ స్టేలు 150, రూరల్ హోమ్ స్టేలు 594

**- జిల్లా పర్యాటక శాఖ అధికారి దాస్**

**అనంతగిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**



జిల్లాలోని గిరిజన హోమ్ స్టేలు 150, రూరల్ హోమ్ స్టేలు 594 గుర్తించామని, జిల్లా పర్యాటకశాఖ అధికారి దాస్ శనివారం విలేకర్లకు తెలిపారు. మండలంలోని లంగుపర్తి పంచాయితీ మెట్టవలస ప్రవాహం హోమ్ స్టే వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. హోమ్ స్టేలు గిరిజనులు పూర్వం ఇంటిని పోలీ నిర్మాణం జరిగి ఉంటుందని, గిరిజనులు వంట పాత్రలు అన్ని మట్టి తయారు చేసి ఉంటాయని, అలాగే మట్టి గోడలతో నిర్మించిన ఇళ్ళలోని పర్యాటకులు బస మంచి అనుభూతి పొందనున్నారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా అరకువేలి మండలం మినీ హోమ్ స్టేను, అలాగే అనంతగిరి మెట్టవలస గ్రామం సమీపంలోని ప్రవాహం హోమ్ స్టే ను గిరిజన యువతతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ విధానంలో మాట్లాడేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. మెట్టవలస వద్ద కార్యక్రమం రద్దు అయిందని తెలిపారు.. పాడేరు నుంచి వర్చువల్ విధానంలో మాట్లాడేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

## ఏపీ టూరిజం హోం స్టే పోర్టల్‌ను ప్రారంభించిన సీఎం

**పాడేరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కార్యక్రమానికి హాజరైన మంత్రులు కందుల దుర్గేష్, సత్య కుమార్ యాదవ్, ఏపీ టీడీసీ చైర్మన్ బాలాజీ, ఆ శాఖ ఉన్నతాధికారులు, టూరిజం పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీ టూరిజం హోం స్టే పోర్టల్ ను ప్రారంభించిన సీఎం బాపట్ల లోని గోల్డెన్ సాండ్ రిసార్ట్ ను వర్చువల్ గా ప్రారంభించిన సీఎం, హోం స్టే ప్రాజెక్టులకు సంబధించి అల్లూరి జిల్లాలో గిరిజనులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన సీఎం ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా నుండి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత, అనంతగిరి మండలం, లుంగపర్తి పంచాయతీ, మెట్టవలస గ్రామంలో ప్రవాహం అనే హోమ్ స్టే నిర్మించిన మామిడి రాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తమరు ప్రమోట్ చేసిన అరకు కాఫీ మంచి ప్రముఖ్యత పొంది అరకు టూరిజం బ్రాండ్గా నిలిచిందన్నారు. జిల్లాలో 2000 బ్రేడ్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ట్రైబల్ హోమ్ స్టేస్ 150 హోమ్ స్టేస్ టూరిజం డిపార్ట్మెంట్ పిఎం జుగా మినిస్టర్ అఫ్ టూరిజం నుండి అలాగే 595 హోమ్ స్టేస్ సెర్ప్, పంచాయతీ రాజ్ తో కలిపి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. 5 క్యారమాన్ స్టేషన్స్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎక్సిస్టింగ్ హోమ్ స్టే ఎకో సిస్టం ప్రమోట్ చేయడానికి టూరిజం డిపార్ట్మెంట్ అనుసంధానంలో ఇక్కడ ఉంటున్న ఆపరేటర్స్ కి ఆ కెపాసిటీ బిల్డింగ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే చిరుధాన్యాలు ఉత్పత్తులు పర్యాటకులకు అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అనంతగిరి మండలం, లుంగపర్తి పంచాయతీ, మెట్టవలస గ్రామంలో ప్రవాహం అనే హోమ్ స్టే నిర్మించిన మామిడి రాజు మాట్లాడుతూ 7 సంవత్సరాలనుండి పలువురు పర్యాటకులకు మా ప్రాంత గిరిజనుల సంస్కృతి, సంప్రదాయం వివరించడంతో పాటు చిరుధాన్యాలు వంటలు, చికెన్ తయారు చేసి అందుబాటులో ఉంచి ఇక్కడి రుచులు పరిచయం చేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ మీరు నిర్మించిన హోమ్ స్టే కు ఎంత ఖర్చు అయింది అని అడిగి తెలుసుకున్నారు. కాశ్మీర్, సింగపూర్ కు మించిన మంచి ప్రాంతం మన్యం అని, హాస్పిటాలిటీ అభివృద్ధి చేయాలని మరింత మందికి ఉపాధి కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందించు కోవాలని పలువురికి ఆదర్శనంగా నిలవాలని హితావు పలికారు.



# అరకువ్యాలీ కాఫీకి చేంజ్మేకర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 2025

**- జాతీయ స్థాయిలో గిరిజన సహకార సంస్థకు ఘనమైన గుర్తింపు**

**- సి సి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారి**

**పాడేరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

ముంబాయిలో ఈ నెల 26వ తేదీ(శుక్రవారం) నిర్వహించిన బిజినెస్ లైన్ చేంజ్మేకర్ అవార్డ్స్ 2025 ఏడవ ఎడిషన్లో, కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి చే, గిరిజన సహకార సంస్థ ( జి సి సి)కు చెందిన అరకు వ్యాలీ కాఫీకి, "ఫైనాన్షియల్ ట్రాన్స్ఫర్మేషన్" విభాగంలో చేంజ్మేకర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 2025 లభించింది. ఈ పురస్కారాన్ని అతిథి నుంచి జి సి సి వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారి, ఐఎఎస్ స్వీకరించారు. 1956లో స్థాపితమైన నాటినుంచి గిరిజనుల ఆర్థిక, సామాజిక అభివృద్ధి పట్ల నిబద్దతతో పనిచేస్తున్న జి సి సి , 1970లలో అరకు వ్యాలీలో ప్రవేశపెట్టిన కాఫీ సాగు ద్వారా గిరిజనుల జీవనశైలిలో మార్పు తీసుకువచ్చింది. ఇది జీవనోపాధిని పెంచడముతో పాటుగా వ్యవసాయాన్ని స్థిరమైన, ఆదాయకరమైన వృత్తిగా తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కూడా పరిరక్షించింది. అరకు కాఫీ విజయగాథ పటిష్టమైన సంఘటిత కృషికి ప్రత్యక్ష ఉదాహరణ. ముఖ్యంగా గత దశాబ్ద కాలంగా పాడేరు మరియు చింతపల్లి మండలాలలోని డివిజనల్ మేనేజర్లు, మేనేజర్లు మరియు కాఫీ సేకరణ సిబ్బంది రైతులతో నేరుగా పనిచేస్తూ ప్రాథమిక స్థాయిలోనే నాణ్యతను నిర్ధారించారు. అదే విధంగా జి.సి.సి. ప్రధాన కార్యాలయంలోని కాఫీ విభాగం సమన్వయం, మార్గదర్శనం, పర్యవేక్షణ ద్వారా ప్రతి దశలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విలువ శ్రేణి రూపొందించబడింది. ఈ సమిష్టి కృషి ఫలితంగా గిరిజన రైతులకు స్థిర ఆదాయం, గౌరవభరిత జీవితం మరియు అంతర్జాతీయ గుర్తింపు లభించాయి. 2019లో జీ1ట్యాగ్ పొందిన తరువాత అరకు కాఫీకి ప్రీమియం అంతర్జాతీయ మార్కెట్లను తెరిచింది. ఈ బ్రాండ్ సేంద్రీయ స్వచ్ఛత, మధుర సువాసన మరియు ప్రత్యేక రుచితో విశిష్టతను సంపాదించుకుంది. ఈ ఘన వారసత్వాన్ని కొనసాగిస్తూ, 2024లో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి మరియు జి.కె. వీధి మండలాల్లో 2,600 మంది రైతుల 6,000 ఎకరాల కాఫీ మరియు మిరియాల తోటలకు సేంద్రియ ధ్రువీకరణ పొందింది. ఇప్పుడు మరో నాలుగు మండలాల్లో 15,000 ఎకరాల విస్తీర్ణానికి ధ్రువీకరణ విస్తరించే ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఇది కాఫీ, మిరియాలతోపాటు రాగి, రాజ్మా, పసుపు, అల్లం వంటి పంటలకూ వర్తిస్తుంది. దీని ద్వారా 10,000 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. అదేవిధంగా, 2025 ఆగస్టు 9న పాడేరులో జరిగిన ఆదివాసీ దినోత్సవాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో జిసిసి మరియు టాటా కన్జూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (టీసిపిఎల్ ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ద్వారా దేశంలో తొలిసారిగా "సేంద్రియ సాల్యూబుల్ కాఫీ" ఉత్పత్తి ప్రారంభం కానుంది. అంతేకాకుండా, మౌలిక వసతుల బలోపేతం కోసం, నర్సీపట్నం సమీపంలోని మాకవరపాలెం మండలం, శెట్టిపాలెం గ్రామంలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ (బీన్ టు కప్ మోడల్) ఏర్పాటుచేస్తోంది. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 12 ఎకరాల భూమిని కేటాయించి, రూ.10 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి మరియు మార్కెట్ వ్యాప్తిని పెంచుతుంది. ఈ సందర్భంలో జిసిసి మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ కల్పన కుమారి మాట్లాడుతూ ఈ అవార్డు మన గిరిజన రైతులు మరియు జిసిసి సిబ్బంది త్యాగం, అంకితభావానికి చిహ్నం. అరకు వ్యాలీ కాఫీ ఒక బ్రాండ్ మాత్రమే కాదు, అది గిరిజనుల గౌరవానికి, భారతదేశ గర్వానికి ప్రతీక. గ్లోబల్ మార్కెట్లలో జి.సి.సి. అరకు వ్యాలీ కాఫీని విస్తరించడంలోను, మన రైతులకు మరింత గొప్ప పురోగతిని సులభతరం చేయడానికి ఎ1తో సహా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడం




జరుగుతుందన్నారు. ఈ పురస్కారాన్ని వేలాది గిరిజన రైతులు మరియు పాడేరు ఏజెన్సీ అంతటా సేవలందిస్తున్న వందలాది జిసిసి ఉద్యోగులకు ఆమె అంకితమిచ్చారు. అరకు కాఫీ కార్యకలాపాలను విస్తరణ, సేంద్రియ ధ్రువీకరణ సహా స్వయంగా పర్యవేక్షిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, మార్గదర్శకత్వం, మద్దతుకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు ఎండి కల్పనతెలిపారు. గిరిజన రైతుల సాధికారతకు, సహకార వ్యవస్థల బలోపేతానికి ముఖ్యమంత్రి నిబద్ధత ఈ జాతీయ గుర్తింపు వెనుక ఉన్న ప్రధాన శక్తిగా జి సి సి ఎం డి కల్పన కుమారి అభిప్రాయపడ్డారు.

## సమాచార హక్కు చట్టం 2005పై రైతులకు ఎంతో దోహదం



**మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు**

పాచిపెంట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం 2005 పై రైతులకు ఎంతో దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలో పాంచాలి గ్రామంలో ప్రజలతో సమాచార చట్టంపై అవగాహన సదస్సు రైతు సేవా కేంద్రంలో నిర్వహించారు. ఈ సేవా సదస్సు వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనలో జవాబుతనందారి మరియు పారదర్శకత ఉండడం కోసమే సమాచార హక్కు చట్టం 2005 తయారు చేయబడిందని ప్రజా ప్రయోజనాలు ఉన్న ఎలాంటి సమాచారాన్ని అయినా సరే ఈ చట్టం ద్వారా పొందవచ్చని తెలిపారు .ప్రతి ఆఫీసులో పౌర సమాచార మరియు సహాయ పౌర సమాచార అధికారి కి దరఖాస్తు దారు కోరిన 30 రోజులలో సమాచారాన్ని అందించాలని ఇచ్చిన సమాచారం పై దరఖాస్తుదారు సంతృప్తి చెందని ఎడల మరల స్పష్టతతో కూడిన సమాచారాన్ని అందించాలని 30 రోజుల గడువు దాటితే దరఖాస్తుదారులకు పూర్తి ఉచితంగానే సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని ఆయన అన్నారు.పారదర్శకత కోసం ఎవరో కోరకుండానే సెక్షన్ (2) సబ్ సెక్షన్(1) క్లాస్ బి ప్రకారం సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు అడిగిన సమాచారాన్ని దేనికైనా వాడుక భాషలోనే ఇవ్వాలని వీలైనంతవరకు సమాచారం సరళంగా అర్థవంతమైనదిగా ఉండాలని తెలిపారు .పౌర సమాచార అధికారి సమాచారం ఇవ్వని ఎడల మొదటి అప్పిలేట్ అధికారికి దరఖాస్తు చేసుకుని సమాచారాన్ని పొందవచ్చని దరఖాస్తుదారు సమాచార అధికారికి సంబంధించినది కాకుండా ఇతర డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమాచారాన్ని కోరినట్లయితే పౌర సమాచార అధికారి సంబంధిత శాఖకు పంపించి అదే విషయాన్ని దరఖాస్తు దారుకు తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గని కార్మికులు ఆకలిపోరాటం



గరివిడి సెప్టెంబర్,27 ప్రభాతవార్త

దేవాడ,సదానందపురం గని కార్మికులు ఆకలిపోరాటానికి ఉద్యుక్తులయ్యారు. ఉపాధి కోసం వారు ఉద్యమ బాట ఎంచుకున్నారు. పని కల్పించాలని వారు పోరుబాట పట్టారు. పస్తులు జీవితాలనుండి తమకు విముక్తి పరచాలని వారు ప్రభుత్వానికి వేడుకుంటూ నిరాహారదీక్ష లకు ఉపక్రమించారు. పని లేదు,పైసలు లేవు, గంజినీళ్లకి నోచుకోని బతుకులు బాగు చేయాలని వారు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ... ఆకలి పెనుకేసుకున్న స్థితిలో శ్రమ జీవులు ఉపాధి కోసం ఉద్యమమే శరణ్యం మని కార్మిక శాఖాధికారులతో తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. దేవాడ, సదానందపురం మైన్స్లో గత నాలుగు దశాబ్దాలుగా 503 మంది కార్మికులు పనిచేస్తున్నారు. మైన్స్ లీజు కాలం పూర్తి అయిందని కార్మికులకు యాజమాన్యం తొలగింపు నోటీసులు జారీచేసింది. ఈ నేపథ్యంలో కార్మికులు తమ యూనియన్ ద్వారా కేంద్ర కార్మిక శాఖ అధికారి కి పిర్యాదు చేశారు.యాజమాన్యం కూడా తమ మైన్స్ లీజు పీరియడ్ పూర్తి అయిన నేపథ్యంలో కార్మికులు తొలగింపు కి అనుమతి కోరుతూ కేంద్ర కార్మిక శాఖ అధికారులు కి అభ్యర్థించింది. తాము ఆర్ ఎం ఎం అండ్ ఆర్ బి ఎస్ దాస్ కంపెనీ అండర్ లో పని చేస్తున్న నేపథ్యంలో మైన్స్ మూసివేసి పని కల్పించాలని,తొలగింపు అభ్యంతర కార్మికులు సెంట్రల్లేబర్ కమీషనర్ కి విన్నవించారు. వర్చువల్ గా కేంద్ర కార్మిక శాఖ అధికారి ,యాజమాన్యం,కార్మిక నాయకులు తో చర్చలు జరిపి ఇరు వాదనలు విన్న ఆయన తదుపరి చర్చలను డిసెంబర్ కి వాయిదా వేశారు. ఉపాధి కోసం మైన్స్ లీజు కొనసాగించాలని కార్మికులు చేస్తున్న ఆకలి పోరాటానికి ప్రతిఫలం ఏవిధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే, ప్రభుత్వం మైన్స్ లీజు కొనసాగిస్తుందా, కొత్తగా అనుమతులు మంజూరు చేసి కార్మికుల ఉపాధికి బాటలు వేస్తోందా నిరీక్షించాల్సిందే.

## లలితా దేవి అవతారంలో దుర్గమ్మ.. ఘనంగా కుంకుమార్చనలు..



శృంగవరపుకోట,సెప్టెంబర్27, ప్రభాతవార్త

శరన్నవరాత్రిల్లో భాగంగా ఆరవరోజు శనివారం దుర్గమ్మ తల్లి అమ్మవారు శ్రీలలిత త్రిపురసుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఎస్.కోట దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని లలిత దేవి అవతారంలో ఘనంగా అలంకరించారు.ప్రతీ రోజూ ఉదయం ఆరు నుంచి ఎనిమిది గంటల వరకు పాలాభిషేకం అలాగే ఉదయం సాయంత్రం కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదేవిధంగా మధ్యాహ్నం నిత్యం అన్నదాన సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో ప్రతీ రోజూ అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది.మండల పరిధిలోని తాటిపూడి శ్రీఉమారామ లింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు దొంతుకుర్తి సాయి కుమార్ శర్మ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అక్కడ కూడా కుంకుమార్చన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

## మహిళలను కించపరిచిన బాలకృష్ణపై చర్యలు తీసుకోవాలి.. వైసిపి నాయకుల డిమాండ్



చీపురుపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డితో పాటు మహిళలను కించపరిచే విధంగా అసెంబ్లీలో వ్యాఖ్యానాలు చేసిన హిందూపురం శాసనసభ్యులు సినీనటుడు బాలకృష్ణ పైన తగు చర్యలు తీసుకోవాలంటూ చీపురుపల్లి మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గత మూడురోజులుగా క్రితం శాసనసభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ శాసన సభ సాక్షిగా మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శలు చేస్తూ మాట్లాడిన మాటలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయన్నారు. దీన్ని సమాజంలో వున్న ప్రతి ఒక్కరు ఖండించాలని జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు బెల్లానవంశీ డిమాండ్ చేశారు. చట్టసభలకి రాజ్యాంగంలో ఒక గౌరవ ప్రదమైన స్థానం ఉన్నప్పటికీ దానిని బాలకృష్ణ లాంటి వాళ్ళు చెడగొడుతున్నారని అన్నారు.గతంలో కూడా బాలకృష్ణ ఒక స్టేజి మీద మాట్లాడుతూ ఆడపిల్ల కనిపిస్తే ముద్దు అయినా పెట్టాలి, కన్ను అయినా కొట్టాలి అని మహిళలను కించపరిచే మాటలు మాట్లాడడన్నారు. అటువంటి వ్యక్తికి శాసనసభ్యుడిగా అవకాశం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా వైస్సార్ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల వైస్సార్ మండల పార్టీ అధ్యక్షులు మీసాలవరహాల నాయుడు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి,వైస్సార్ పార్టీ నాయకులు రెడ్డి శివ, కోరుకొండ దాలయ్య, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, గవిడి కల్లి కల్లిపన్, తిరుమల, చిన్నరాము, ఎంపీటీసీ ఆదినారాయణ, సర్పంచ్ పోలరాజు,కర్లపు అది, రమేష్ వెంకీ,నాగచైతన్య, సత్యం పాల్గొన్నారు.

## వీణ తయారీ కార్మికులను ఆదుకోండమ్మ..ఎమ్మెల్యే

బొబ్బిలి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బొబ్బిలి వీణ తయారీ కేంద్రం కార్మికులు ఆదుకోవాలని ఏపీ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత నీ మర్యాదపూర్వ కలిసి అడిగారు. బొబ్బిలి గొల్లపల్లి వాడాద వీణ కార్మిక ప్రభుత్వం ఆదుకొని వారి వైఫల్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నుంచి తోడ్పాటు అందజేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు ఆమెన్ నిశిత్పుర్వకంగా కోరారు. ప్రభుత్వం నుంచి వారికి సహాయ సహకారాలు అందించి వారి కలనమురింత అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తే వారి పిల్లలు కూడా ఇదే కలను కొనసాగించే విధంగా మనం ప్రోత్సాహం అందించాలని ఆమెను కోరారు.


## ఏఎంసి డైరెక్టర్గా ఎం.ఎం.నాయుడు ప్రమాణ స్వీకారం నేడు



నెల్లిమర్ల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

నియోజకవర్గపరిధిలోని పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) డైరెక్టర్గా నియమితులైన నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపు పేటకు చెందిన జనసేన నాయకుడు ఎంఎం నాయుడు ఈనెల 28వ తేదీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పూసపాటిరేగలోని ఏఎంసీ కార్యాలయం వద్ద ఆదివారం జరుగున్న ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఎం.ఎం నాయుడు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు తీసుకోనున్నారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో జనసేన పార్టీ నాయకుడిగా కీలకంగా వ్యవహరిస్తున్న నాయుడును ఎంఎల్ఏ లోకం నాగమాధవి గుర్తించి ఏఎంసి డైరెక్టర్ పదవికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ నాగ మాధవికి ఎంఎం నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అనతి కాలంలోనే పదవిని ఇచ్చిన ఎంఎల్ఏకు రుణపడి ఉంటానని అన్నారు. ఏఎంసి డైరెక్టర్ పదవి ద్వారా నియోజకవర్గంలోని రైతుల సమస్యల పరిష్కారానికి, రైతుల ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని నాయుడు తెలిపారు. పూసపాటిరేగలో జరగనున్న ఏఎంసీ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని నాయుడు కోరారు.

## రాయపూర్ పవర్ ప్లాంట్ ప్రమాదంలో గరివిడి వాసి మృతి



గరివిడి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

చత్తీస్ గడ్ రాష్ట్రం రాయపూర్ గోదావరి పవర్ ప్లాంట్లో జరిగిన ప్రమాదంలో గరివిడికి చెందిన కె.ప్రసన్న కుమార్ అనే ఉద్యోగి దుర్మరణం పాలయ్యారు. ప్రమాదంలో ఒక భీం ప్రసన్న కుమార్పై కూలడంతో ఆయన అసువులు బాసారు. మృతినికి భార్య భవాని,కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా గరివిడికి చెందిన ప్రసన్న కుమార్ రాయపూర్లో జరిగిన ప్రమాదంలో మృత్యువాత పడటంతో ఆ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. భర్తను కోల్పోయిన భార్య కన్నీరుమున్నీరు అవుతుండగా, తండ్రిని పోగొట్టుకున్న పిల్లలు రోదనలు మిన్నునంటాయి.

## జీఎస్టీపై అవగాహన



విజయనగరం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలను ప్రజలకు తెలియచేస్తూ వాటి ద్వారా లభించే ప్రయోజనాలను వివరించే ఉద్దేశంతో టీడీపీ విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున శనివారం విజయనగరం గంటస్తంభం కూడలి నుండి ఎంజీ రోడ్డులో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఐవిపి రాజు, బొద్దల నరసింగరావు, కర్రోతు నరసింగరావు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లలములగాం స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం



చీపురుపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం గొల్లల మునగాం గ్రామంలో శనివారం స్వస్తినారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా వైద్యాని శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు 142 మందికి వైద్య పరీక్షలు అనంతరం, మందులు పంపిణీ చేసి వ్యక్తిగత, ఆరోగ్య పట్ల అవగాహన పరిచారు.కౌమరదశ పిల్లలకు హెచ్.బి టెస్టులు చేసి హెల్త్ ఎడ్యుకేషన్ గురించి వివరించారు.అంగన్వాడి ఆధ్వర్యంలో మహిళలకు పోషకహారం గురించి వ్యాధులు రాకుండా తీసువలసిన జాగ్రత్తలు గురించి వారికి వివరించారు. ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పిల్లలకి పౌష్టికాహారం స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు రమణి, విజయ్ భాస్కర్,గ్రామ టీడీపీ నాయకులు గడే సన్యాసప్పలనాయుడు, గంట్యాడ సత్యనారాయణ, అలమండ నరసింహమూర్తి,కలిశెట్టి రామునాయుడు,గడే సీతంనాయుడు,సిరిపురపు సత్యనారాయణ, గడే అప్పలనాయుడు,గొర్లె బోగియ్య,గొర్లె వెంకినాయుడు,వైద్య సిబ్బంది,ఏ.ఎన్.ఎమ్ లు,అంగన్వాడీ కార్యకర్త లు,ఆయాలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక కళాశాలలో స్వచ్ఛ భారత్



గుర్ల, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోలిపల్లి కనకరాజు ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మ దినోత్సవ పురస్కరించుకొని పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా భాగంగా భారతీయ జనతా పార్టీ స్వచ్ఛభారత్ కార్యక్రమం కాలేజీ ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమం చేపట్టారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ ఆదేశాల మేరకు మండలంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు, మండల కార్యదర్శి ఆకుల మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట అప్పారావు, చీపురుపల్లి మాజీ ఎస్సి మోర్చా మండలాధ్యక్షుడు ప్రదీప్ పాల్గొన్నారు.

## వైభవంగా మృత్యుంజయ పాసుపతహోమం



లక్కవరపుకోట, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

మండలంలో వివిధ గ్రామాలలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు కొట్యాడ ఎల్ కోట తలారి జమ్మదేవి పేట రంగా రాయ పురం గ్రామాలలో ఈ ఉత్సవాలను అమ్మ వారి పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు ఎల్ కోట గ్రామంలోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణం లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శ్రీ గురు బృందం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి వెంకటేశ్వర్ల దివ్యోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నారు ప్రతి రోజు అమ్మ వారికి ఆయా అవతారం ప్రకారం అలంకరణ పూజలు హెూమం కుంకుమ పూజలు నిరాటంకముగా వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో అమ్మ వారికి పూజలు నిర్వహించడంతో పాటు మృత్యుంజయ పాసు పత హెూమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది సాయంత్రం శ్రీ హరి శర్మ మహిళల చే అమ్మ వారికీ సామూహిక కుంకుమ పూజలు చేయించి అమ్మ వారి అవతార విశేషాలు మృత్యుంజయ పాసు పత హెూమం విశిష్టను తెలిపారు అనంతరం ప్రసాద పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎరువులు వాడకం తగ్గించాలి.. తెగులు నివారించాలి : ఏఓ అమర శివ



రామభద్రపురం,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

రామభద్రపురం మండలం తారపురం గ్రామంలో, మండల వ్యవసాయ అధికారి అమరాశివ మరియు రైతు సేవా కేంద్ర సింబంది వరి పంటలు క్షేత్ర సందర్శన చేశారు. వివిధ రకాల పురుగులు మరియు తెగుళ్లు గుర్తించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. రైతుల అధికంగా ఎరువులు వాడడం వలన తెగులు పురుగు సమస్య ఎక్కువై పంటలు దిగుబడి దెబ్బతింటుందని తెలిపారు. అగ్గితెగులు నివారణ కోసం ట్రై సైక్లోజోన్ 120 గ్రాముల మందును, ఆకు ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 250 గ్రామలు మందును ఎకరాకి పిచికారి చేసుకోవాలని తెలిపారు. పీక పురుగు నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ మందును 250 గ్రామ్స్ పిచికారి చేసుకోవలెను అని తెలిపారు. వరి పంటలలో ఆఖరి దపా ఎరువులు వేసేటప్పుడు 20కేజీ యూరియా, 15 కేజీ పోటాష్ కలిపి వేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేవర సీతారాం, రైతు సేవకేంద్ర సిబ్బంది బి మీనాక్షి మాధురి పాల్గొన్నారు.

## గ్రామ సభ నిర్వహించాలి..



**ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి..నిర్వాసితులు డిమాండ్..**

శృంగవరపుకోట,సెప్టెంబర్27,ప్రభాతవార్త

ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తే ముందుగా గ్రామ సభ నిర్వహించాలని బొడ్డవర ప్రాంతం జిందాల్ భూనిర్వాసితులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం బొడ్డవర గ్రామ సచివాలయంలో ఇంచార్జ్ కార్యదర్శి బంగారు నాయుడుకు పలువురు నిర్వాసితులు ధరఖాస్తును అందజేశారు. అనంతరం నిర్వాసితులు మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు 2023లో ఇచ్చిన జీఓ 14ను రద్దు చేయాలని మరలా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని తెలిపారు. గ్రామ సభ ఏర్పాటు చేయాలని సర్పంచ్ కు ధరఖాస్తు ద్వారా తెలియపరిచినా పట్టించుకోలేదని అందువలన 600మంది సంతకాలతో కార్యదర్శికి ధరఖాస్తును అందజేశా మన్నారు. పంచాయతీ రాజ్ చట్టం 1994లో 32 ప్రకారం గ్రామ సభను సర్పంచ్ నిర్వహించలేనపుడు కార్యదర్శికి అధికారం ఉందని ఇక కార్యదర్శి కూడా గ్రామ సభను ఏర్పాటు చేయకపోతే ఆయనపై పిర్యాదు చేస్తామని ధరఖాస్తులో పేర్కొన్నామని నిర్వాసితులు తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే.. నిధులు కేటాయించాలి



**ఎమ్మెల్యే కోళ్ల విన్నపం..**

శృంగవరపుకోట,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్.కోట నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ చంద్రబాబుకు ఎమ్మెల్యే ఒక వినతిపత్రం అందజేశారు. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని త్వరలోనే నిధులు కేటాయిస్తారని ఎమ్మెల్యే కోళ్ల ఆశాభావం వ్యక్తం చేశారు.

## రేబిస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి..నేడు ప్రపంచ రేబిస్ డే



వేపాడ,సెప్టెంబరు 27, ప్రభాతవార్త

రేబిస్ వ్యాధి పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి కోరారు. ప్రపంచ రేబీస్ డే సందర్భంగా పశు వైద్యశాలలో తనను కలిసిన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రేబిస్ అనేది రేబిస్ వ్యాధి సోకిన జంతువుల కాటు, గీతల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వైరస్ వ్యాధి. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుందన్నారు. రేబిస్ వైరస్ సోకిన జంతువుల లాలాజలంలో ఉంటుంది. ఈ వైరస్.. జంతువు కరవడం లేదా గీరడం ద్వారా మానవులకు, ఇతర జంతువులకు వ్యాపిస్తుంది. ప్రారంభంలో ఫ్లూ లాంటి లక్షణాలు కనిపిస్తాయి, తర్వాత నాడీ వ్యవస్థపై ప్రభావం చూపడమే కాకుండా జ్వరం బారిన పడుతుందన్నారు. కుక్కలు, పిల్లులు, నక్కలు, రకూన్లు వంటి జంతువుల నుండి కాటు, గీతలు తగలకుండా జాగ్రత్త పడాలి. రేబిస్ సోకిన జంతువులను తాకడం లేదా వాటి దగ్గరకు వెళ్లడం చేయకూడదు. మీకు రేబిస్ సోకిన జంతువు కాటు వేస్తే లేదా గీరితే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ ప్రారంభించిన రైల్వే అధికారులు



బొబ్బిలి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

బరంపూర్ నుంచి సూరత్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ ప్రారంభించిన రైల్వే సీనియర్ డిసిఎం కే పవన్ కుమార్. సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ఎంవి రమణ. శరత్ బాబు చైర్మన్ బొబ్బిలి రైల్వే స్టేషన్లో ప్రారంభోత్సవం చేశారు. ఈ సూపర్ ఫాస్ట్ ట్రైన్ ద్వారా ఐదు రాష్ట్రాలు కలుపుతుందని అతివేగంగా పోతుందని ఆయన అన్నారు వ్యాపార వాణిజ్యాలు అధునాతన సౌకర్యాలతో ఈ సూపర్ ఫాస్ట్ ట్రైన్ సమయం తక్కువతో ఎక్కువ దూరం ప్రయాణించగలదని అన్నారు వ్యాపార వాణిజ్య రంగాలకు అనువైన ఈ ట్రైన్ కు భారత ప్రధానమంత్రి ప్రారంభించి వివిధ రాష్ట్రాల్లో అనుసంధానం చేశారన్నారు ఈ కార్యక్రమం బొబ్బిలిలో ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు ఒక పైలెట్ జిల్లా బిజెపి కార్యదర్శి అనిల్ తో సన్మానించారు.ఈ ట్రైన్ లో పార్వతిపురం ఎమ్మెల్యే దంపతులు రావడం ఒక్క విశేషం. రైల్వే అధికారులు ఆయనకు సాదరంగా ఆహ్వానించి ట్రైన్ లో సాగనంపారు ఈ కార్యక్రమంలో వివిధ అధికారులు పాల్గొన్నారు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## జనసేన కార్పోరేటర్ పారిశుధ్య కార్మికురాలపై దాడి దారుణం




సాలూరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 13వ డివిజన్లో విధులు నిర్వహిస్తున్న దేవర పద్మ అనే మహిళా పారిశుధ్య కార్మి కురాలుని ఈనెల 25 తేదీన జనసేన పార్టీ కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు బూతులు తిడుతూ మాట్లాడాన్ని ఖండిస్తూ శనివారం మున్సిపల్ కార్యలయం ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసన చేపట్టారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్రావు మాట్లాడతూ కరోనా కష్టకాలంలో పరిశుద్ధ కార్మికులు ఎన్నో సేవలు అందించారన్నారు.జనసేన పార్టీ కార్పొ రేటర్ శ్రీనివాసరావు మాత్రం ఇదివరకు కూడా మూడు నాలుగు సార్లు ఇలాగే ప్రవర్తించాడని వెంటనే అతనిపై జనసేన పార్టీ మున్సిపల్ అధికారులు పోలీస్ ఉన్నతా ధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలరాజు,అర్జున్, హరిబాబు, మహిళలు కార్మికులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## రక్తదానం చేయండి..ప్రాణాలు కాపాడండి : ఎస్ఐ వెలమల ప్రసాద్ రావు



రామభద్రపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం హెడక్వార్టర్లో స్వస్త్ నారా శాసక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు దీనికి అధ్యక్షులు డాక్టర్ దిలిపి కుమార్. రక్తదానం ప్రాణ దానం అని ఎస్ఐ అన్నారు. కొందరు రక్తం దానం వలన ప్రాణ రక్షణ జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొని రక్త దానం చేసిన ఎస్ ఐ వి ప్రసాద్ రావును పలువురు అభినందించారు.

## సీఎం సభకు స్థల పరిశీలన



దత్తిరాజేరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

అక్టోబర్ ఒకటో తేదీన పింఛన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారు కావున అధికారులు అప్రమ త్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సేతు మాదవ్ అన్నారు దత్తి గ్రామంలో నిర్వహించే కార్యక్రమం కొరకు అధికారులతో కలిసిశనివారం సభా స్థలాన్ని పరిశీలించి అధికారులుతో మాట్లాడారు హెలిపాడ్ దిగడానికి స్థలాన్ని పరిశీలించారు వెహికల్ పార్కింగ్ వచ్చిన జనాలకి ఇబ్బంది కలక్కుండా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు ఆయన.వెంట ఆర్డీవో రామ్మోహన్ డి.ఎస్.పి తాసిల్దార్ విజయ భాస్కర్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ గ్రామ టిడిపి నాయకులు సత్తిబాబు అధికారులు పాల్గొన్నారు.

## కొట్యాడ, పోతంపేట గ్రామాలలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం



లక్కవరపుకోట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని కొట్యాడ పోతంపేట గ్రామాల్లో శనివారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం ఎల్ కోట పి ఎచ్ సి డా.అనిల్ కుమార్ ప్రవీణ్ కుమార్ల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఇతర నాయకుల పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. కొట్యాడ శిబిరంలో మహిళలు పిల్లలు వృద్ధులు బాలింతలు మొత్తంగా 158 మంది పాల్గొన్నారు అలాగే పోతం పేట గ్రామం లోజరిగిన శిబిరంలో 157 మంది పాల్గొన్నారు. మహిళలకు క్యాన్సర్ లక్షణాలు పై అవగాహన కల్పించి ఎటువంటి టెస్టులు చేస్తారో తెలియజేసారు. అలాగే 60 ఏళ్ళు నిండిన మహిళలకు కెన్సర్ స్క్రీనింగ్ టెస్టులు టీబి రక్త హీనతకి సంబందించిన రక్త పరీక్షలు నిర్వహించి రోగ లక్షణాలు వున్నవారికి మందులు ఇచ్చి ఇంజక్షన్లు వేశారు. ఈ కార్యక్రమంలో పిఎచ్సి వైద్య సిబ్బం అంగన్వాడీ ఆశ వర్కర్ లు పాల్గొన్నారు మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుంది అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.

## లచ్చింపేటలో ఘనంగా అంబలం పూజ



లక్కవరపుకోట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని లచ్చంపేట గ్రామంలో గల శ్రీ సాయి భవాని పీఠంలో శనివారం వేద పండితులు నేతేటి మధు కుమార్ శర్మ ఆధ్వర్యంలోశ్రీ దుర్గాదేవి అంబలం పూజ శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భవానీ మాలదారులు పాల్గొన్నారు. సుమారు 2 వేల మంది భవానిలు ఈ పూజలో పాల్గొని దుర్గమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి భజనలు అమ్మ వారి కీర్తనలతో అమ్మను కీర్తిస్తూ పర్వశించి పోయారు. ఈ సందర్బంగా లచ్చంపేట గ్రామంలోని ప్రజలు పిల్లలు పెద్దలు కూడా ఈ పూజలో అది సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన అందరికి బిక్ష ను మధు కుమార్ శర్మ బృందం ఏర్పాటు చేశారు.

## గిరిజనల ఆవేదనకు స్పందించిన కలెక్టర్ దుంగాడ ప్రాంతంలో వైద్య శిబిరం



శృంగవరపుకోట,సెప్టెంబర్26,ప్రభాతవార్త

గిరిజనుల ఆవేదనకు కలెక్టర్ స్పందించారు.వైద్య శిబిరాల ను కొండ ప్రాంతాల్లో నిర్వహించకుండా సంతల్లో దిగువ ప్రాంతాల్లో ఎప్పుడూ నిర్వహిస్తున్నారని గిరిజన సంఘం నాయకులు ఇచ్చిన పిర్యాదు మేరకు కలెక్టర్ స్పందించారు. ఈమేరకు ఆయన డిఎంహెచ్ఓకు ఆదేశాలు జారీచేయడంతో శనివారం మండలంలోని పక్కా కొండ ప్రాంతంలో ఉన్న దారపర్తి గిరిజన పంచాయతీ దుంగాడ గ్రామంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.కొట్టాం పిహెచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ మానస పలువురు గిరిజనులకు అలాగే ముఖ్యంగా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. దుంగాడ గ్రామ పరిధిలో ఉన్న పలు గ్రామాల నుంచి గిరిజన కుటుంభాలు వైద్య శిబిరానికి తరలివచ్చారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ వన్నెపురి రమణ,ఎంఎల్ హెచ్పీలు,ఏఎన్ఎం,ఆశా వర్కర్లు, గిరిజనులు పాల్గొన్నారు.

## చట్టాలపై యువకులకు అవగాహన



నెల్లిమర్ల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

యువత ఉద్యోగ సాధనపై దృష్టి సారించాలని నెల్లిమర్ల ఎస్ఐబి గణేష్ సూచించారు. మండలంలోని సరిపల్లి గ్రామంలో రామాలయం వద్ద గ్రామస్తులు యువకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ ఐ గణేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న కొన్ని ముఖ్యమైన సమస్యలపై చర్చించారు. అలాగే, యువత ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. తాజా సైబర్ నేరాలు,మహిళలపై నేరాలు, రోడ్డు భద్రత విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం**

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్లోని రూల్ 2 ప్రకారం నోటీసు)

ఆర్సి/168/2024 తేది. 11.08.2025

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME, విజయనగరం

వర్సస్

మెస్సర్స్ జెనిసిస్ ఫుడ్ ఇండస్ట్రీస్

టు

(సిడిఆర్-1) మెస్సర్స్ జెనిసిస్ ఫుడ్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: జోసెఫ్ పియోస్ కాస్సే, తండ్రి: అబ్రహం కాస్సే, ప్లాటు నెం.56, ఫేజ్-2, బొబ్బిలి, విజయనగరం జిల్లా-535558

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.802/2020లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.2,30,44,834.84 పై (అక్షరాల రెండు కోట్ల ముప్పై లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 11.50% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి తేది:19.11.2020 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు. లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
   ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
   బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
5. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.
   16(1) రూల్ 2 ప్రకారం డిఫాల్టర్పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.
   16(2) ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్మెంట్కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్కు చెల్లించడం చెల్లదు. అటాచ్మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్లకు వ్యతిరేకంగా.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 11వ రోజు ఆగష్టు, 2025న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

# జూనియర్ మహిళా హాకీలో భారత్ జట్టు ఓటమి

## 0-5 తేడాతో ఆస్ట్రేలియా విజయం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా అండర్ 21 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో భారత జూనియర్ మహిళా హాకీ జట్టు 0-5 తేడాతో ఓడిపోయింది. ఆస్ట్రేలియా టూర్‌లో భాగంగా కాన్‌బెర్రాలోని నేషనల్ హాకీ సెంటర్‌లో శనివారం జరిగిన భారత జూనియర్ మహిళల హాకీ జట్టు తన రెండో మ్యాచ్‌లో ఘోర అవమానాన్ని ఎదుర్కొంది. పోటీ ప్రారంభంలోనే భారత్ వెనుకబడిపోయింది. ఆతిథ్య జట్టు తరపున మకైలా జోన్స్ (10వ నిముషం, 11, 52), సామి లవ్ (38), మిగాలియా హోవెల్ (50) గోల్స్ సాధించారు. తొలి మ్యాచ్‌లో 2-3 తేడాతో ఓడిపోయిన భారత్ తిరిగి పుంజుకోవాలని ప్రయత్నించినా ఆస్ట్రేలియా ప్రారంభం నుండే తన దూకుడును ప్రదర్శించింది. ఆతిథ్య జట్టు వరుసగా రెండుసార్లు మకైలా జోన్స్ ద్వారా గోల్ చేసింది, ఆమె 10వ, 11వ నిమిషాల్లో ఫీల్డ్ గోల్స్ చేసింది. రెండవ అర్ధభాగంలో ఆస్ట్రేలియా తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తూ తమ అవకాశాలను సద్వినియోగం చేసుకుంది. సామి లవ్ (38) ఫీల్డ్ గోల్‌తో ఆధిక్యాన్ని పెంచి 3-0తో ఆధిక్యాన్ని పెంచింది. భారత్ ఎదురుదాడుల ద్వారా ప్రతిస్పందించడానికి ప్రయత్నించినా, అది విఫలమైంది. నాల్గవ క్వార్టర్‌లో ఆస్ట్రేలియా పోటీని కైవసం చేసుకుంది. మిగాలియా హోవెల్ (50) గోల్ చేయడంతో, రెండు నిమిషాల తర్వాత మకైలా జోన్స్ (52) తన హ్యాట్రిక్ కొట్టింది. భారత్ తదుపరి ఈ నెల 29న అదే వేదికలో ఆస్ట్రేలియా జట్టుతో తమ మూడవ మ్యాచ్‌లో తలపడుతుంది.

# గోల్ఫ్ టాప్‌లో ప్రణవి



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన ప్రణవి ఉర్స్ లేడీస్ ఓపెన్ డి ఫ్రాన్స్‌లో స్థిరమైన ఆరంభాన్ని అందించింది. 1 అండర్ 70 స్కోరుతో మొదటి రోజు శనివారం ఫ్రాన్స్‌లోని డ్యూవిల్లెలో జరిగిన ఈవెంట్‌లో అగ్రగామి భారతీయురాలిగా నిలిచింది. ఆమె ప్రదర్శన ఆమెను గోల్ఫ్ బారియర్ డి డ్యూవిల్లెలో 23వ స్థానంలో నిలిపింది. మైసూరుకు చెందిన ఈ 21 ఏళ్ల ఈ అమ్మాయి కంపోజ్డ్ ఫ్రంట్ నైన్ ఆడింది. తొమ్మిది వరుస పార్స్‌లను రికార్డ్ చేసింది. బ్యాక్ నైన్‌లో, ఆమె చివరికి 10వ స్థానంలో బర్డీతో ముందుకు సాగి తర్వాత హోల్‌లోనే తిరిగి షాట్ ఇచ్చింది. అయితే, ఆమె 12వ స్థానంతో మరొక బర్డీతో త్వరగా కోలుకుని వరుసగా ఆరు పార్స్‌తో తన రౌండ్‌ను ముగించింది. ఇతర భారతీయుల విషయానికొస్తే ఒలింపియన్ దీక్షా డాగర్ 1 ఓవర్ 72 పరుగులు చేసి 54వ స్థానంలో నిలిచింది. ముందు తొమ్మిది స్థానాల్లో ప్రారంభించిన దీక్షా 5వ మరియు 7వ స్థానాల్లో బోగీలతో తడబడింది, కానీ 9వ స్థానంలో బర్డీతో ఒకదాన్ని వెనక్కి తీసుకుంది. ఆమె 12వ స్థానంలో మరొక బర్డీని జోడించింది, అయినప్పటికీ 17వ స్థానంలో ఒక బోగీ వదిలివేసింది. టీనేజర్ అవని ప్రశాంత్ 2ఓవర్లలో 73 పరుగులు చేసి 70వ స్థానంలో నిలిచింది. ఆమె రౌండ్‌లో రెండు బర్డీలతో నాలుగు బోగీలు ఉన్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటికే త్వేసా మాలిక్, నాలుగు బోగీలు మరియు కేవలం ఒక బర్డీతో 3ఓవర్లలో 74 పరుగులు చేసి 82వ స్థానంలో నిలిచింది. లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానంలో ఇటలీకి చెందిన అలెసియా నోబిలియో 6 అండర్ 65 స్కోరుతో అద్భుతంగా మెరిసింది. ఆమె తన మొదటి ఐదు హోల్స్‌లో మూడు బర్డీలతో ఓపెనింగ్ చేసి ఒక షాట్ ఆధిక్యాన్ని సాధించింది.






## వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్స్‌లో..

# శీతల్, తోమన్‌కు టైటిళ్లు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్-2025లో పారా కాంపౌండ్ ఆర్చర్లు శీతల్ దేవి, తోమన్ కుమార్ భారత్‌కు మొట్టమొదటి వ్యక్తిగత ప్రపంచ టైటిళ్లను గెలుచుకున్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయంగా అరంగేట్రం చేసిన తోమన్ కుమార్ టోర్నమెంట్‌లో అసాధారణమైన షూటింగ్‌ను ప్రదర్శించి తన తొలి వ్యక్తిగత ప్రపంచ పతకాన్ని గెలుచుకున్నాడు. ఆల్ ఇండియా కాంపౌండ్ ఓపెన్ ఫైనల్‌లో, అతను తన స్వదేశీయుడు రాకేష్ కుమార్‌తో పోటీ పడ్డాడు. అయితే, నాటకీయ పరిణామాలలో రాకేష్ వైదొలగాల్సి వచ్చినప్పుడు, తోమన్ మొదటి సెట్ తర్వాత ఛాంపియన్‌గా నిలిచాడు. అనుభవజ్ఞుడైన రాకేష్ కుమార్ తొలి వ్యక్తిగత ఫైనల్ లో రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కాగా మహిళల కాంపౌండ్ ఫైనల్‌లో ప్రపంచ, పారాలింపిక్ ఛాంపియన్ అయిన తుర్కియేకు చెందిన ఓజ్నూర్ కురే గిర్డిని ఓడించి, వ్యక్తిగత ఈవెంట్లలో శీతల్ భారత్ తరపున డబుల్ గోల్స్ సాధించింది. శీతల్ కి ఇది వరుసగా రెండో ఫైనల్. కానీ ఆమె అదే ప్రత్యర్థిని ఓడించడం ద్వారా 2023 లో జరిగిన తన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. అంతకుముందు ఆమె డిఫెండింగ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ ఛాంపియన్ సరితతో కలిసి మహిళల కాంపౌండ్ ఓపెన్ డబుల్స్ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి రజత పతకాన్ని సాధించింది. ఈ జంట ఫైనల్‌లో టర్కియే చేతిలో గణనీయమైన ఓటమిని ఎదుర్కొంది, చివరి సెట్‌లో వరుసగా రెండు బాణాలు 8రింగ్‌లోకి దిగాయి.

## ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌కు..

# రోహిత్, కోహ్లీకి షాక్

### స్క్వాడ్‌లో బిగ్ స్టార్స్‌కు ప్లేస్ మిస్.. సెలక్టర్ల ప్లాన్ ఛేంజ్



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఆస్ట్రేలియాతో ఈ నెల 30 నుండి ప్రారంభం కానున్న వన్డే సిరీస్ కోసం ఇండియా జట్టును ప్రకటించారు. ఈ జట్టు ఎంపికలో బిసిసిఐ సెలక్టర్లు అనూహ్య మార్పులు చేశారు. రోహిత్, కోహ్లీ పేర్లు జట్టులో లేవు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇస్తూ, శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఈ ఆసియా కప్‌లో తన విధ్వంసక ఫామ్‌తో ఆకట్టుకున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా ఈ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అతడు రెండో, మూడో వన్డేలలో ఇండియా తరఫున ఆడనున్నాడు.

ఈ సిరీస్ అతనికి ఒక కీలకమైన అగ్నిపరీక్షగా నిలవనుంది. కాగా సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు రోహిత్, కోహ్లీ ఇద్దరూ ఇండియా తరఫున ఆడాలని భావిస్తూ అందుకు సిద్ధమవుతున్న తరుణంలో సెలక్టర్లు తీసుకున్న నిర్ణయం పెద్ద షాక్‌కు గురి చేసింది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు తలపడే టీమిండియా స్క్వాడ్‌లో వీరిద్దరికి చోటు కల్పించకుండా అనూహ్యంగా సెలక్టర్లు తమ ప్లాన్‌ను మార్చుకున్నట్లు తెలుస్తోంది. దీంతోనే వారిద్దరిని భారత్ జట్టుకు దూరంగా ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది. బిసిసిఐ ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్క్వాడ్‌లను ఎంపిక చేసింది.

మొదటి వన్డేకు ఇండియా స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభ సిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్ ఉండగా, రెండు, మూడో వన్డేలకు ఇండియా స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్‌కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్ ఉన్నారు.





## వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంప్స్‌లో

# శైలేష్‌కు స్వర్ణం.. వరుణ్‌కు కాంస్యం

### పతక రౌండ్‌కు తెలంగాణ దీప్తి అర్హత

**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025 ఆతిథ్య జట్టుకు అద్వితీయ విజయాలతో ప్రారంభమైంది. న్యూఢిల్లీలో శనివారం జరిగిన ఈ టోర్నీలో పురుషుల హైజంప్‌లో శైలేష్ కుమార్ స్వర్ణం, వరుణ్ సింగ్ భాటి కాంస్య పతకం సాధించగా, తెలంగాణ యువతి దీప్తి జీవన్‌జీ పతక




రౌండ్‌కు అర్హత సాధించింది. టోర్నమెంట్‌లో భాగంగా టి42 విభాగంలో శైలేష్ 1.91 మీటర్ల తో జంప్ చేసి కొత్త ఛాంపియన్‌షిప్ రికార్డును నెలకొల్పాడు. ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ అయిన యుఎస్‌ఎ కు చెందిన ఎజ్రా ఫ్రెచ్ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఫ్రెచ్ మరియు భాటి ఇద్దరూ 1.85 మీటర్ల ఉత్తమ క్లియరెన్స్‌తో ముగించారు, కానీ కౌంట్‌బ్యాక్‌లో, అమెరికన్ భారత క్రీడాకారిణిని ఓడించి పోడియంపై రెండవ స్థానంలో నిలిచాడు. ఇక మహిళల 400 మీటర్ల టీ20 ఈవెంట్‌లో మొదటి స్థానంతో దీప్తి జీవన్‌జీ పతక రౌండ్‌కు అర్హత సాధించింది. ఈ 22 ఏళ్ల అథ్లెట్ మహిళల 400 మీటర్ల టీ20 ఈవెంట్ రౌండ్ 1 రెండవ హీట్‌లో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఇందుకు ఆమెకు 58.35 సెకన్ల సమయం పట్టింది. ఇది ఆమె సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శన.

# ఫ్యామిలీఅంతా కలిసి చూసేలా ఉంటుంది..

## 'ర్యాంప్ మీట్'లో హీరోకిరణ్ అబ్బవరం



**సక్సెస్ ఫుల్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "రీర్యాంప్" ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "రీర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా ర్యాంప్ మీట్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరచయిత రవి మాట్లాడుతూ, సినిమాలో హీరో ఎంత స్ట్రగుల్ అయితే ప్రేక్షకులకు బాధగా అనిపిస్తుంది. కానీ ఈ సినిమా హీరో ఎంత స్ట్రగుల్ అయితే ప్రేక్షకులు అంత ఎంటర్ టైన్ అవుతారు. అక్టోబర్ 18న మనం ఆ ఎంటర్ టైన్ మెంట్ థియేటర్స్ లో చూడబోతున్నామని అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మకడలి మాట్లాడుతూ, నేను కిరణ్ అబ్బవరంతో చేస్తున్న ఫస్ట్ మూవీ ఇది. ఆయన గత చిత్రాల కంటే వందరెట్లు ఎనర్జీతో నటించారు. డైరెక్టర్ నాని కథ చెబుతున్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. కథ చెప్పినదానికంటే ఇంకా బాగా తెరకెక్కించాడు. హీరోయిన్ యుక్తికి కథలో చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది.. కె ర్యాంప్ మూవీ మంచి సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ , ఈ సినిమా ఫుల్ ఎనర్జీ, ఎంటర్ టైన్ మెంట్ తో ఉంటుంది. నువ్వు ఎంత స్క్రిప్ట్ లో రాస్తే ఎంత పర్ ఫార్మ్ చేస్తా అని కిరణ్ అన్న ఎంకరేజ్ చేసేవారు. హీరోయిన్ క్యారెక్టర్ కూడా అంతే ఎంటర్ టైనింగ్‌గా ఉంటుంది. సినిమా బాగా రావాలి అని చెబుతూ నేను సినిమా కోసం ఏది కావాలన్నా ఇచ్చారు. మా ప్రొ. థియేటర్స్ లో సినిమా చూస్తున్నప్పుడు కూడా కిరణ్ అబ్బవరం ర్యాంప్ అనే అనుకుంటారు. ఈ సినిమాలో ఆయన క్యారెక్టర్ పేరు కుమార్. కిరణ్ అన్న పర్ ఫార్మెన్స్, సపోర్ట్ గురించి తర్వాత మరింత డీటెయిల్‌గా చెబుతానని అన్నారు.హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ, కె ర్యాంప్ మూవీలో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ చిత్రంలో కిరణ్ తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది.. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ కె ర్యాంప్ మూవీని మేమంతా చూశాం. సినిమా చూస్తూ అన్ని ఏజ్ గ్రూప్స్ వాళ్లం చాలా ఎంజాయ్ చేశాం. సినిమా సక్సెస్ మీద కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. ఈ దీపావళికి థియేటర్స్ కు వచ్చే అన్ని వర్గాల ప్రేక్షకులను కె ర్యాంప్ ఎంటర్ టైన్ చేస్తుంది. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ ఇది. మా టీమ్ అంతా బాగా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ వల్లే సెట్స్‌లో ఎంతో కంఫర్ట్ గా షూటింగ్ చేశాం. కథలో ఉన్న ఫన్ ను సెట్స్ లోనూ ఫీల్ అయ్యాం. మళ్లీ కాలేజ్ కు వెళ్లిన వైబ్ కలిగింది. నాతో ఈ మూవీ చేసిన ప్రొడ్యూసర్స్, రాజేశ్, శివ గకి థ్యాంక్స్. హీరోయిన్ యుక్తికి హీరోతో ఈక్వల్ ఇంపార్టెన్స్ ఉన్న క్యారెక్టర్ ఉంది. తన పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. ఫ్యామిలీతో కలిసి చూసి కె ర్యాంప్ మూవీని ఎంజాయ్ చేస్తారు. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి, వెంకీ, రెడీ..ఇలాంటి చిత్రాలు చూశారు. ఈ సారి మా కె ర్యాంప్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంతో మీకు కావాల్సినంత ఎంటర్ టైన్ మెంట్ దక్కుతుంది. నేను మాటిస్తున్నా అన్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, యుక్తి రేజా, నరేష్,సాయి కుమార్,వెన్నెల కిషోర్ తదితరులు.

తెర




రాశిసింగ్

# రెట్రో లుక్‌తో యుద్ధానికి సై అంటున్న మోహన్ బాబు..

న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ది ప్యారడైస్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ చిత్ర పోస్టర్స్, గ్లింప్స్ ఈ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాయి. ఇక ఈ సినిమాను దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రెస్టీజియస్‌గా డైరెక్ట్ చేస్తున్నారు.కాగా, ఈ సినిమాలో విలన్ పాత్రలో కలెక్షన్ కింగ్ డా.ఎం.మోహన్ బాబు నటిస్తున్నట్లు మేకర్స్ నేడు ప్రకటించారు. ఆయనకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్‌ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. అయితే, తాజాగా ఆయన పోషిస్తున్న షికంజ మాలిక్ రెట్రో లుక్‌తో నోటిలో సిగార్, చేతిలో గన్ పట్టుకుని స్టైలిష్‌గా నడుస్తున్న పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌తో మోహన్ బాబు పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

ఇక ఈ సినిమాలో అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు .




# యూత్‌ఫుల్ లవ్ స్టోరీ 'మేఘాలు చెప్పిన ప్రేమకథ'



**రీసెంట్‌గా** టీజర్ ట్రైలర్ లతోనే ఎంతో అందంగా కనిపించి యువతని కట్టిపడేసే మ్యూజిక్, అద్భుతమైన లొకేషన్స్‌తో తెరకెక్కిన మేఘాలు చెప్పిన ప్రేమకథ చిత్రం థియేటర్ లో అలరించి ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. ఒక మధురమైన ప్రేమకథను అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా, దర్శకుడు విపిన్ ఈ ప్రేమకథకు సరికొత్త శైలీలో తీర్చిదిద్ది విజయం సాధించారు. యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు నరేష్ అగస్త్య అలాగే రబియా హీరో హీరోయిన్స్‌గా నటించిన ఈ చిత్రం ఈ సెప్టెంబర్ 26 నుంచి సన్ నెక్స్ట్ యాప్ లో అందుబాటులోకి వచ్చేసింది. అందమైన లోకేషన్స్ లో కనుల పండుగలా ఉంటుంది ఈ చిత్రం. కుటుంబంతో పాటు హాయిగా చూడదగ్గ చిత్రం. కథలోని భావోద్వేగాలు మనసును ఆకట్టుకుంటాయి. హీరో, హీరోయిన్ మధ్య సన్నివేశాలు చాలా అద్భుతంగా ఉంటాయి. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుంది. అలాగే హీరోయిన్ రాబియా తూన్ మేఘన పాత్రలో ఇమిడిపోయారు. చాలా ఉత్సాహంగా సహజత్వం ఉట్టిపడేలా నటించారు. ముఖ్యంగా ఆమె వ్యంగ్యహాస్యం, ఉల్లాసం ప్రేక్షకులను కట్టిపడేసింది. సపోర్టింగ్ క్యారెక్టర్ లో రాధికా శరత్‌కుమార్, సుమన్, తులసి, ఆమని పాత్రలు సినిమాకు మరింత బలం చేకూర్చాయి. థియేటర్లో ప్రేక్షకులు మనుసు దోచుకున్న కుటుంబ సమేతంగా తప్పక చూడాల్సిన ఫీల్‌గుడ్ మ్యూజికల్ లవ్ ఎంటర్‌టైనర్ చిత్రం మేఘాలు చెప్పిన ప్రేమకథ. ఈ దసరా పండుగ సెలవుల్లో ఫ్యామిలీ ఆడియెన్స్ లో ఓటిటిలో మంచి ఛాయిస్‌గా నిలుస్తుంది.